LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ఎడిటర్: చిలకమర్రి రెంరెడ్డి

ద్విభాషా దినపత్రిక

www.localguidenews.com

లోకల్ గైడ్ www.localguidenews.com తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,282 | పేజీలు -12 | శుక్రవారం - 06 - నవంబర్ - 2026 | వెల రూ.2/-

తిరుమల లడ్డూ కేసు విచారణ ఏపీలోనే.. బదిలీ పిటిషన్ కొట్టివేసిన సుప్రీంకోర్టు



- తిరుపతి లడ్డూ నెయ్యి కల్తీ కేసు విచారణపై సుప్రీం కీలక నిర్ణయం
- కేసును ఏపీ నుంచి బదిలీ చేయాలన్న పిటిషన్ కొట్టివేత
- ప్రస్తుత దశలో బదిలీ అవసరం లేదని స్పష్టం చేసిన ధర్మాసనం



ఏపీలో ముగిసిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్.. రేపు కౌంటింగ్

- చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా సాగిన ప్రక్రియ
- ప్రాథమిక అంచనాల ప్రకారం 65--68% పోలింగ్ నమోదు
- నవంబర్ 7న ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి
- స్ట్రాంగ్ రూమ్‌లకు బ్యాలెట్ బాక్సుల తరలింపు

7, 8, 9 తేదీల్లో కొడంగల్ నియోజకవర్గంలో

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన

రూ. 9,100 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

- కొత్తవాల్‌గూడ నుంచి నాచారం వరకు రూ. 5,060 కోట్లతో రేడియల్ రోడు -2
- విద్యా రంగంలో రూ. 118.80 కోట్లతో 10 తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు
- బొంరాస్‌పేటలో రూ. 4.79 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల
- రూ. 46.08 కోట్లతో నిర్మాణం పూర్తి చేసుకున్న ప్రభుత్వ భవనాలను ఈ పర్యటనలో ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నవంబర్ 7, 8, 9 తేదీల్లో మూడు రోజుల పాటు కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ప్రారంభించడంతో పాటు దాదాపు రూ. 9,100 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారు. పూర్తయిన భవనాల ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారు.

నవంబర్ 7వ తేదీ (శనివారం) మిగతా 2 లో

పార్లమెంటుకు రండి చర్చిద్దాం..

రాహుల్‌కు అమిత్ షా సవాల్!

- పార్లమెంటులో చర్చకు రావాలని రాహుల్‌కు అమిత్ షా సవాల్
- ఎస్ఐఆర్‌పై ప్రత్యేక సమావేశాలకు సిద్ధమని ప్రకటన
- ఎస్ఐఆర్ జరగక ముందు కూడా ఎన్నికల్లో ఓడిపోయారంటూ విమర్శ
- పార్లమెంటును అడ్డుకుంటున్నారని కాంగ్రెస్‌పై ఆరోపణ



ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీతో చర్చకు సిద్ధమంటూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సవాల్ విసరడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. వీధుల్లో కాకుండా పార్లమెంటులో మిగతా 2 లో

అమెరికాతో డీల్‌పై భారత్ ఆచితూచి అడుగులు..

కలిసిరానున్న ఎన్నికల ఫలితాలు!

అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై భారత్‌కు తగ్గిన తొందర

- రిపబ్లికన్లకు పట్టు తగ్గడంతో సుంకాల విషయంలో కలిసి రావొచ్చని అంచనా
- ఈ పరిణామం భారత ఆర్థిక వ్యవస్థకు సానుకూలమన్న ఎంకే గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్
- ఇకపై అదనపు సుంకాలు విధించాలంటే సెక్షన్ 301, 232 కింద విచారణలు తప్పనిసరి
- దీంతో భారత్‌కు అకస్మాత్తుగా సుంకాల షాక్ తగిలే ప్రమాదం తగ్గుతుందని అంచనా



ఢిల్లీ: అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలన్న భారత్ తొందర తగ్గిందని ఎంకే గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ తాజా నివేదిక వెల్లడించింది. అమెరికా మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్ల కాంగ్రెస్‌పై పూర్తి ఆధిపత్యం కోల్పోవడంతో అధ్యక్షుడు మిగతా 2 లో



అయ్యప్ప సొసైటీపై సర్వే చేయాలి: రేవంత్

సర్కారుకు కవిత నెల రోజుల డెడ్‌లైన్


- అయ్యప్ప సొసైటీ అక్రమ కట్టడాలపై సర్వేకు కవిత

కలిసొచ్చిన క్యాడర్.. జై కొట్టిన జనం

మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో పొత్తు ఘన విజయం

కూటమి జట్టు.. సూపర్ హిట్టు

మూడు పార్టీల మధ్య సజావుగా ఓట్ల బదిలీ



అమరావతి: పురపాలక ఎన్నికల్లో కూటమి పార్టీల పొత్తుకు ప్రజాదీవెన దక్కింది. ఒకటి ఒకటి కలిస్తే రెండు కాదు రాజకీయాల్లో అది ఎంతెంతో అని నిరూపించింది. తెదేపా, జనసేన, భాజపాల మధ్య ఓట్ల బదిలీ పక్కాగా జరిగిందనడానికి కూటమి పార్టీల అఖండ విజయం నిదర్శనం. రాష్ట్రంలో 13 కార్పొరేషన్లలో 12 చోట్ల కూటమి పార్టీలు విజయం సాధించాయి. మొత్తం 87 మున్సిపాలిటీల్లో 17 చోట్ల ఛైర్‌పర్సన్ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 70 చోట్ల ఎన్నికలు నిర్వహించారు. చీరాల మినహా మిగిలిన చోట్ల ఓట్ల లెక్కింపు పూర్తి కాగా 66 చోట్ల కూటమి విజయకేతనం ఎగురవేసింది. స్థానిక సంస్థల ఎన్నికల చరిత్రలో ఏనాడూ దక్కనంత భారీ విజయానికి ప్రభుత్వ సానుకూల విధానాలు, కూటమి పార్టీల పొత్తు, ఒక పార్టీ ఓటు మరో పార్టీకి పక్కాగా బదిలీ కావడమే కారణం.

పీటముడి నుంచి పక్కా గెలుపు దాకా..

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల మధ్య పొత్తుపై తొలుత చాలా సందిగ్ధత నెలకొంది. ప్రధానంగా జనసేన, తెదేపాల మధ్య సీట్ల కేటాయింపు అంశంలో పీటముడి పడింది. కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో జనసేన కోరినంత స్థాయిలో ఇచ్చే పరిస్థితులు లేకపోవడంతో ఇబ్బందులు ఏర్పడ్డాయి. శాసనసభ ఎన్నికలు రాష్ట్ర ప్రజల కోసం.. స్థానిక ఎన్నికలు కార్యకర్తల కోసం అని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ప్రకటించడమూ చర్చనీయాంశమయింది.

జనసేన తమకు బలమైన స్థానాలు కోరడం, అవే స్థానాల్లో తమకూ బలం ఉందని తెదేపా సంకోచించడం ప్రారంభంలో ఇబ్బందులు సృష్టించింది. ఈ క్రమంలో ఆయా ప్రాంతాల్లో పార్టీల బలాబలాలు, నాయకుల శక్తిసామర్థ్యాలు, పార్టీల పరంగా ఇబ్బందులు, డిమాండ్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లు కూలంకషంగా చర్చించారు. రాష్ట్రాభివృద్ధికి కూటమి ముఖ్యమనే అభిప్రాయానికి వచ్చారు. మిగతా 2 లో



'ఆర్ఆర్ ట్యాక్స్' నిజమే అయితే చర్యలేవి? మోదీ, షాలకు కేటీఆర్ ప్రశ్న

- ఆర్ఆర్ ట్యాక్స్‌పై కేటీఆర్ మరోసారి విమర్శలు
- చదరపు అడుగుకు రూ.200 వసూలు చేస్తున్నారని ఆరోపణ
- బిల్డర్లు, డెవలపర్లకు విషయం తెలుసన్న కేటీఆర్
- విమర్శలు చేస్తున్న కేంద్రం చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్న
- బీజేపీ-కాంగ్రెస్ మధ్య అవగాహన ఉందని ఆరోపణ

బీసీ సంఘాలకు రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్..

ఆత్మగౌరవ భవనాలకు భారీగా నిధులు

హైదరాబాద్‌లో 38 బీసీ కుల సంఘాల భవనాలకు నిధులు

- ఆత్మగౌరవ భవనాల నిర్మాణం కోసం రూ. 88.50 కోట్లు మంజూరు
- ఏడాదిలోగా నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యం
- భూములు వెనక్కి తీసుకుంటారనే ప్రచారంలో నిజం లేదని స్పష్టీకరణ
- నిర్మాణాల్లో జాప్యం జరిగితే సంఘాలదే బాధ్యత అని మంత్రి పొన్నం హెచ్చరిక



హైదరాబాద్: వెనుకబడిన తరగతుల (బీసీ) సంక్షేమం దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లో 38 బీసీ కుల సంఘాల కోసం 'ఆత్మగౌరవ భవనాల' నిర్మాణానికి రూ. 88.50 కోట్లు మంజూరు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వివిధ కుల సంఘాల ప్రతినిధులకు ప్రభుత్వ ఉత్తర్వుల (జీవో) పత్రాలను మిగతా 2 లో



ఏడాదిలోపు ప్రతి అంగుళం భూమి సర్వే

- రైతుల ప్రయోజనాల కోసం భూముల లీసర్వే చేపట్టాం
- భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించేందుకు అన్నదాతల సమక్షంలోనే లీసర్వే చేస్తున్నాం
- రోజూ ఆయా గ్రామాల్లో తహసీల్దార్లు పర్యటించాలని.. ఆర్డీవో, అదనపు కలెక్టర్లు, జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాలి
- ప్రతి అంగుళం భూమిని సమగ్రంగా సర్వేచేసి భూ యజమానులకు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది

హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా రైతుల ప్రయోజనాల

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com

రాప్తాడు బాలికకు ఆపరేషన్ విజయవంతం: మంత్రి లోకేశ్

అమరావతి: ఉన్మాది దాడిలో తీవ్రంగా గాయపడిన రాప్తాడు బాలికకు నిర్వహించిన ఆర్థోపెడిక్ సర్జరీ విజయవంతమైంది. ఈ విషయాన్ని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. బాలికకు అత్యుత్తమ వైద్యం అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందని ఆయన తెలిపారు. ప్రస్తుతం బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికకు వైద్యులు ఆర్థోపెడిక్ సర్జరీ పూర్తి చేశారని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. ఆపరేషన్ థియేటర్‌లోనే ప్లాస్టిక్ సర్జరీ బృందం కూడా బాలిక పరిస్థితిని సమీక్షించిందని తెలిపారు. సర్జరీ అనంతరం బాలికను పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (పీఐసీయూ)కు తరలించారని, ప్రస్తుతం బాలిక క్షేమంగా ఉందని వివరించారు. బాలికకు సాధ్యమైనంత ఉత్తమ వైద్య సంరక్షణ అందించేందుకు వైద్య బృందంతో నిరంతరం టచ్‌లో ఉన్నామని మంత్రి స్పష్టం చేశారు. రాప్తాడుకు చెందిన హేమంత్ అనే వ్యక్తి దాడిలో బాలిక తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. ప్రభుత్వం బాలిక వైద్య ఖర్చులను పూర్తిగా భరిస్తూ, ఆమె ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తోంది.

ఏపీలో 2,721 టీచర్ పోస్టుల భర్తీకి

డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల

అమరావతి: ఏపీలో ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. మొత్తం 2,721 టీచర్ పోస్టుల భర్తీకి సంబంధించిన డీఎస్సీ-2026 (ఏపీటీఆర్టీ-2026) పూర్తిస్థాయి నోటిఫికేషన్‌ను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. అభ్యర్థుల నుంచి నవంబర్ 11వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ప్రకటించింది. భర్తీ చేయనున్న మొత్తం 2,721 పోస్టుల్లో రెగ్యులర్ విభాగంలో అత్యధికంగా 2,111 ఖాళీలు ఉన్నాయి. వీటిలో స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ), సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జీటీ) పోస్టులు ఉన్నాయి. వీటితో పాటు ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం 350 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులను కూడా ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలోని వివిధ సొసైటీల పాఠశాలల్లో సైతం పెద్ద సంఖ్యలో నియామకాలు చేపట్టనున్నారు. వివిధ సొసైటీల పరిధిలో మొత్తం 260 పోస్టులను భర్తీ చేయనున్నట్లు విద్యాశాఖ తెలిపింది. ఈ ఖాళీలలో ప్రిన్సిపాల్, పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లు (పీజీటీ), ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్లు (టీజీటీ), ఫిజికల్ డైరెక్టర్లు (పీడీ), ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ల (పీఈటీ) పోస్టులు ఉన్నాయి. జిల్లాల వారీగా, సబ్జెక్టుల వారీగా ఉన్న ఖాళీల వివరాలు, పోస్టులకు అవసరమైన విద్యార్హతలు, దరఖాస్తు రుసుము, ఎంపిక ప్రక్రియకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో నోటిఫికేషన్‌ను పూర్తిగా చదివి, సూచించిన గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

బీసీ సంఘాలకు రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్..

ఆత్మగౌరవ భవనాలకు భారీగా నిధులు

హైదరాబాద్: వెనుకబడిన తరగతుల (బీసీ) సంక్షేమం దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లో 38 బీసీ కుల సంఘాల కోసం 'ఆత్మగౌరవ భవనాల' నిర్మాణానికి రూ. 88.50 కోట్లు మంజూరు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వివిధ కుల సంఘాల ప్రతినిధులకు ప్రభుత్వ ఉత్తర్వుల (జీవో) పత్రాలను అందజేశారు. అన్ని కులాల సామాజిక, సాంస్కృతిక, విద్యాభివృద్ధి లక్ష్యంగా ఈ భవనాల నిర్మాణాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క సూచనల మేరకు బీసీ ఆత్మగౌరవ భవనాల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు వివరించారు. గతంలో భూములు కేటాయించినప్పటికీ, కొన్ని పరిపాలనా, సాంకేతిక కారణాల వల్ల నిర్మాణాలు ముందుకు సాగలేదని గుర్తుచేశారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) సహకారంతో ఇప్పుడు ఆ అడ్డంకులన్నీ తొలగిపోయాయని చెప్పారు. స్థలాలను 'రెడీ-టు-కన్‌స్ట్రక్ట్' పద్ధతిలో లేఅవుట్లతో అభివృద్ధి చేశామని, ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేసినందున కుల సంఘాలు తక్షణమే నిర్మాణ పనులు ప్రారంభించాలని సూచించారు. సంవత్సరంలోగా ఈ భవనాల నిర్మాణాలు పూర్తి చేసి బీసీ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. నిర్మాణాలకు అవసరమైన అన్ని అనుమతులను ఇంజనీరింగ్ విభాగం, హెచ్ఎండీఏ సమన్వయంతో 'సింగిల్ విండో' విధానంలో జాప్యం లేకుండా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. నిర్మాణాల పురోగతిపై బీసీ సంక్షేమ శాఖ ప్రతినెలా సమీక్ష నిర్వహిస్తుందని తెలిపారు. బీసీ కుల సంఘాలకు కేటాయించిన ప్లాట్లను ప్రభుత్వం వెనక్కి తీసుకుంటుందంటూ వస్తున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని పొన్నం ప్రభాకర్ తేల్చిచెప్పారు. ఈ భూములు బలహీన వర్గాల ఆస్తులని, వాటిని ఏ ప్రభుత్వం వెనక్కి తీసుకోదని భరోసా ఇచ్చారు. కేటాయించిన నిధులతో నిర్ణీత సమయంలోగా భవనాలను పూర్తి చేయాల్సిన బాధ్యత ఆయా సంఘాలపై ఉందని, జాప్యం జరిగితే సంఘాల ప్రతినిధులనే జవాబుదారీ చేస్తామని హెచ్చరించారు. అన్ని బీసీ కుల సంఘాలు సమావేశాలు, జయంతులు, ఇతర సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు వీలుగా హైదరాబాద్‌లో ఐదు ఎకరాల స్థలంలో ఒక సమగ్ర 'బీసీ భవన్' నిర్మించాలనే ప్రతిపాదనను కూడా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రస్తావించారు.

చంద్రబాబు గెలిచి ఓడితే..
మేం ఓడి గెలిచాం: వైఎస్ జగన్

తాడేపల్లి: స్థానిక సంస్థల ఎన్నికల్లో చంద్రబాబు సర్కారు చేసిన అక్రమాలు అన్నీ ఇన్నీ కావని, చివరకు రాత్రికి రాత్రే పోలింగ్ శాతాన్ని కూడా పెంచేసి మరీ గెలుపును తమ ఖాతాలో వేసుకున్నారని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. చంద్రబాబు గెలిచి ఓడితే.. తాము ఓడి, గెలిచామన్నారు వైఎస్ జగన్. ఎన్నికలు సజావుగా సాగితే చంద్రబాబు ఎందుకు గెలుస్తారని ప్రశ్నించారు.

వీటికి అర్థం ఏమిటి చంద్రబాబూ..?

'చంద్రబాబు వీటిని గెలుపుగా చెప్పుకోవడం సిగ్గుచేటు. విశాఖలో రాత్రికి రాత్రే 1,15,887 ఓట్లు ఎలా పెరిగాయి. సోమవారం ఉదయానికి 1,35,154 ఓట్లు ఎలా పడ్డాయి. రాత్రి 51.46 శాతం అయితే ఉదయానికి 56.03 శాతానికి పెంచారు?. బ్యాలెట్ బాక్సుల స్ట్రాంగ్ రూమ్‌లకు కూడా సీల్ వేయలేదు. చీమకుర్తిలో రాత్రి 11 గంటలకు 78.28 శాతం.. రాత్రి 12 గంటలకు పోలింగ్ శాతం 84.36 శాతం? పెంచారు. జమ్మలమడుగులో ఉదయం 11గం.లకు 60 శాతం పోలింగ్ ఎలా సాధ్యం?, అద్దంకిలో ఉదయం 11 గంటలకి 19 శాతం.. మధ్యాహ్నం ఒంటి గంటకు 56 శాతమా?, ధర్మవరంలో 2 గంటల్లో 8 నుంచి 36. 36 శాతానికి ఎలా పెరిగింది?, పార్వతీపురంలో 2 గంటల్లో 12 శాతం నుంచి 44 శాతానికి పెరిగింది?. పోలింగ్ శాతాన్ని పెంచి.. రిగ్గింగ్ చేశారు. నామినేషన్లు రిగ్గింగ్.. స్క్రూటినీ రిగ్గింగ్ చేశారు. పోలింగ్ బూత్‌ల రిగ్గింగ్.. పోలింగ్ సైక్లింగ్ రిగ్గింగ్. పోలింగ్ పర్సంటేజ్‌లు.. బ్యాలెట్ బాక్సులు సైతం రిగ్గింగ్ చేశారు. ఇవన్నీ దాటుకుని మా వాళ్లు గెలిస్తే.. ఆ ఫలితాలను కూడా రిగ్గింగ్ చేశారు' అని వైఎస్ జగన్ ధ్వజమెత్తారు. జెన్ జీ తరంలోనూ రిగ్గింగ్, సైక్లింగ్ ఎలా చేయాలో ట్యూషన్లు పెట్టి మరీ చంద్రబాబు నేర్పించారని ఎద్దేవా చేశారు వైఎస్ జగన్.

చంద్రబాబు హయాంలోనే ఆంధ్రప్రదేశ్ ఫర్ సేల్..

చంద్రబాబు హయాంలోనే ఏపీ ఫర్ సేల్‌గా మారిపోయింది. ప్రభుత్వ భూములను 99 పైసలకే కట్టబెట్టారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా లిక్కర్, గంజాయే. రాజధాని సహా అన్నింటిలోనూ స్కాంలే చేశారు. ఏపీని సౌత్ బిహార్‌తో పోలుస్తున్నారు' అని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

'ప్రజల తరఫున బలంగా గొంతు విప్పాం. .చంద్రబాబు అక్రమాలను దేశం దృష్టికి తీసుకెళ్లాం. మా కార్యకర్తలను, నేతల హీరోల్లా పోరాటం చేశారు.. వారికి సెల్యూట్' అని వైఎస్సార్‌సీపీ శ్రేణుల పోరాటాన్ని ప్రశంసించారు.

మురుసు తుపాన్ ఉన్నా ఎన్నికలను వాయిదా వేయలేదు..

'ఒకవైపు మురుసు తుపాన్ ఉన్నా ఎన్నికలను వాయిదా వేయలేదు. తుపాన్ సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడటమే ప్రాధాన్యం. అర్నబ్ తుపాను కారణంగా 10మందికి పైగా చనిపోయారు. 150 గ్రామాలకు ఇప్పటికీ కరెంట్ లేదు.. మురుసు తుపాన్ కారణంగా ఇద్దరు చనిపోయారు. రైతులు తీవ్రంగా నష్టపోయినా సాయం చేయలేదు. 13 నెలల కింద మొంథా తుపాన్ నష్టపరిహారం ఇవ్వలేదు. జీవోలు ఇచ్చారు కానీ.. డబ్బులు ఇవ్వలేదు' అని వైఎస్ జగన్ విమర్శించారు.

కలిసొచ్చిన క్యాడర్.. జై కొట్టిన జనం

మొదటి పేజి తరువాయి

ఈ క్రమంలో జనసేనతోపాటు భాజపాకు వివిధ చోట్ల సీట్లు కేటాయించారు. పొత్తు కుదిరిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, భాజపా రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌లు సంయుక్తంగా విలేకరుల సమావేశం నిర్వహించి ఇటు కూటమి పార్టీల కార్యకర్తలకు, అటు ప్రజలకు సందేశం ఇచ్చారు. కూటమి పార్టీల మధ్య నియోజకవర్గ స్థాయిలోనూ ముందు నుంచే సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసి, పరస్పర చర్చలతో ఇబ్బందులను తొలగించుకునే ప్రయత్నాలూ చేశారు.

అనంతపురంలోనూ కలిసికట్టుగా..

అనంతపురం కార్పొరేషన్‌లో వైకాపా అభ్యర్థి గెలుపొందినా 5,981 ఓట్ల ఆధిక్యం మాత్రమే దక్కింది. ఇక్కడ పొత్తులో భాజపా అభ్యర్థి అజేష్‌బాబు బరిలో నిలిచారు. తెదేపా నాయకుల మధ్య సమన్వయలోపం వల్ల ఇక్కడ కూటమి అభ్యర్థికి గట్టి పోటీ ఉందని మొదటి నుంచి సంకేతాలు ఉన్నాయి. దీంతో ఉన్నతస్థాయిలో దృష్టి పెట్టి కూటమి పార్టీల మధ్య ఓట్ల బదిలీకి గట్టి ప్రయత్నాలు చేశారు. ఒకానొక దశలో కూటమి ఈ స్థానాన్ని సులభంగా కోల్పోతోందనే పరిస్థితుల నుంచి హోరాహోరీ స్థాయికి తీసుకురాగలిగారు.

సాలూరు, ముమ్మిడివరం, తిరువూరు, పెడన, పుత్తూరు, మడకశిర, పుట్టపర్తి వంటి చోట్ల జనసేన అభ్యర్థులు మున్సిపల్ ఛైర్మన్లుగా గెలుపొందడంలో తెదేపా నాయకులు, క్యాడర్ పాత్ర విస్మరించలేనిది.

భాజపా గెలిచిన నాలుగు మున్సిపాలిటీల్లో తెదేపా, జనసేన, భాజపా క్యాడర్ కలిసి ఓట్ల బదిలీకి కృషి చేయడం కలిసి వచ్చింది.

కార్యకర్తల స్థాయిలో కలిసిమెలిసి..

స్థానిక సంస్థల ఎన్నికల్లో కౌన్సిలరో, కార్పొరేటర్‌గానో పదవి పొందాలని ప్రతి కార్యకర్తా భావిస్తాడు. మూడు పార్టీల నాయకులూ ఇదే భావనతో ఉండటం వల్ల స్థానిక నాయకుల మధ్య పొరపొచ్చాలు ఏర్పడి కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయి. అయినా మూడు పార్టీల కార్యకర్తలు కలిసిమెలిసి పని చేశారనేందుకు ఈ ఫలితాలు ఉదాహరణ. అన్నింటి కన్నా ముఖ్యంగా ప్రజల్లో కూటమి పార్టీల పొత్తు పట్ల సానుకూల భావన కనిపించింది. కూటమి కలిసుంటేనే మేలని ఆటోడ్రైవర్లు, సామాన్య గృహిణులు కూడా 'ఈనాడు' ప్రతినిధుల వద్ద చెప్పారు.

7, 8, 9 తేదీల్లో కొడంగల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నవంబర్ 7, 8, 9 తేదీల్లో మూడు రోజుల పాటు కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ప్రారంభించడంతో పాటు దాదాపు రూ. 9,100 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారు. పూర్తయిన భవనాల ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారు.

నవంబర్ 7వ తేదీ (శనివారం)

ముఖ్యమంత్రి ఉదయం 11 గంటలకు వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేట చేరుకుని అక్కడ నిర్వహిస్తున్న మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ప్రారంభిస్తారు. రైతు మేళాలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శిస్తారు. అక్కడే ఆదర్శ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో నిర్వహించే ముఖాముఖిలో పాల్గొంటారు. ఆ తర్వాత పారిశ్రామికవేత్తలతో సమావేశమవుతారు. అక్కడి నుంచి బయలుదేరి కొడంగల్ చేరుకుంటారు.

నవంబర్ 8వ తేదీ (ఆదివారం)

ఉదయం హకీంపేట చేరుకుని స్వయం సహాయక సంఘాల మహిళలతో జరిగే సమావేశంలో పాల్గొంటారు. వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరిస్తారు. లగచర్ల ఇండస్ట్రియల్ కారిడార్‌లో రూ. 81 కోట్ల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న ఎకోపామ్ పామాయిల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేస్తారు. రూ. 4 కోట్లతో నాట్కో సంస్థ సీఎస్ఆర్ వ్యయంతో నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాలను, రూ. 2.35 కోట్లతో నిర్మించిన హకీంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తారు. అనంతరం బొంరాస్‌పేటలో రూ. 4.79 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాలను, రూ. 3 కోట్లతో నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభిస్తారు. అలాగే, కొడంగల్‌లో రూ. 3.80 కోట్లతో నిర్మించిన పోలీస్ స్టేషన్, సర్కిల్ కార్యాలయ భవనాలను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం తర్వాత దుద్యాలలో రూ. 3 కోట్లతో నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాన్ని, రూ. 12 కోట్లతో నిర్మించిన సమీకృత మండల కార్యాలయ భవనాన్ని ప్రారంభిస్తారు. కోస్గి మండలం నాచారం గ్రామంలో రూ. 5,060 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న రేడియల్ రోడ్డు--2కు శంకుస్థాపన చేస్తారు. ఈ రహదారిని ఔటర్ రింగ్ రోడ్డు వద్ద కొత్తవాల్‌గూడ నుంచి నాచారం వద్ద, జాతీయ రహదారి 167బీ వరకు నిర్మించనున్నారు. కోస్గిలో రూ. 6 కోట్లతో నిర్మించిన సైన్స్ మ్యూజియాన్ని ప్రారంభిస్తారు. దౌల్తాబాద్ మండలం బాలంపేటలో రూ. 2.35 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తారు. దౌల్తాబాద్‌లో రూ. 4.79 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాలను ప్రారంభిస్తారు. అనంతరం కొడంగల్ నివాసానికి చేరుకుని రాత్రి అక్కడే బస చేస్తారు.

రూ. 9,053 కోట్లతో 13 అభివృద్ధి పనులు

ముఖ్యమంత్రి మూడు రోజుల పర్యటన సందర్భంగా మొత్తం రూ. 9,053.48 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న 13 అభివృద్ధి పనులకు సంబంధించిన శంకుస్థాపనలు, శిలాఫలకాల ఆవిష్కరణలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వీటిలో కొత్తవాల్‌గూడ నుంచి నాచారం వరకు రూ. 5,060 కోట్లతో రేడియల్ రోడ్డు -2, ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద రూ. 1,410 కోట్లతో 223 కొత్త, అసంపూర్తి బీటీ రహదారుల పనులు, రూ. 2,100 కోట్లతో ఎంఎన్‌కేఎల్ఐఎస్ రెండో దశ పనులు ఉన్నాయి. విద్యా రంగంలో రూ. 118.80 కోట్లతో 10 తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు, రూ. 123 కోట్లతో కొడంగల్‌లో వ్యవసాయ కళాశాల నిర్మాణానికి సంబంధించిన పనులు ఉన్నాయి. రూ. 41.83 కోట్లతో కొడంగల్, కోస్గి, మద్దూరులో ఆధునిక బస్టాండ్లు, రూ. 20 కోట్లతో మద్దూరులో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, రూ. 20 కోట్లతో సమీకృత డివిజనల్ కార్యాలయ సముదాయం, రూ. 59.30 కోట్లతో రహదారుల నిర్మాణ పనులు చేపట్టనున్నారు. తిమ్మారెడ్డిపల్లిలో గురులోక మసంద్ ప్రభు మందిరం అభివృద్ధికి రూ. 4.45 కోట్లు, కొడంగల్‌లో నిరంజన్ మఠం అభివృద్ధికి రూ.5.10 కోట్లు కేటాయించారు. హకీంపేట ఇండస్ట్రియల్ కారిడార్‌లో రూ.10 కోట్లతో పర్యాటక హోటల్ నిర్మాణం, రూ.81 కోట్లతో ఎకోపామ్ పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయనున్నారు. రూ. 46.08 కోట్లతో నిర్మాణం పూర్తి చేసుకున్న ప్రభుత్వ భవనాలను ఈ పర్యటనలో ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. దుద్యాల సమీకృత మండల కార్యాలయ భవనం, కోస్గి సైన్స్ మ్యూజియం, హకీంపేట జెడ్పీ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాలు, హకీంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వీటిలో ఉన్నాయి. దుద్యాల, బొంరాస్‌పేట పోలీస్ స్టేషన్లు, బొంరాస్‌పేట ప్రభుత్వ జూనియర్ కళాశాల, కొడంగల్ పోలీస్ స్టేషన్, సర్కిల్ కార్యాలయం, దౌల్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా ముఖ్యమంత్రి గారు ప్రారంభిస్తారు.

నవంబర్ 9వ తేదీ (సోమవారం)

ముఖ్యమంత్రి గారు కొడంగల్ నివాసం నుంచి హకీంపేటకు చేరుకుని అక్కడ రైతు బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. ఈ సభకు రంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల, నాగర్‌కర్నూల్, మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాల నుంచి దాదాపు 50 వేల మంది రైతులు హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

అన్ని రాష్ట్రాల ఏకాభిప్రాయంతో సంస్కరణలు చేపట్టాలి

అమరావతిం భారతదేశంలోని విభిన్న రాష్ట్రాలు, విభిన్న భాషల నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, అందరికీ సమాన అవకాశాలు కల్పించేలా జాతీయ పరీక్షా సంస్కరణలు ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అన్ని రాష్ట్రాల అభిప్రాయాలను గౌరవిస్తూ, ఏకాభిప్రాయంతో అత్యంత పారదర్శకమైన, విశ్వసనీయమైన జాతీయ పరీక్షా విధానాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. దేశంలో ఏ ప్రాంతానికి చెందిన విద్యార్థికైనా, ఏ భాష మాట్లాడే వారికైనా న్యాయం జరిగేలా ఈ సంస్కరణలు రూపుదిద్దుకోవాలని ఆయన ఆకాంక్షించారు. బుధవారం అమరావతి సచివాలయంలో ఎగ్జామినేషన్ రిఫార్మ్స్ హై పవర్డ్ టాస్క్ ఫోర్స్ ఛైర్మన్ నందన్ నీలేకని నేతృత్వంలోని బృందం ముఖ్యమంత్రితో సమావేశమైంది. ఈ సందర్భంగా సచివాలయానికి విచ్చేసిన నీలేకనికి రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ సాదరంగా స్వాగతం పలికారు. ఈ భేటీలో టాస్క్ ఫోర్స్‌కు పలు కీలక సూచనలు చేసిన చంద్రబాబు, నేటి తరం విద్యార్థులు, యువత ఆలోచనలు, ఆకాంక్షలకు అనుగుణంగా పరీక్షల విధానంలో మార్పులు రావాలని అన్నారు. విద్య కేవలం పరీక్షలు, మార్కులకే పరిమితం కాకూడదని, విద్యార్థులలో నైపుణ్యాలు, సృజనాత్మకత, విశ్లేషణాత్మక ఆలోచనా సామర్థ్యాన్ని పెంపొందించేలా విద్యా వ్యవస్థను తీర్చిదిద్దాలని అభిప్రాయపడ్డారు.

విద్యార్థులపై ఒత్తిడి తగ్గాలి: మంత్రి లోకేశ్

ఈ సమావేశంలో పాల్గొన్న విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్, దేశవ్యాప్తంగా పరీక్షల విధానంలో తీసుకురావాల్సిన మార్పులపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడిని తగ్గించేలా పరీక్షల విధానాన్ని సరళీకరించాలని సూచించారు. ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి విద్య, ఉద్యోగాల కోసం వెళ్లేటప్పుడు భాష, విద్యా విధానం, ధ్రువీకరణ పత్రాల పరంగా ఎదురయ్యే ఇబ్బందులను తొలగించేందుకు జాతీయ స్థాయిలో సమన్వయం అవసరమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో టెక్నాలజీ వినియోగం గురించి వివరిస్తూ, రాష్ట్రంలో 'డేటా లేక్' ద్వారా వివిధ రంగాల సమాచారాన్ని ఒకేచోట సమీకరించి, మెరుగైన పాలనా నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు.

పరీక్షల విధానంలో సమూల మార్పులే లక్ష్యం: నందన్ నీలేకని

అనంతరం టాస్క్ ఫోర్స్ ఛైర్మన్ నందన్ నీలేకని మాట్లాడుతూ, పరీక్షల నిర్వహణలో పేపర్ లీకేజీలను పూర్తిగా అరికట్టడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించడంపై తాము ప్రధానంగా దృష్టి సారించినట్లు తెలిపారు. ముఖ్యంగా సైబర్ సెక్యూరిటీ వ్యవస్థలను పటిష్ఠం చేయడం, డిజిటల్ ఫోరెన్సిక్స్ విభాగాలను బలోపేతం చేయడం వంటి అంశాలపై ప్రత్యేకంగా పనిచేస్తున్నామని వివరించారు. ఈ సంస్కరణల రూపకల్పనలో భాగంగా తాము వివిధ రాష్ట్రాల్లో పర్యటిస్తున్నామని, ఆయా రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలు, ఎదుర్కొంటున్న సమస్యలు, సంస్కరణలపై అభిప్రాయాలను స్వీకరిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో సాంకేతికతను వినియోగించి అమలు చేస్తున్న విధానాలపై ఆయన ప్రత్యేక ఆసక్తిని వ్యక్తం చేశారు.

అయ్యప్ప సొసైటీపై సర్వే చేయాలి

రేవంత్ సర్కారుకు కవిత నెల రోజుల డెడ్‌లైన్

హైదరాబాద్: హైదరాబాద్‌లోని ఖానామెట్ అయ్యప్ప సొసైటీలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై సమగ్ర సర్వే నిర్వహించాలని టీఆర్‌ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఇందుకోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నెల రోజుల గడువు ఇస్తున్నామని, లేదంటే తమ పార్టీ కార్యకర్తలే అక్రమ కట్టడాలకు 'రెడ్ మార్క్' వేస్తారని హెచ్చరించారు. హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అయ్యప్ప సొసైటీలో సుమారు 750 అక్రమ నిర్మాణాలు జరిగాయని కవిత ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులే దగ్గరుండి పర్మిషన్లు ఇప్పించి డబ్బులు దండుకుంటున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. భూములు, టీడీఆర్ అక్రమ దందాలు తప్ప సీఎం రేవంత్‌కు మరేమీ కనిపించడం లేదని ఆమె విమర్శించారు. ఈ వ్యవహారంలో సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అయ్యప్ప సొసైటీలో రిజిస్ట్రేషన్లు జరగవని, అక్కడ ఇళ్లు కొనుగోలు చేసి ప్రజలు నష్టపోవద్దని కవిత సూచించారు. గురుకుల ట్రస్ట్ భూములపై గతంలో తాము ఎన్నో ఉద్యమాలు చేశామని గుర్తుచేశారు. ఇదే సొసైటీలో నారాయణ, చైతన్య వంటి విద్యాసంస్థలు కూడా ఉన్నాయని ఆమె తెలిపారు. కేంద్ర మంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటనపైనా కవిత స్పందిస్తూ, ఆయన కేవలం రాజకీయాలు మాట్లాడి వెళ్లారని, రాష్ట్రంలోని కరవు పరిస్థితులపై స్పందించలేదని విమర్శించారు.

పార్లమెంటుకు రండి చర్చిద్దాం..

రాహుల్‌కు అమిత్ షా సవాల్!

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీతో చర్చకు సిద్ధమంటూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సవాల్ విసరడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. వీధుల్లో కాకుండా పార్లమెంటులో చర్చకు రావాలని సూచించారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై చర్చించేందుకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించడానికి కూడా సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. హర్యానాలోని కర్నాల్‌లో గురువారం జరిగిన బహిరంగ సభలో అమిత్ షా మాట్లాడుతూ.. ప్రధాని మోదీతో చర్చ కావాలంటే ఆయనకు లేఖ రాయాలని రాహుల్‌కు సూచించారు. ఎస్ఐఆర్‌పై చర్చించేందుకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తామని, పార్లమెంటుకు వచ్చి తన వాదనలు వినిపించాలని సవాల్ విసిరారు. దేశ వ్యతిరేకులు ఎవరు? విదేశీ శక్తులతో సంబంధాలు ఎవరికి ఉన్నాయి? ఆ సంబంధాల స్వరూపం ఏంటి? అనే అంశాలపై ప్రధాని మోదీతో బహిరంగ చర్చకు సిద్ధమంటూ రాహుల్ గాంధీ నవంబర్ 3న మరోసారి సవాల్ విసిరారు. ఎక్కడైనా, ఏ వేదికపైనైనా చర్చకు సిద్ధమని ఎక్స్‌లో పోస్టు చేశారు. మీడియా, దేశ యువత సమక్షంలో ఈ చర్చ జరగాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎస్ఐఆర్‌ను వ్యతిరేకించడాన్ని అమిత్ షా తప్పుబట్టారు. 2014, 2019, 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో ఎస్ఐఆర్ జరగలేదని, అయినా కాంగ్రెస్ ఓటమి పాలైందని వ్యాఖ్యానించారు. హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లోనూ ఎస్ఐఆర్ లేదని, అయినప్పటికీ కాంగ్రెస్‌కు ఓటమి తప్పలేదని అన్నారు. పార్లమెంటు సమావేశాలను సజావుగా సాగనివ్వకుండా.. బయట సభలు, ఆందోళనలతో గందరగోళం సృష్టిస్తున్నారని విమర్శించారు. వీధుల్లో జనాన్ని సమీకరించి ఆందోళనలు కొనసాగిస్తే బీజేపీ కార్యకర్తలు తగిన సమాధానం చెబుతారని షా హెచ్చరించారు. దేశ ప్రజలు రాహుల్ గాంధీని, కాంగ్రెస్‌ను పదేపదే తిరస్కరిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో నిర్వహించిన సభకు దేశవ్యాప్తంగా 10 లక్షల మందిని పిలిచామని కాంగ్రెస్ చెప్పిందని, అయితే సభా ప్రాంగణం సామర్థ్యం 70 వేల మందేనని, అందులోనూ సగం ఖాళీగా ఉందని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ విదేశీ పర్యటనల వివరాలను కూడా ప్రజలకు వెల్లడించాలని అమిత్ షా డిమాండ్ చేశారు. ఆ వివరాలు తెలుసుకునే హక్కు దేశ ప్రజలకు ఉందని వ్యాఖ్యానించారు.

'ఆర్ఆర్ ట్యాక్స్' నిజమే అయితే చర్యలేవి?

మోదీ, షాలకు కేటీఆర్ ప్రశ్న

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో 'ఆర్ఆర్ ట్యాక్స్' వ్యవహారాన్ని మరోసారి తెరపైకి తెచ్చారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఈ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ అగ్రనేతలు ఆరోపణలు చేస్తున్నారే తప్ప చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలను ప్రశ్నించారు. హైదరాబాద్‌కు వచ్చిన ప్రతిసారీ విమర్శలు చేయడం మినహా కేంద్రం చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. తన ఎక్స్ పోస్టులో కేటీఆర్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో ఏ బిల్డర్‌ను, డెవలపర్‌ను అడిగినా 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూళ్ల గురించి చెబుతారని పేర్కొన్నారు. చదరపు అడుగుకు రూ.200 చొప్పున వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు నిజం కాదా? అని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఈ విషయం అందరికీ తెలిసినప్పుడు కేంద్రంలోని బీజేపీ పెద్దలకు తెలియదా అని నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీ కలిసి 'ఆర్ఆర్ ట్యాక్స్' పేరుతో కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని ప్రధాని మోదీ, అమిత్ షా ఆరోపిస్తున్నారని కేటీఆర్ అన్నారు. అలాంటప్పుడు ఆ వసూళ్లను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. హైదరాబాద్‌కు తరచూ వస్తున్న మోదీ, అమిత్ షాలు ఈ అంశంపై బహిరంగంగా విమర్శలు చేయడం తప్ప, తదుపరి చర్యలు తీసుకోవడం లేదని వ్యాఖ్యానించారు. ఆర్ఆర్ ట్యాక్స్ వ్యవహారంలో బీజేపీ, కాంగ్రెస్ మధ్య అంతర్గత అవగాహన ఉందని కేటీఆర్ ఆరోపించారు. అందుకే కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై చర్యలకు ముందుకు రావడం లేదని విమర్శించారు. ఆరోపణలు చేయడం, రాజకీయంగా విమర్శలు గుప్పించడం తప్ప ఆ వసూళ్లపై విచారణ జరిపించేందుకు బీజేపీ నేతలు చొరవ చూపడం లేదని అన్నారు. 'ఆర్ఆర్ ట్యాక్స్' అంశంపై ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఈ ఆరోపణలను తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం ఖండించింది. దీంతో రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఈ అంశం రాజకీయ విమర్శలకు కేంద్రంగా మారింది. అయితే చదరపు అడుగుకు రూ.200 వసూలు చేస్తున్నారన్న కేటీఆర్ ఆరోపణపై స్వతంత్రంగా నిర్ధారితమైన ఆధారాలు ఈ కథనంలో ప్రస్తావించలేదు.

తిరుమల లడ్డూ కేసు విచారణ ఏపీలోనే..

బదిలీ పిటిషన్ కొట్టివేసిన సుప్రీంకోర్టు

తిరుపతి: తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి కేసుకు సంబంధించిన విచారణను ఆంధ్రప్రదేశ్ వెలుపలకు బదిలీ చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ కేసు విచారణను మరో రాష్ట్రానికి మార్చాలని నిందితుల్లో ఒకరు దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం ఈరోజు కొట్టివేసింది. ప్రస్తుత దశలో కేసును బదిలీ చేయాల్సినంత బలమైన కారణాలు కనిపించడం లేదని స్పష్టం చేసింది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న మహారాష్ట్రకు చెందిన వ్యాపారవేత్త, మాల్గంగా మిల్క్ అండ్ అగ్రో ప్రొడక్ట్స్ ఎండీ మచీంద్ర శాంతారాం లంకే ఈ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. ఏపీలో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఈ కేసుపై రాజకీయ వ్యాఖ్యలు చేస్తున్నారని, దీనివల్ల నిష్పక్షపాత విచారణకు ప్రతికూల వాతావరణం ఉందని పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ దవే కోర్టుకు తెలిపారు. దీనిపై స్పందించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్... "మా ఆదేశాలతో వారందరినీ మౌనంగా ఉండేలా చేశాం. ఏదైనా జరిగితే మీరు మా వద్దకు రావచ్చు" అని వ్యాఖ్యానించారు. తాము గతంలో ఆదేశాలు ఇచ్చిన తర్వాత కూడా రాజకీయ నేతలు వ్యాఖ్యలు చేశారా? అని ధర్మాసనం ప్రశ్నించింది. కేసు బదిలీకి తగిన కారణాలు లేవని పేర్కొంటూ, పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు ధర్మాసనం ప్రకటించింది. దీంతో ఈ కేసు విచారణ ఇకపై ఆంధ్రప్రదేశ్‌లోనే కొనసాగనుంది.

అమెరికాతో డీల్‌పై భారత్ ఆచితూచి అడుగులు..

కలిసిరానున్న ఎన్నికల ఫలితాలు!

ఢిల్లీ: అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలన్న భారత్ తొందర తగ్గిందని ఎంకే గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ తాజా నివేదిక వెల్లడించింది. అమెరికా మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్లు కాంగ్రెస్‌పై పూర్తి ఆధిపత్యం కోల్పోవడంతో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ కొంత తగ్గిందని విశ్లేషించింది. దీంతో భారత్‌పై సుంకాల విషయంలో ఆకస్మిక ఒత్తిళ్లు తగ్గే అవకాశం ఉందని పేర్కొంది. ఈ పరిణామం భారత ఆర్థిక వ్యవస్థకు సానుకూలమని తెలిపింది. అమెరికా గతంలో ప్రకటించిన 18 శాతం సుంకాల విధానం అమల్లోకి రాలేదు. ప్రస్తుతం భారత వస్తువులపై 10 శాతం సెక్షన్ 301 సుంకం మాత్రమే అమలవుతోందని నివేదిక వివరించింది. అంతేకాకుండా, అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం (ఐఈఈపీఏ) ద్వారా ట్రంప్‌కు ఉన్న ఒత్తిడి తీసుకొచ్చే అవకాశం కూడా తగ్గిందని పేర్కొంది. ఇకపై అదనపు సుంకాలు విధించాలంటే సెక్షన్ 301, 232 కింద విచారణలు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపింది. ఈ ప్రక్రియకు ఎక్కువ సమయం పడుతుంది. దీంతో భారత్‌కు అకస్మాత్తుగా సుంకాల షాక్ తగిలే ప్రమాదం తగ్గుతుందని అంచనా వేసింది. అయితే వాణిజ్య రంగంలో అనిశ్చితి పూర్తిగా తొలగిపోలేదని నివేదిక హెచ్చరించింది. ఫార్మా, ఎలక్ట్రానిక్స్ రంగాలపై సెక్షన్ 232 కింద అదనపు సుంకాలు విధించే ప్రమాదం ఉందని పేర్కొంది. రష్యా, ఇరాన్‌తో దౌత్య సంబంధాల్లో ప్రతికూల పరిణామాలు ఎదురైతే.. భారత్ చమురు దిగుమతులపై మళ్లీ ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని తెలిపింది. 2028 ఎన్నికలకు ముందు వినియోగదారులకు ధరల ఉపశమనం కల్పించాల్సిన రాజకీయ అవసరం ట్రంప్‌పై ఉంటుందని విశ్లేషించింది. మరోవైపు అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గడం భారత్‌కు ఊరటనిస్తోంది. అక్టోబర్ 2026లో నమోదైన గరిష్ఠ స్థాయిలతో పోలిస్తే బ్రెంట్ క్రూడ్ ధర 19 శాతం తగ్గి బ్యారెల్‌కు 95 డాలర్లకు చేరింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు భారత్ చమురు దిగుమతుల బిల్లు 24 శాతం పెరిగింది. ఈ నేపథ్యంలో ధరల తగ్గుదల విదేశీ మారక నిల్వలపై ఒత్తిడిని తగ్గించనుంది. చమురు ధరలు తగ్గడం, డాలర్ బలహీనపడటం రూపాయి స్థిరత్వానికి దోహదపడతాయని నివేదిక పేర్కొంది. అయితే ఆర్బీఐ వద్ద 239 బిలియన్ డాలర్ల ఫార్వర్డ్ డాలర్ బాధ్యతలు ఉండటంతో రూపాయి మరింత బలపడటానికి పరిమితులు ఉండొచ్చని అంచనా వేసింది. మరోవైపు అమెరికాలో ద్రవ్యోల్బణం అధికంగానే కొనసాగితే వడ్డీ రేట్లు త్వరగా తగ్గకపోవచ్చని తెలిపింది. దీంతో ఆర్బీఐ అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంటుందని నివేదిక వివరించింది.

ఏడాదిలోపు ప్రతి అంగుళం భూమి సర్వే

హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా రైతుల ప్రయోజనాల కోసం భూముల రీసర్వే చేపట్టామని, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించేందుకు అన్నదాతల సమక్షంలోనే రీసర్వే చేస్తున్నామని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మేడ్చల్ కలెక్టరేట్‌లో జరిగిన మేడ్చల్, రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల రెవెన్యూ సమీక్ష సమావేశంలో.. ఇన్‌ఛార్జి మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని కొన్ని గ్రామాల్లోని భూముల్లో వివాదాలు నెలకొన్నాయని, వీటిని పరిష్కరించేందుకు రోజూ ఆయా గ్రామాల్లో తహసీల్దార్లు పర్యటించాలని.. ఆర్డీవో, అదనపు కలెక్టర్లు, జిల్లా కలెక్టర్లు పర్యవేక్షించాలని ఆదేశించారు. 22(ఏ)కు సంబంధించి ఇప్పటివరకు ఇచ్చిన జీవోలు, మెమోలతో పరిష్కారం కాని అంశాలు ఏవైనా ఉంటే వాటిని అధికారులు పరిష్కరిస్తారన్నారు. వచ్చే ఏడాదిలోపు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి అంగుళం భూమిని సమగ్రంగా సర్వేచేసి భూ యజమానులకు అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ఇబ్బందులు సృష్టిస్తే కఠినంగా వ్యవహరిస్తాం... వివాదాలున్న భూముల్లో న్యాయం కోసం రెవెన్యూ అధికారులను ఆశ్రయిస్తున్న ప్రజలు, రైతులకు ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులు సృష్టించే అధికారులపై కఠినంగా వ్యవహరిస్తామని మంత్రి హెచ్చరించారు. రెవెన్యూ, అటవీశాఖల మధ్య సరిహద్దు వివాదాలు, పట్టా భూములకు సంబంధించిన సమస్యలు, భూముల హద్దులపై నెలకొన్న వివాదాలను రీసర్వే ద్వారా పరిష్కరిస్తామని వివరించారు. శాసనసభ స్పీకర్ జి.ప్రసాద్ కుమార్, ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, కాలె యాదయ్య, అరికపూడి గాంధీ, బండారు లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్ జిల్లాల కలెక్టర్లు సి.నారాయణరెడ్డి, మనుచౌదరి, దీపక్ తివారి, అదనపు కలెక్టర్లు కిరణ్మయి, విజయేందర్‌రెడ్డి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ తెండెక్షి

ప్రమాద బాధిత కుటుంబానికి కిసాన్ సేవా సంఘం అండ

రోడ్డు ప్రమాదంలో గాయపడిన సాయికి రూ.10 వేలు ఆర్థిక సహాయం



లోకల్ గైడ్ కాటారం : కాటారం డివిజన్ కిసాన్ సేవా సంఘం ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాద బాధితుడికి ఆర్థిక సహాయం అందించారు. కాటారం మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన పట్టెం సాయి ఇటీవల సూరారం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. గత నెల రోజులుగా ఇంటి వద్దే విశ్రాంతి తీసుకుంటూ విధులకు దూరంగా ఉంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న యూనియన్ సభ్యులు ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా ఉండాలని నిర్ణయించారు. గురువారం యూనియన్ అధ్యక్షుడు తోట సమ్మయ్య ఆధ్వర్యంలో పట్టెం సాయికి రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పట్టెం సాయి త్వరగా పూర్తిగా కోలుకుని, ఆరోగ్యంగా తిరిగి విధులు నిర్వహించాలని సభ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి ఇప్పలపల్లి దేవేందర్, కార్యవర్గ సభ్యులు కుర్మాశెట్టి అనిల్, యూనియన్ సభ్యులు కుడుదుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

ఎంపీ రఘురాం రెడ్డి సహకారం.. సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ చొరవతో గోవింద్ తండాకు తాగునీటి బోరు!

రూ.90 వేల ఎంపీ నిధులు మంజూరు..

ముత్యాలమ్మ గుడి వద్ద బోరు ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ అధికారిక ఉత్తర్వులు



కారేపల్లి, నవంబర్ 5 (లోకల్ గైడ్ న్యూస్) : గ్రామాభివృద్ధే లక్ష్యంగా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ కృషికి ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సహకారం తోడైంది. సింగరేణి మండలం మాదారం గ్రామపంచాయతీ పరిధిలోని గోవింద్ తండా ప్రజల తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.90 వేల ఎంపీ నిధులు మంజూరయ్యాయి. గోవింద్ తండాలోని ముత్యాలమ్మ గుడి వద్ద తాగునీటి బోరు ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలనే సంకల్పంతో సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ నిరంతరం కృషి చేస్తున్నారు. గ్రామాలు, తండాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్తున్నారు. ముఖ్యంగా తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో గోవింద్ తండాలో తాగునీటి అవసరాలను గుర్తించిన సర్పంచ్ ఉమా నరేష్ ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డిని కలిసి బోరు మంజూరు చేయాలని కోరారు. సర్పంచ్ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన ఎంపీ తన ఎంపీ నిధుల నుంచి రూ.90 వేలు కేటాయించారు. దీంతో ముత్యాలమ్మ గుడి వద్ద బోరు ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడం విశేషం. గ్రామపంచాయతీ అభివృద్ధిలో భాగంగా ప్రజలకు తాగునీరు, పారిశుద్ధ్యం, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా సర్పంచ్ ఉమా నరేష్ ముందుకు సాగుతున్నారు. ప్రతి తండాకు అభివృద్ధి ఫలాలు అందాలనే ఆకాంక్షతో ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టేందుకు కృషి చేస్తున్నారు. నిధుల కోసం ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులను సంప్రదిస్తూ గ్రామ అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని సమకూర్చుకుంటున్నారు.ఎంపీ రఘురాం రెడ్డి సహకారంతో గోవింద్ తండాకు తాగునీటి బోరు మంజూరు కావడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ అభివృద్ధి పనులకు చొరవ చూపుతున్న సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్‌ను, సహకరించిన ఎంపీ రఘురాం రెడ్డిని స్థానికులు అభినందిస్తున్నారు. బోరు ఏర్పాటు పూర్తయితే గోవింద్ తండా ప్రజలకు తాగునీటి కష్టాలు గణనీయంగా తగ్గనున్నాయి.

పట్టపగలే ఇసుక దోపిడీ.

జెసిబిల గర్జన, పంపుల హోరు, ట్రాక్టర్ల జోరు.


గుండె కోతకు గురవుతున్న దుందుభి నది.

మొద్దు నిద్రలో అధికారులు.



లోకల్ గైడ్ జడ్చర్ల నవంబర్ 5 : జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండల పరిధిలోని కుచ్చర్కల్ గ్రామానికి అతి సమీపంలో ఉన్న దుందుభినది గుండె కోతకు గురవుతుంది. మండల కేంద్రానికి అతి సమీపంలో ఉన్న కుచర్కల్ గ్రామ పంచాయతీ నుండి అతి చేరువలోని అంతలా ఇసుక దోపిడీ జరుగుతున్న చూసి చూడనట్లుగా అధికారులు ఎందుకు వ్యవహరిస్తున్నారు. సదరు గ్రామస్తులు, మరియు నది తీరంలో ఉన్న రైతులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. దుందుభి నది గుండె కోతకు గురవుతున్న ఎందుకు మౌనం?. పట్టపగలే ఇసుక మాఫియా ఇసుకను దోచుకుంటూ ఉంటే అధికారులు ఏం చేస్తున్నారు. మరియు పోలీసులు కూడా ఎందుకు మౌనవ్రతం చేస్తున్నారు అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మామూళ్ల మత్తులో ఉన్నారా లేదా చేతకానితనమా అని ప్రజలు వారి వారి ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. జెసిబిల గర్జనతో, పంపుల హోరుతో,ట్రాక్టర్ల జోరుతో పగలు రాత్రి తేడా లేకుండా అక్రమార్కులు ఇసుక దోపిడిని వారి కుల వృత్తిల మార్చుకున్నారు అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జెసిబి లతో తవ్వి, ఫిల్టర్ చేసి ట్రాక్టర్ల ద్వారా ఒడ్డుకు చేర్చి టిప్పర్ల ద్వారా దూర ప్రాంతాలకు తరలిస్తుంటారు. ఇసుక దోపిడి వలన వాగులు ఎండి, భూగర్భ జలాలు పాడై రైతులు కష్టాలు కష్టాలు ఎదుర్కొంటుంటే, ఇసుకాసురులు దానిని చెలగాటంగా భావించి మమ్మల్ని ఆపేదెవరు అని ధీమాతో వాళ్ల పనిని సులువుగా సాధించుకుంటున్నారు. ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా నియంత్రణకు పటిష్ట చర్యలేవా అని రైతులు చెవి కొరుక్కుంటున్నారు. రాజాపూర్ మండలంలో ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాను అరికట్టేందుకు తాసిల్దారు అప్రమత్తంగా వ్యవహరించడం లేదా అని గ్రామస్తులు వారి వారి ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందించిన వెంటనే క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి పటిష్ట చర్యలు ఎందుకు చేపట్టడం లేదు అని సదరు గ్రామస్తులు, మరియు నది తీరంలో ఉన్న రైతులు వారి వారి ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ఇసుక మాఫియాకు అడ్డుకట్ట వేయాలని బాధిత గ్రామాల రైతులు, మరియు ప్రజలు కోరుకుంటున్నారు.

స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అన్నకూటోత్సవం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి భువనగిరి నవంబరు 5 (లోకల్ గైడ్): స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో ప్రతి గురువారం తిరుప్పావడ (అన్న కూటోత్సవం) నిర్వహిస్తారు.సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండాలనే సంకల్పంతో ఈ సేవను చేపడతారు. సుమారు 450 కిలోల అన్న ప్రసాదంతో పాటు లడ్డూవడ తదితర పిండి వంటలను స్వామి వారికి నైవేద్యంగా సపర్పిస్తారు. అనంతరం వేద మంత్రోచ్చరణ ల మధ్య అర్చనలు నిర్వహించి కర్పూర మంగళ హారతులు సమర్పించారు.

మీ ధైర్యం.. సమయస్ఫూర్తికి అభినందనలు

ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది ధైర్యసాహసాలకు మంత్రి పొంగులేటి అభినందన

ప్రాణనష్టం జరగకుండా సహాయక చర్యలు చేపట్టిన అధికారులకు కితాబు

కలెక్టర్లు, పోలీసు, రెవెన్యూ, ఇతర శాఖల సమన్వయ కృషిపై ప్రశంసలు

సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రిలో ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, మత్స్యకారులకు పరామర్శ

సొంత ఇల్లు లేని ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ



సత్తుపల్లి:లోకల్ గైడ్: మురసు తుపాను ప్రభావంతో బేతుపల్లి చెరువు అలుగు పొంగి వరద ఉద్ధృతి పెరిగిన వేళ.. ప్రాణాలకు తెగించి సహాయక చర్యల్లో పాల్గొన్న ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది ధైర్యసాహసాలు అభినందనీయమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొనియాడారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ సమయస్ఫూర్తితో వ్యవహరించి ప్రాణనష్టం జరగకుండా బాధితులను సురక్షితంగా ఒడ్డుకు చేర్చిన కలెక్టర్లు, పోలీసు, రెవెన్యూ తదితర శాఖల అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు.బుధవారం రాత్రి బేతుపల్లి చెరువు వద్ద వరదలో చిక్కుకున్న మత్స్యకారులను రక్షించే క్రమంలో పడవ బోల్తాపడి 11 మంది వరద ఉద్ధృతిలో చిక్కుకున్నారు. సమాచారం అందుకున్న వెంటనే ఖమ్మం కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీతో పాటు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు తీవ్రంగా శ్రమించి అందరినీ సురక్షితంగా బయటకు తీసుకురావడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు.చాతకొండ ఆరో బెటాలియన్, ఫైర్ సిబ్బందికి పరామర్శసత్తుపల్లి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిని మంత్రి పొంగులేటి గురువారం పరామర్శించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లు దివాకర టీఎస్, అంకిత్‌లతో కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.చాతకొండ ఆరో బెటాలియన్‌కు చెందిన ఆర్ఎస్ఐ మురళి, హెడ్ కానిస్టేబుల్ నరేష్, కానిస్టేబుళ్లు వేణు, బాలాజీ, సీతయ్య, కాశీరాంతో పాటు అగ్నిమాపక శాఖ సిబ్బంది ఎస్.కే. యాసిన్ అజ్వల్, ఎన్. రాజా, నాజర్ వలీ, రామిరెడ్డిలను పరామర్శించారు. రాత్రంతా వరద ఉద్ధృతిలో చిక్కుకున్నప్పటికీ ధైర్యం కోల్పోకుండా సహాయక చర్యల్లో పాల్గొన్న తీరు గొప్పదని ప్రశంసించారు. ఈ సందర్భంగా సిబ్బందికి శాలువాలు కప్పి సత్కరించి, పండ్లు అందజేశారు.ప్రభుత్వం తరపున కృతజ్ఞతలుబుధవారం రాత్రే ఈ ఘటనను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు మంత్రి తెలిపారు. యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టేందుకు కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది సమష్టిగా పనిచేశారని ప్రశంసించారు. ఉదయం హెలికాప్టర్ ద్వారా బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని భావించినప్పటికీ.. అధికారుల సమర్థవంతమైన చర్యలతో ఆ అవసరం లేకుండానే అందరినీ ఒడ్డుకు చేర్చగలిగారని పేర్కొన్నారు.బుధవారం రాత్రి 11 గంటల సమయంలో తాను సైతం వరదలో చిక్కుకున్న వారితో ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పినట్లు గుర్తుచేశారు. విధి నిర్వహణలో ధైర్యసాహసాలు ప్రదర్శించిన సిబ్బందికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందిలో సొంత ఇల్లు లేని వారు ఎవరైనా ఉంటే.. వారు ఏ జిల్లాకు చెందిన వారైనా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఆపత్కాలంలో ప్రాణాలకు తెగించి సేవలందించిన అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి వ్యక్తిగతంగా, రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



కేపీహెచ్‌బీలో 'ప్యూర్ మీట్స్' మాంసాహార విక్రయ కేంద్రం ప్రారంభం

ఒకే చోట చికెన్, మటన్, చేపలు, రొయ్యలు, పీతలు, గుడ్లు

రూ.349 కొనుగోలుపై ఆరు బ్రౌన్ గుడ్లు ఉచితం

నిర్వాహకులు నామినేని వినోద్ కుమార్ తెలిపారు



హైదరాబాద్ నవంబర్ 5 (లోకల్ గైడ్ ప్రతినిధి) : కేపీహెచ్‌బీ ప్రాంత ప్రజలకు అన్ని రకాల మాంసాహార ఉత్పత్తులను ఒకే చోట అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన 'ప్యూర్ మీట్స్' నూతన విక్రయ కేంద్రాన్ని గురువారం ఘనంగా ప్రారంభించారు. కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు ఫేజ్-2లోని కమ్యూనిటీ హాల్ పక్కన, రోడ్డు నంబర్-2, టెంపుల్ బస్‌స్టాప్ రోడ్డులో ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. పి అండ్ జె పౌల్ట్రీస్ ఎల్ఎల్పీ సంస్థకు చెందిన కంపెనీ అవుట్‌లెట్‌గా ఏర్పాటైన ఈ స్టోర్‌లో చికెన్, మటన్, గుడ్లతో పాటు చేపలు, రొయ్యలు, పీతలు వంటి వివిధ రకాల మాంసాహార ఉత్పత్తులను విక్రయానికి అందుబాటులో ఉంచారు. వినియోగదారులకు నాణ్యమైన మాంసాహార ఉత్పత్తులను ఒకే చోట అందించడమే తమ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించారు. రూ.349 కొనుగోలుపై ఆరు బ్రౌన్ గుడ్ల ప్యాక్‌ను ఉచితంగా అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఆఫర్ వినియోగదారులకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.హోటల్ నిర్వాహకుడు నామినేని వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కేంద్రం కార్యకలాపాలు కొనసాగనున్నాయి. కేపీహెచ్‌బీతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు అన్ని రకాల మాంసాహార ఉత్పత్తులు సులభంగా అందుబాటులో ఉండేలా స్టోర్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.చిరునామా: ప్యూర్ మీట్స్, కేపీహెచ్‌బీ కమ్యూనిటీ హాల్ పక్కన, రోడ్డు నంబర్-2, టెంపుల్ బస్‌స్టాప్రోడ్,ఫేజ్-2,హైదరాబాద్500072.సంప్రదించవలసిన నంబర్లు: 091775 22229, 091077 18888.

పేదింటి కల సాకారం... సొంతింట్లో సంతోషాల సందడి!

చెరువు కొమ్ము తండాలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

- హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి రమేష్ నాయక్

మహబూబాబాద్, నవంబర్ 5 లోకల్ గైడ్ : మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని 10వ వార్డు పరిధిలో గల చెరువు కొమ్ము తండాలో నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ హాజరై, నూతన గృహ యజమానులు వాంకుడోత్ నవీన్ నాయక్ & అనిత దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతోమంది నిరుపేద కుటుంబాల్లో కొత్త ఆశలను, ఆనందాలను నింపుతోందన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో నిత్యం నిరుపేదల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న గౌరవ ఎమ్మెల్యే మురళి నాయక్ సహకారంతో ఈ పట్టణ కేంద్రంలో ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ నూతన గృహప్రవేశం ఆ కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు నింపాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్ భూక్యా శ్రీను, నరేష్, హరిని ంగ్, కుమార స్వామి, పవన్, వీరేందర్, పలు వార్డుల కౌన్సిలర్లు పద్మం ప్రవీణ్, బద్దేపూరి గోపీనాథ్, సల్వాయి దిలీప్, పట్టణ నాయకులు జిలుగుల భాస్కర్ యాదవ్, స్థానిక వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయం

మార్పల్లి మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ

ఫౌండేషన్' చైర్మన్ డాక్టర్ ఏ. చంద్రప్రియ



లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి : క్రీడలతోనే మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం సాధ్యమవుతాయని 'మన చంద్ర ఫౌండేషన్' చైర్మన్ డాక్టర్ ఏ. చంద్రప్రియ పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా మార్పల్లి పట్టణంలోని తెలంగాణ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల విద్యార్థులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉచితంగా స్పోర్ట్స్ కిట్లను అందజేశారు.చదువుతో పాటు క్రీడల్లోనూ మెరవాలిఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ఏ. చంద్రప్రియ మాట్లాడుతూ... విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా ఆటల్లో కూడా ప్రతిభ చూపి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల భవిష్యత్తుకు పూర్తి సహకారం గ్రామీణ ప్రాంత విద్యార్థుల ఉన్నతికి, వారి ఆశయ సాధనకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని డాక్టర్ చంద్రప్రియ స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం తమ ఫౌండేషన్ తరఫున ఎల్లవేళలా పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని నిర్దేశించుకుని, క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, ఫౌండేషన్ ప్రతినిధులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

కరువు ప్రాంతాల్లో సిపిఐ జిల్లా బృందం పర్యటన - రైతులను పరామర్శించిన విజయ్ సారధి



మహబూబాబాద్ లోకల్ గైడ్ నవంబర్ 05 : మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం లో సిపిఐ జిల్లా బృందం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో కరువు ప్రాంతాలను పరిశీలించే కార్యక్రమం కొనసాగుతోంది. ఇందులో భాగంగా సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ్ సారధి బయ్యారం మండలం లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఎండిపోయిన పత్తి, మిర్చి, వరి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులను పరామర్శించారు. వర్షాభావం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని, పెట్టుబడి కూడా రాక పంటలు ఎండిపోయాయని రైతులు ఆయన దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా విజయ్ సారధి మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు ఎకరానికి రూ.30 వేల నష్టపరిహారం చెల్లించాలని, రుణాలు మాఫీ చేయాలని, ఉపాధి హామీ పనులు పెంచాలని కోరారు. ఈ పర్యటనలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్ నాయకులు నాదెండ్ల పద్మ, కళింగ రెడ్డి,భూక్యా హరి నాయక్, మందన్నపు రాజు, బోడ కాంతి, రవీందర్ నాయక్, గుగులోతు రవి తదితరులు పాల్గొన్నారు.

వైవిధ్యమైన పంటలతో సాగును సంరక్షించుకుందాం.

నల్లు సుధాకర్ రెడ్డి ఆత్మ చైర్మన్

లోకల్ గైడ్ నవంబర్ 5. : మహబూబాబాద్ జిల్లా కురవి మండలం కేంద్రం రైతు వేదికలో రైతాంగం రసాయనాలు అధిక మొతాదులో వాడకుండా, వైవిధ్యమైన పంటలతో సాగును సంరక్షించుకోవాలని ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు కురవి మండలం కేంద్రం రైతు వేదికలో వ్యవసాయ శాఖ అధ్వర్యంలో జరిగిన ఖేత్ బచావో అబియాన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పది సశేవత్సరాలక్రితం ఎకరా వరికి 80 కిలోల యూరియా వాడితే, క్రమంగా పెరిగి నేడు 150 కిలోల యూరియా వాడుతున్నామని, పదేళ్ళలో సాగు పెట్టుబడి 12నుండి 15 శాతశే పెరిగిందని, ఆదాయం మాత్రం 4నుండి 5శాతం మాత్రమే పెరిగిందని,రైతులు ఇది గమనించి రసాయనాలు అధిక మోతాదులో వాడకుండా,సేంద్రియ ఎరువులతో ప్రకృతి సాగు చేయడం వలన పెట్టుబడులను తగ్గించుకొని నాణ్యమైన పంటలతో అధిక లాభాలు గడించవచ్చని అదేవిధంగా పంట మార్పిడి ద్వారా భూసారాన్ని పరిరక్షించుకుని వచ్చే తరానికి సారవంతమైన భూమిని అందించిన వాళ్లమవుతామని,ప్రతీ రైతు తప్పనిసరిగా భూమి పరీక్షలు చేయించుకుని దానికి అనుగుణంగానే పంటలు వేయడం,ఎరువులు వాడకం జరగాలని కోరారు సూపర్ ఎలినినో ప్రభావాన్ని తట్టుకోవడానికి ఎక్కువ నీరుతో సాగు అయ్యే వరి వేయకుండా, రైతాంగం ఆరుతడి పంటలైన పప్పు,నూనె గింజల పంటలు,జొన్న,కూరగాయ పంటలను సాగు చేయాలని,నీరు, విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గుంటక నరసింహారావు, సర్పంచ్ లక్ష్మి రాజు నాయక్, ఏఈ నిఖిలేందర్, వెటర్నరీ డాక్టర్ రాజేందర్, డి టి రామచంద్రు, ఏ ఈ ఓ లు రాజేశ్వరి, విజయేందర్, రమ్య, రజనీకాంత్, రవి వర్మ రైతులు పాల్గొన్నారు

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: ...

ఎస్సై ,కానిస్టేబుల్ ఉద్యోగాలు కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలి.

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి .







నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ : ఎస్సై ,కానిస్టేబుల్ ఉద్యోగార్థులు కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు రావాలన్నదే తమ తపన అని తెలిపారు. గురువారం మంత్రి నల్గొండ జిల్లా కేంద్రంలోని టీటీడీసీలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ అభ్యర్థులకు ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఇస్తున్న ఉచిత శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.శిక్షణ పొందే అభ్యర్థులకు ప్రభుత్వం తరపున అన్ని అవకాశాలు కల్పిస్తామని, అంతేకాక కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా తన వంతు సహకారం అందిస్తానని, ప్రత్యేకించి చదువుకునే విద్యార్థులకు తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షణ పొందిన తర్వాత ఉద్యోగం రాని వారు నిరుత్సాహపడకుండా మరోసారి ప్రయత్నించాలని, ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్యసాధన కృషి చేస్తే తప్పనిసరిగా ఉద్యోగం వస్తుందని అన్నారు. తాను కూడా ప్రజాప్రతినిధిగా, ప్రత్యేకించి ఎమ్మెల్యే, మంత్రిగా కావాలన్న పట్టుదలతోనే విద్యార్థి దశ నుండి కృషి చేశానని, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నానని, అనంతరం ఎం ఎల్ గా మంత్రిగా నల్గొండకు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయాన్ని అనేక విద్యాసంస్థలను ,అభివృద్ధి కార్యక్రమాలను తీసుకురావడం జరిగిందని తెలిపారు.కాగా ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు కోమటిరెడ్డి ప్రతిక్ ఫౌండేషన్ ద్వారా స్టడీ మెటీరియల్ ను ఉచితంగా అందజేశారు.జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ , ఎస్సై ,కానిస్టేబుల్ శిక్షణ పొందుతున్న అభ్యర్థులు శిక్షణను ఉపయోగించుకోవాలని, పరీక్ష ఉత్తీర్ణులవ్వడం ద్వారా ఉద్యోగం పొంది కుటుంబాలకు ఉపయోగపడాలని అన్నారు.ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ శిక్షణ పొందుతున్న అభ్యర్థులు కష్టపడి చదవాలని, తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించాలని ,చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు.మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, ఎస్పీ శరత్చంద్ర పవర్ లు మాట్లాడారు.ఈ కార్యక్రమానికి జిల్లా జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవర్ అధ్యక్షత వహించగా, డిప్యూటీ మేయర్ ఆమీర్ అలీ, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, డిఎస్పి శివరామిరెడ్డి, పోలీసు అధికారులు, తదితరులు హాజరయ్యారు.అనంతరం శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు ఎస్ఐ, కానిస్టేబుల్ రాత పరీక్షకు అవసరమైన స్టడీ మెటీరియల్ను మంత్రి పంపిణీ చేశారు .

అధికారుల సమన్వయంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం వద్దు

అధికారులకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనలు





సత్తుపల్లి -- నవంబర్ 05: లోకల్ గైడ్: సత్తుపల్లి సింగరేణి గెస్ట్ హౌస్‌లో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ పాల్గొన్నా౦ు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు తన శాఖలకు సంబంధించిన వివిధ అంశాలపై అధికారులతో సమీక్షించారు. శాఖల వారీగా జరుగుతున్న పనులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలు, సంక్షేమ పథకాల అమలు తీరుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సమర్థవంతంగా అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అభివృద్ధి పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ప్రజల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అలాగే, ప్రజాప్రతినిధులు మరియు అధికారుల మధ్య సమన్వయం పెంపొందించుకొని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర్ గారు, ప్రభుత్వ శాఖల అధికారులు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయ సాధన కోసం ఉద్యమ పోరాటాల్లో భాగస్వాములవుదాం! వై. ప్రకాష్

త్యాగధనుల ఆశయాలే మనకు స్ఫూర్తి.. దోపిడీ, పీడన లేని సమాజ స్థాపనే లక్ష్యం:

సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి వై. ప్రకాష్



కారేపల్లి, నవంబర్ 5 (లోకల్ గైడ్ న్యూస్): అమరవీరుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమ పోరాటాల్లో భాగస్వాములు కావాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కారేపల్లి మండల కార్యదర్శి వై. ప్రకాష్ పిలుపునిచ్చారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 1 నుంచి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్న అమరవీరుల వర్ధంతి సంతాప సభల్లో భాగంగా కారేపల్లి మండలం పేరుపల్లి గ్రామంలో గురువారం అమరవీరుల సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. తొలుత కామ్రేడ్ పెద్దబోయిన వెంకన్న స్థూపం వద్ద పార్టీ జెండాను ఎగురవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వై. ప్రకాష్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, ఈ దేశ విముక్తి కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన అమరవీరుల పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలని అన్నారు. బూర్జువా, భూస్వామ్య దోపిడీకి, ప్రజావ్యతిరేక పాలకవర్గ విధానాలకు వ్యతిరేకంగా దున్నేవారికి భూమి కావాలని, కార్మిక రాజ్య స్థాపనే ధ్యేయంగా న్యూడెమోక్రటిక్ విప్లవ లక్ష్యంతో పోరాటాలు సాగాయని గుర్తుచేశారు.1969 నుంచి గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో సంద్ర పుల్లారెడ్డి, తరిమెల నాగిరెడ్డి, పోట్ల రామ నరసయ్య, నీలం రామచంద్రయ్య తదితర నాయకుల స్ఫూర్తితో వేలాది మంది వీరులు, వీరవనితలు ప్రజా విముక్తి కోసం తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారని పేర్కొన్నారు. ఇప్పటివరకు సుమారు 15 వేల మంది అమరులయ్యారని తెలిపారు. ఈ ప్రాంతంలో భూమి, ప్రజల హక్కుల కోసం పోరాడి అమరులైన కామ్రేడ్ బిక్కుమియా, హనుమంతరావు, బోళ్ల లింగన్న, పానుగంటి లక్ష్మారెడ్డి, మల్కం చంద్రయ్య, కొప్పుల గురుస్వామి, దినసరి సమ్మన్న, ముదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కోరం పొట్టయ్య, సంఘ రాములు తదితరులకు ఘనంగా జోహార్లు అర్పించారు. అమరవీరులకు పూలమాలలు వేసి నివాళులర్పించడం మాత్రమే కాకుండా, వారు ఆశించిన దోపిడీ, పీడనలు లేని సమాజ నిర్మాణం కోసం ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొనడమే వారికి మనం అందించే నిజమైన నివాళి అని వై. ప్రకాష్ స్పష్టం చేశారు. అమరవీరుల బాటలో ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల నాయకులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, అలం గురవయ్య, పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి వై. జానకి, సుగుణ, చంద్రయ్య, వెంకన్న, సంపత్, కిషన్, రాందాస్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ కార్పొరేషన్ సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతా.

గ్రామీణ ప్రాంతాలన్నింటికి డబల్ రోడ్లు.

రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

రూ.27.50 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ను సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.గురువారం అయన నల్గొండ కార్పొరేషన్ పరిధిలోని కతాల్ గూడ వద్ద రూ.10 కోట్ల వ్యయంతో కతాల్ గూడ నుండి రాజీవ్ గృహకల్ప సముదాయం వరకు 3 కిలోమీటర్ల మేర చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులకు ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 25వేల కోట్ల రూపాయలతో హ్యాం రోడ్లను చేపట్టడం జరిగిందని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో ఇలాంటి రోడ్లు వేయటంలేదని, ముఖ్యంగా మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రం వరకు, గ్రామాల నుండి మండల కేంద్రాల వరకు డబుల్ రోడ్లను వేస్తున్నట్లు తెలిపారు. సుమారు 9000 కిలోమీటర్ల మేర రోడ్లను నిర్మిస్తున్నామని, నల్గొండ జిల్లాలో 2000 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్లు నిర్మించనున్నట్లు మంత్రి వెల్లడించారు.రహదారుల అభివృద్ధిలో భాగంగా నల్గొండ నుండి ధర్వేశిపురం వరకు ఆరు లైన్ల రహదారిని 50 కోట్ల రూపాయలతో చేపట్టడం జరిగిందని, అలాగే ధర్వేశిపురం నుండి కనగల్ వరకు హ్యాం రోడ్డు చేపట్టామన్నారు. కతాల్ గూడ రహదారి పనులను వెంటనే ప్రారంభించాలని ఆయన ఆర్ అండ్ బి అధికారులను ఆదేశిస్తూ పనులు నాణ్యతగా చేపట్టాలని చెప్పారు.నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ను సూపర్ స్మార్ట్ సిటీగా. తీర్చిదిద్దుతామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో కార్పొరేషన్ లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు.ఇందులో భాగంగా రాష్ట్ర నిధులతో ఆర్టీసీ డిపోను పూర్తిగా ఆధునికరించడం జరిగిందని, కార్పొరేషన్ పరిధిలో ప్రతి ఇంటికి నల్లాలు ఏర్పాటు చేయడం, అలాగే 24 గంటలు తాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వీటన్నిటిని రానున్న ఒకటిన్నర సంవత్సరాలలో పూర్తి చేస్తామని వెల్లడించారు. రోడ్లతో పాటు,నల్గొండ పట్టణంలో పేదవారికి ఇళ్ల కేటాయింపులో భాగంగా హౌసింగ్ బోర్డ్ పక్కనే స్థలాన్ని కేటాయించామని, జి ప్లస్ త్రీ మోడల్ లో 500 గృహాలను ఇల్లు లేని పేదలకు ఇల్లు కట్టించి ఇస్తామని మంత్రి వెల్లడించారు .అంతకు ముందు మంత్రి భవిత కేంద్రం ఆవరణలో రూ. 17.50 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సమీకృత మండల కాంప్లెక్స్ భవన సముదాయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి ,ఆర్ అండ్ బి ఎస్ ఈ మోహన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ ఇంజనీర్ గణేష్, ఆర్డిఓ వై అశోక్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, 11వ డివిజన్ కార్పొరేటర్ పాలకురి సుమలత సంతోష్ గౌడ్ , కార్పొరేటర్లు , కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసాని వేణుగోపాల్ రెడ్డి, ఏదుళ్ళ శ్రీధర్ రెడ్డి, అల్లి సుభాష్ యాదవ్, మామిడి కార్తీక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, బీసం కరుణాకర్ రెడ్డి, బీసం కరుణాకర్ రెడ్డి, దండంపల్లి పరుశురాం ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

వరద విపత్తు పై అధికారుల చర్యలకు అభినందనలు...

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఎస్డీఆర్ఎఫ్ పటిష్టంతో సత్ఫలితాలు

వరద సహాయక చర్యలు, నష్టం అంచనాలపై ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి



సత్తుపల్లి, నవంబర్– 05: లోకల్ గైడ్: వరద విపత్తుపై అధికారులు సమన్వయంతో తీసుకున్న చర్యలు, ప్రాణనష్టం లేకుండా చేపట్టిన చర్యలను రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందించారు. గురువారం సింగరేణి కాలరీస్ గెస్ట్ హౌజ్ లో బేతుపల్లి వరద సహాయక చర్యలు, వరద ముంపు నష్టాలపై ఉమ్మడి ఖమ్మం జిల్లాల కలెక్టర్లు, సత్తుపల్లి, అశ్వారావుపేట ఎమ్మెల్యేలతో కలిసి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట నియోజకవర్గం అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి మండలాలు, ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి నియోజకవర్గం సత్తుపల్లి హెడ్క్వార్టర్స్ పరిధిలో సంభవించిన వరదలు, వాటి నష్టాలపై సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించామన్నారు. రాత్రి సమయంలో ముంపు ప్రాంతాల్లో చిక్కుకుపోయిన మత్స్యకారులను రక్షించడానికి వెళ్లిన ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది ప్రాణాలను పణంగా పెట్టి రక్షించారన్నారు. బోట్లు బోల్తా పడినట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరిగినప్పటికీ, రాత్రి నుంచి ఉదయం వరకు అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో ఒక్క ప్రాణనష్టం కూడా జరగకుండా అందరినీ సురక్షితంగా కాపాడటం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రాత్రి రెండు పర్యాయాలు ప్రత్యేకంగా మాట్లాడి, సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై వెంటనే స్పందించాలని ఆదేశించారన్నారు. కలెక్టర్లు, అధికారులు క్షేత్రస్థాయిలో ఉంటూ పర్యవేక్షించడం వలన పెద్ద ప్రమాదం తప్పిందన్నారు. 2023 డిసెంబర్‌లో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత, 2024 ఆగస్టు చివరిలో మున్నేరు వాగు ఊహించని రీతిలో సుమారు 76–77 అడుగుల ఎత్తుతో ప్రవహించినప్పుడు భారీ నష్టం వాటిల్లిందని, అప్పట్లో ఎస్డీఆర్ఎఫ్ దగ్గర తగిన పరికరాలు లేకపోవడాన్ని గమనించిన ముఖ్యమంత్రి, మంత్రులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ విపత్తు సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. పోలీసు శాఖ నుంచి 1200 మందిని, ఫైర్ డిపార్ట్మెంట్ నుంచి 700 మందిని ఎంపిక చేసి ఎస్డీఆర్ఎఫ్‌ను పటిష్టం చేయడంతో పాటు, మొత్తం 1,900 మంది సిబ్బందికి పూర్తి స్థాయి శిక్షణ ఇచ్చామన్నారు. సుమారు రూ. 260–270 కోట్ల వ్యయంతో అత్యుత్తమ అత్యాధునిక పరికరాలను ఎస్డీఆర్ఎఫ్ కు ప్రభుత్వం సమకూర్చిందన్నారు. ఫలితంగా రాష్ట్రంలో ఏ మూలన విపత్తు వచ్చినా 45 నుండి 50 నిమిషాల లోపు సహాయక చర్యలు అందించేలా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. విపత్కర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొని, ప్రాణనష్టం జరగకుండా అహర్నిశలు శ్రమించిన అధికారులు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు, ప్రజాప్రతినిధులందరికీ రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు.రాష్ట్రంలో సంభవించిన భారీ వర్షాలు, విపత్తు పరిస్థితులను ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం అత్యంత వేగంగా స్పందించిందని, ఎక్కడా ఎటువంటి ప్రాణహాని జరగకుండా పూర్తి స్థాయిలో ప్రాణాలను, ఆస్తులను కాపాడగలిగామని మంత్రి అన్నారు. విపత్తు సంభవించిన వెంటనే కేవలం 30 నుంచి 35 నిమిషాల వ్యవధిలోనే రెస్క్యూ టీమ్‌లు రంగంలోకి దిగాయని తెలిపారు.నీళ్లలో ఇరుక్కుపోయిన వారిని సెల్‌లైట్ల ఆధారంగా గుర్తించి, టెక్నాలజీని, మ్యాన్‌పవర్‌ను సద్వినియోగం చేస్తూ సింగిల్ ప్రాణహాని కూడా జరగకుండా రక్షించడం జరిగిందన్నారు. రాత్రింబవళ్ళు నిద్రలేకుండా కష్టపడి పనిచేసిన ప్రతి అధికారిని, సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వం తరపున సంబంధిత శాఖా మంత్రిగా అభినందించారు. అశ్వారావుపేట నియోజకవర్గం, సత్తుపల్లి తదితర ప్రాంతాలలో విద్యుత్ శాఖ, నీటిపారుదల శాఖ, ఆర్అండ్‌బి, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో జరిగిన నష్టాన్ని అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించాలన్నారు. కొన్ని ప్రాంతాలలో మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు తెగడం, చెరువులు పొంగిపొర్లడం వల్ల కింద ఉన్న వరి ఇతర పంటలు దెబ్బతిన్నాయనారు. మల్లెపువు వాగు ప్రవహించడం వల్ల డౌన్‌స్ట్రీమ్‌లో ఉన్న పంటలు దెబ్బతిన్నట్లు గుర్తించామన్నారు. రోడ్లపైకి చెత్తాచెదారం, వరద నీరు చేరడం వల్ల కొన్ని చోట్ల రోడ్లు దెబ్బతిన్నాయన్నారు. ఇరిగేషన్, ఆర్అండ్‌బి, పంచాయతీ రాజ్ రోడ్లకు వాటిల్లిన నష్టాన్ని అంచనా వేయాలన్నారు. విపత్తు ప్రాతిపదికన రానున్న 2–3 రోజుల్లోగా నష్టానికి సంబంధించిన పూర్తి స్థాయి డీటెయిల్డ్ ఎస్టిమేట్స్‌ను ప్రభుత్వానికి సమర్పించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించడం జరిగిందన్నారు. కేవలం అధికారుల అంచనాలే కాకుండా, కలెక్టర్లు, వ్యవసాయ శాఖాధికారులు స్వయంగా ఫీల్డ్ విజిట్లు నిర్వహించి, నిజంగా నష్టపోయిన రైతులను గుర్తించి ఆ వివరాలు పంపాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. . గత 36 గంటలుగా నిరంతరం శ్రమించి, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విపత్తు నిర్వహణలో కష్టపడిన ఎస్డీఆర్ఎఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ సిబ్బందిని మంత్రి ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ సిబ్బందిలో ఎవరికైనా ఇళ్లు లేని పక్షంలో, వారికి ప్రభుత్వం తరపున ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడతామని, అర్హులైన వారి జాబితాను పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇరిగేషన్, ఆర్అండ్‌బి, పంచాయతీ రాజ్, వ్యవసాయ, విద్యుత్, తాగునీరు శాఖలకు చెందిన అధికారులు తమ శాఖల వారీగా జరిగిన వాస్తవ నష్టాలపై తక్షణ నివేదికను రానున్న 2–3 రోజుల్లో అందజేయాలని మంత్రి ఆదేశించారు.సమీక్షలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో సంభవించిన ఆకస్మిక వరద పరిస్థితులలో సత్తుపల్లి మండలం బేతుపల్లి చెరువు వద్ద చిక్కుకున్న మత్స్యకారులను జిల్లా యంత్రాంగం, ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాల అప్రమత్తతతో పూర్తిగా రక్షించడం జరిగిందన్నారు. చెరువు నీటి మట్టం, ప్రవాహ ఉధృతి సమయంలో సాయంత్రం సుమారు 5:00 గంటల సమయంలో 8 మంది మత్స్యకారులు తెప్ప బోటును వేసుకుని చెరువులోకి వెళ్లడం జరిగిందని, వరద ఉధృతి పెరగడంతో వారు అక్కడే ఇరుక్కుపోవడం జరిగిందని తెలిపారు. అధికారులు స్పందించి, తక్షణ సహాయక చర్యల కోసం అందరినీ సమాయత్తం చేశామన్నారు. అప్పటికే భద్రాచలంలో విధులు నిర్వహిస్తున్న ఎస్డీఆర్ఎఫ్ బృందాన్ని ఇక్కడికి తక్షణమే రప్పించగా, వారు కేవలం 25 నిమిషాల్లోనే సంఘటన స్థలానికి చేరుకున్నారన్నారు. మొదటి బోటు ద్వారా వెళ్లి, ఈత రాని ముగ్గురు మత్స్యకారులను సురక్షితంగా వెనక్కి తీసుకువచ్చారన్నారు. ఆ తర్వాత రెండవ బోటు సహాయంతో మిగతా వారిని రక్షించడానికి వెళ్లిన సమయంలో, వరద ప్రవాహం మరింత పెరగడంతో రెండు బోట్లు బ్యాలెన్స్ కోల్పోయి ఎస్డీఆర్ఎఫ్ బృందం కూడా నీటిలో పడిపోవడం జరిగిందని తెలిపారు. తక్షణమే అప్రమత్తమైన యంత్రాంగం విజయవాడ నుండి కెప్టెన్ కిరణ్, నీరజ్ ల నేతృత్వంలోని ఎన్డీఆర్ఎఫ్ బృందాలను రప్పించామని తెలిపారు. పోలీసు శాఖ, ఇతర యంత్రాంగం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మొబైల్ లొకేషన్ ట్రేసింగ్ ఉపయోగించి రాత్రి సమయంలో కూడా గాలింపు చర్యలు ముమ్మరం చేశారన్నారు. ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సాహసోపేతంగా వ్యవహరించిన ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, పోలీసు యంత్రాంగం చొరవతో మొత్తం 8 మంది మత్స్యకారులను, రెస్క్యూ సిబ్బందిని ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా పూర్తిగా రక్షించగలిగామన్నారు. ప్రాణాలకు తెగించి సహాయక చర్యల్లో పాల్గొన్న విపత్తు యంత్రాంగానికి కలెక్టర్ అభినందనలు తెలిపారు.సమీక్షలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, జిల్లాకు రెడ్ అలర్ట్ నేపథ్యంలో నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తూ , అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లా అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధమై, సహాయక చర్యలను వేగవంతం చేసిందని తెలిపారు. గతంలో భద్రాచలం డివిజన్ చెర్ల, దుమ్ముగూడెం, గోదావరి పరివాహక ప్రాంతాల పరిధిలో వరద ముప్పు ఎక్కువగా ఉండేదని, అయితే ఈసారి కొత్తగూడెం డివిజన్‌లో ముందెన్నడూ లేని విధంగా అత్యంత భారీ వర్షపాతం నమోదైందని అన్నారు. వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసిన వెంటనే రెవెన్యూ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, పోలీసు శాఖలతో పాటు ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, ఇతర విభాగాల అధికారులు, పంచాయతీ కార్యదర్శుల నుండి జిల్లా స్థాయి అధికారుల వరకు అందరినీ అలర్ట్ చేసి హెడ్‌క్వార్టర్స్‌లోనే అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ముల్కలపల్లి సమీపంలో ఐటీడీఏ వైపు వెళ్తుండగా వరదలో చిక్కుకుని, చెట్టుపై తలదాచుకున్న 40 సంవత్సరాల మహిళను ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సురక్షితంగా రక్షించాయన్నారు. ముల్కలపల్లిలోనే వాగు ప్రవాహం ఒక్కసారిగా పెరిగిన వేళ, ఒక 20 ఏళ్ల యువకుడు ప్రాణాపాయ స్థితిలో చెట్టుపైకి ఎక్కగా, అతనికి లైఫ్ జాకెట్లు, రోప్‌లు, డ్రోన్ పరిజ్ఞానాన్ని ఉపయోగించి సురక్షితంగా బయటకు తీసుకువచ్చారన్నారు. దేవాలయాన్ని దర్శించుకునేందుకు వెళ్లిన 11 మంది గిరిజనులు వరద నీటిలో చిక్కుకోగా, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడికి చేరుకుని వారందరినీ క్షేమంగా బయటకు తరలించాయన్నారు. తదనంతరం అదే బృందం సత్తుపల్లిలోని అత్యవసర ప్రాంతానికి వెళ్లి సహాయక చర్యల్లో పాల్గొందన్నారు. భారీ వర్షాల కారణంగా వ్యవసాయ పంటలకు నష్టం వాటిల్లిందని, అలాగే పలు ప్రాంతాల్లో రహదారులు దెబ్బతిన్నాయని తెలిపారు. అన్ని శాఖల అధికారులతో పూర్తిస్థాయి క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి, రాబోయే రెండు రోజుల్లో కచ్చితమైన నష్ట పరిహార నివేదికలను ప్రభుత్వానికి సమర్పిస్తామని కలెక్టర్ తెలిపారు.సమీక్షలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ మాట్లాడుతూ, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలు, వరద పరిస్థితుల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ, ఎస్.డి.ఆర్.ఎఫ్, ఎన్.డి.ఆర్.ఎఫ్, అగ్నిమాపక శాఖలు సమన్వయంతో అప్రమత్తంగా వ్యవహరించి ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా విజయవంతంగా సహాయక చర్యలు పూర్తి చేశాయన్నారు. వరద ముప్పును ముందే అంచనా వేసి, ములకలపల్లి పోలీస్ స్టేషన్, దమ్మపేట, అశ్వారావుపేటలలో ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను ముందుగానే స్టాండ్‌బై ఉంచడం జరిగిందన్నారు. సత్తుపల్లి ప్రాంతంలో వరద ఉధృతి పెరిగిన వెంటనే, కలెక్టర్ ఆదేశాల మేరకు దమ్మపేట, కొత్తగూడెం వైపు ఉన్న ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను ఆ ప్రాంతానికి రప్పించడం జరిగిందని, తొలి విడతలో ముగ్గురు మత్స్యకారులను సురక్షితంగా రెస్క్యూ చేసామన్నారు. అనంతరం నీటి మట్టం మరింత పెరగడంతో, 6వ బెటాలియన్ ఎస్.డి.ఆర్.ఎఫ్, ఫైర్ డిపార్ట్‌మెంట్ బృందాలు కూడా రంగంలోకి దిగాయని, రాత్రంతా శ్రమించి మరో ఐదుగురిని రక్షించడం జరిగిందన్నారు. ఉదయం 5:30 గంటల నుండి రెండవ విడత ఆపరేషన్ ప్రారంభించి, డ్రోన్లు, ఆధునిక పరికరాలు, మోటార్ బోట్లను ఉపయోగించి చెట్లపై చిక్కుకున్న వారి లొకేషన్లను మ్యాప్ చేసి ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాల సహాయంతో నిర్దిష్ట ప్రణాళికతో అందరినీ సురక్షితంగా కాపాడడం జరిగిందన్నారు. ఈ సమయంలో రెవెన్యూ, పోలీస్, ఎస్.డి.ఆర్.ఎఫ్, ఎన్.డి.ఆర్.ఎఫ్, అగ్నిమాపక శాఖల అధికారులు, సిబ్బంది అందరూ అంకితభావంతో రేయింబవళ్లు శ్రమించడం వల్ల ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రశాంతంగా రెస్క్యూ ఆపరేషన్లు ముగిసాయని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ, ఖమ్మం జిల్లా యంత్రాంగం చేపట్టిన పకడ్బందీ చర్యల వల్ల ప్రజల ప్రాణాలు పూర్తిగా కాపాడబడ్డాయన్నారు.సమీక్షలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, అకస్మాత్తుగా ఎదురైన విపత్తును సమన్వయంతో, సాహసంతో ఎదుర్కొని అందరినీ రక్షించారని, అధికారులు, సహాయక బృందాలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర జిల్లా యంత్రాంగం, అధికారులు అందరూ సమన్వయంతో పనిచేశారన్నారు.సమీక్షలో పాల్గొన్న అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ, రెవెన్యూ, పోలీస్, విపత్తు నిర్వహణ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రాణనష్టం లేకుండా చూశారన్నారు. వరదతో జరిగిన పంట నష్టాన్ని అందించాలన్నారు. విపత్తులో పాల్గొన్న వారిని అభినందించారు.ఈ సమీక్షా సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఉమ్మడి జిల్లా వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకపల్లి లింగారెడ్డి

ఆమనగల్లు పీఏసీఎస్ చైర్మన్‌గా గూడూరు శ్రీనివాస్ రెడ్డి

సీనియర్ కాంగ్రెస్ నేతకు కీలక బాధ్యతలు..

12 మంది డైరెక్టర్లతో నూతన పాలకవర్గం



లోకల్ గైడ్ ఆమనగల్లు, నవంబర్ 5: ఆమనగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన చైర్మన్‌గా కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి నియమితులయ్యారు. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సిఫారసు మేరకు ప్రభుత్వం ఆయనతో పాటు మరో 12 మంది డైరెక్టర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వ్యవసాయ, సహకార శాఖ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్ ఈ ఉత్తర్వులను విడుదల చేశారు. మూడు దశాబ్దాల సేవకు గుర్తింపు దాదాపు 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి నిబద్ధతతో సేవలందిస్తున్న గూడూరు శ్రీనివాస్ రెడ్డికి కీలక బాధ్యతలు అప్పగించడంపై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. గతంలో కడ్తాల్ గ్రామపంచాయతీ వార్డు సభ్యుడిగా, ఉపసర్పంచ్‌గా, ఎంపీటీసీగా ప్రజలకు సేవలందించిన ఆయన, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా, జిల్లా కాంగ్రెస్ కమిటీలో వివిధ బాధ్యతలను నిర్వహించారు. కడ్తాల్ మండల సాధన ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్నారు. పార్టీ పట్ల ఆయనకున్న అంకితభావం, సుదీర్ఘ రాజకీయ అనుభవాన్ని గుర్తించి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఆమనగల్లు పీఏసీఎస్ నూతన పాలకవర్గం చైర్మన్: గూడూరు శ్రీనివాస్ రెడ్డి, కాలే మల్లయ్య, పాత్లావత్ ఆనంద్ కుమార్, గౌని యాదమ్మ, వగ్గు వెంకటమ్మ, నిట్టా నారాయణాళ్యోజు పెంటమ్మ, కర్నాటి భాగవాన్ రెడ్డి, నక్కపోతుల నరసింహ, ధ్యాసాని బాల్ రెడ్డి,నేనావత్ సీతారాం, నేనావత్ రాజు, కేతావత్ కిషన్, రైతులకు మెరుగైన సేవలే లక్ష్యం నూతన పాలకవర్గాలు సహకార సంఘాల ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు అందించాలని స్థానిక నాయకులు ఆకాంక్షిస్తున్నారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ అవసరాలకు సకాలంలో సహకారం అందించడం, సంఘాల కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించడం కొత్త కమిటీల ప్రధాన బాధ్యతలుగా భావిస్తున్నారు.


తెలంగాణ ఉద్యమకారుల ముందస్తు అరెస్టు

ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్..



లోకల్ గైడ్ ఆమనగల్లు, నవంబర్ 5: తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ ఉద్యమకారులు ఇచ్చిన పిలుపు నేపథ్యంలో ఆమనగల్లు పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. పొలిటికల్ జేఏసీ నాయకుడు అవ్వరి శివలింగం, విద్యార్థి జేఏసీ నాయకుడు పూసల పరమేష్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రూ.5 లక్షలు కేటాయిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని నాయకులు పేర్కొన్నారు. ఆ హామీలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం చొరవ చూపాలని, వారి సమస్యలను పరిష్కరించాలని జేఏసీ నాయకులు కోరుతున్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ .



మహబూబాబాద్ నవంబర్ 05. లోకల్ గైడ్ : మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన పబ్బతి అజయ్ గౌడ్ వివాహ రిసెప్షన్ వేడుకలు మహబూబాబాద్‌లోని పీఎస్ఆర్ కన్వెన్షన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ మంత్రివర్యులు, బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ శ్రీమతి సత్యవతి రాథోడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మాజీ జడ్పీ చైర్‌పర్సన్ బిందు అంగోత్, బోడ శ్రీను నాయక్,మన్యు ప్యాట్నీ తదితరులు పాల్గొన్నారు

బాణసంచా దుకాణాలకు తాత్కాలిక లైసెన్స్ తప్పనిసరి

భద్రతా నిబంధనలు పాటించాలి: మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి



లోకల్ గైడ్ ఆమనగల్లు, నవంబర్ 5: దీపావళి పండుగ సందర్భంగా ఆమనగల్లు పురపాలక సంఘ పరిధిలో బాణసంచా విక్రయ దుకాణాలు, స్టాళ్లు ఏర్పాటు చేసే వ్యాపారులు తప్పనిసరిగా మున్సిపాలిటీ నుంచి తాత్కాలిక వ్యాపార లైసెన్స్ పొందాలని మున్సిపల్ కమిషనర్ ఎస్. రాఘవేందర్ రెడ్డి సూచించారు. బాణసంచా విక్రయాల కోసం దుకాణాలు ఏర్పాటు చేసే వారు ముందుగా మున్సిపాలిటీ అనుమతి తీసుకోవాలని, వ్యాపార నిర్వహణలో అన్ని భద్రతా, రక్షణ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఆయన స్పష్టం చేశారు. పండుగ సమయంలో ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ వ్యాపారులు నిబంధనలకు అనుగుణంగా దుకాణాలను నిర్వహించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

విమర్శనాత్మక మూల్యాంకనంతోనే పరిశోధన శాస్త్రీయతకు గుర్తింపు

గీతం ఆతిథ్య ఉపన్యాసంలో ఐసర్ ప్రొఫెసర్ డాక్టర్ ఫిలోస్ కోషి

పఠాన్ చేరు, నవంబర్ 05 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): పరిశోధనలోని శాస్త్రీయ స్వభావం కేవలం విషయ వస్తువుపైనే కాకుండా పరిశీలన, పరీక్ష, విమర్శనాత్మక మూల్యాంకనం, జ్ఞానాన్వేషణ పద్ధతులపై ఆధారపడి ఉంటుందని ఐఐఎస్ఈఆర్ (ఐసర్) మొహాలీ, హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ విభాగం తత్వశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఫిలోస్ కోషి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, అప్లైడ్ సైకాలజీ విభాగం ఆధ్వర్యంలో గురువారం 'విజ్ఞాన శాస్త్రాన్ని శాస్త్రీయంగా మార్చేది ఏమిటి? మారుతున్న పద్ధతులు, వాస్తవికత భావనలు' అనే అంశంపై ఆతిథ్య ఉపన్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఫిలోస్ కోషి శాస్త్రీయ తార్కికత, పరిశోధనా పద్ధతుల పరిణామం, పరికల్పనా-అవరోహణ నమూనా, కార్ల్ పాపర్ మిథ్యావాద సిద్ధాంతం, డ్యూహెమ్-క్వైన్ సిద్ధాంతం, థామస్ కూన్ శాస్త్రీయ మార్పు సిద్ధాంతాలను వివరించారు. శాస్త్రీయ హేతుబద్ధత, పరికల్పన పరీక్ష, నిర్ధారణ, శాస్త్రీయ సిద్ధాంతాల మూల్యాంకనంపై వివరించారు. ఈ కార్యక్రమానికి గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రిచా శర్మ అధ్యక్షత వహించి స్వాగత ప్రసంగం చేశారు. డాక్టర్ ఫిలోస్ కోషి అందించిన విజ్ఞానాన్ని ప్రశంసిస్తూ ముగింపు ప్రసంగం చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నవ్య వందన సమర్పణ చేశారు. ఈ ఉపన్యాసం విజ్ఞానశాస్త్ర తత్వశాస్త్రం, పరిశోధన పద్ధతులపై విమర్శనాత్మక ఆలోచనలను పెంపొందించేందుకు విద్యార్థులు, అధ్యాపకులకు ఉపయోగకరమైన వేదికగా నిలిచింది.

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ను సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతాం .

రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ : నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ను సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.గురువారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు .నల్గొండ కార్పొరేషన్ పరిధిలోని కథాల్ గూడ వద్ద 10 కోట్ల రూపాయల వ్యయంతో కథాల్ గూడా నుండి రాజీవ్ గృహకల్ప గృహ సముదాయం వరకు 3 కిలోమీటర్ల మేర చేపట్టనున్న రోడ్డు విస్తరణ ,పటిష్ట పరిచే పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.అనంతరం మంత్రి మీడియా ప్రతినిధుల తో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 25వేల కోట్ల రూపాయలతో హ్యం రోడ్లను చేపట్టడం జరిగిందని, దేశంలో ఏ రాష్ట్రంలో ఇలాంటి రోడ్లు వేయటంలేదని, ముఖ్యంగా మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రం వరకు, గ్రామాల నుండి మండల కేంద్రాల వరకు డబుల్ రోడ్లను వేస్తున్నట్లు తెలిపారు. సుమారు 9000 కిలోమీటర్ల మేర రోడ్లను నిర్మిస్తున్నామని, నల్గొండ జిల్లాలో 2000 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్లు నిర్మించనున్నట్లు మంత్రి వెల్లడించారు.రహదారుల అభివృద్ధిలో భాగంగా నల్గొండ నుండి ధర్వేశిపురం వరకు ఆరు లైన్ల రహదారిని 50 కోట్ల రూపాయలతో చేపట్టడం జరిగిందని, అలాగే ధర్వేశిపురం నుండి కనగల్ వరకు హ్యం రోడ్డు చేపట్టామన్నారు. కథాల్ గూడా రహదారి పనులను వెంటనే ప్రారంభించాలని ఆయన ఆర్ అండ్ బి అధికారులను ఆదేశిస్తూ పనులు నాణ్యతగా చేపట్టాలని చెప్పారు.నల్గొండ మున్సిపల్





కార్పొరేషన్ ను సూపర్ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో కార్పొరేషన్ లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు .ఇందులో భాగంగా రాష్ట్ర నిధులతో ఆర్టీసీ డిపోను పూర్తిగా ఆధునికరించడం జరిగిందని, కార్పొరేషన్ పరిధిలో ప్రతి ఇంటికి నల్లాలు ఏర్పాటు చేయడం, అలాగే 24 గంటలు తాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, పీటన్నిటిని రానున్న ఒకటిన్నర సంవత్సరాలలో పూర్తి చేస్తామని వెల్లడించారు.రోడ్లతోపాటు, నల్గొండ పట్టణంలో పేదవారికి ఇళ్ల కేటాయింపులో భాగంగా హౌసింగ్ బోర్డ్ పక్కనే స్థలాన్ని కేటాయించామని, జి ప్లస్ త్రీ మోడల్ లో 500 గృహాలను ఇల్లు లేని పేదలకు ఇల్లు కట్టించి ఇస్తామని మంత్రి వెల్లడించారు . అంతకు ముందు మంత్రి భవిత కేంద్రం ఆవరణలో 17 కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సమీకృత మండల కాంప్లెక్స్ భవన సముదాయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఎం ఎల్ సి శంకర్ నాయక్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి ,ఆర్ అండ్ బి ఎస్ ఈ మోహన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ ఇంజనీర్ గణేష్, ఆర్డిఓ వై అశోక్ రెడ్డి, ఇతర అధికారులు, మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి, 11వ డివిజన్ కార్పొరేటర్ పాలకురి సుమలత సంతోష్ గౌడ్ ,ఇతర ప్రజాప్రతినిధులు ,తదితరులు ఉన్నారు.

ఎస్ఎల్బీసీ సొరంగం మార్గం పూర్తి అయితే ఎంత కరువు వచ్చినా శ్రీశైలం డెడ్ స్టోరేజ్ నుండి నీటిని తీసుకొని రైతులకు సాగునీరు అందించవచ్చు.

రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి .

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ : ఎస్ ఎల్ బి సి సొరంగ మార్గం పూర్తయితే ఎంత కరువు వచ్చినా శ్రీశైలం డెడ్ స్టోరేజ్ నుండి నీటిని తీసుకొని రైతులకు సాగునీరు అందించవచ్చని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు .గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా మార్కెటింగ్ శాఖ కార్యాలయంలో నిర్వహించిన నల్గొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికిముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ప్రమాణస్వీకారానంతరం మంత్రి మాట్లాడుతూ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ల పదవులు అత్యంత కీలకమైనవని, రైతులకు సంబంధించి ఈ పదవులకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, రైతులకు సేవ చేసే అవకాశం వీటి ద్వారా లభిస్తుందని అన్నారు. నూతన పాలకవర్గం రైతుల సంక్షేమానికి కృషి చేయాలని ఆయన కోరారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నల్గొండ మార్కెట్ కు సంబంధించి రెండవ పాలకవర్గాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమని అన్నారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్తును ప్రస్తుతం అన్ని రాష్ట్రాలలో అమలు చేస్తున్నాయని, ఇది గర్వకారణం అని అన్నారు.ఎస్ఎల్బీసీ ద్వారా ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరించడమే కాకుండా జిల్లా అంతటికి సాగునీరు అందించాలన్న ఉద్దేశంతో 2000 కోట్ల రూపాయలతో చేపట్టిన ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టు పనులు గత ప్రభుత్వ హయంలో నిలిచిపోగా, ప్రజాపాలన ప్రభుత్వం వచ్చిన తర్వాత పనులను తిరిగి చేపట్టామని, దురదృష్టవశాత్తు మధ్యలో మళ్లీ పనులు ఆగగా ఇటీవలే పనులు ప్రారంభించి చురుకుగా కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. బ్రాహ్మణ వెల్లేములను కూడా తమ హయాంలోనే చేపట్టడం జరిగిందని, ఇప్పటివరకు 35000 ఎకరాలకు సాగునీరు అందించగా, లక్ష ఎకరాలకు తాగునీటిని అందించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు. ఎస్ఎల్బీసీ ద్వారా జిల్లా మొత్తం సస్యశ్యామలం చేయడానికి కంకణం కట్టుకొని పని చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. రైతులకు సేవ చేయడం అదృష్టంగా ప్రతి ఒక్కరు భావించాలని అన్నారు.




ఏఎంఆర్పి కాలువల లైనింగును 450 కోట్ల రూపాయలు తో చేపట్టడం జరిగిందని, ముశంపల్లి సబ్ స్టేషన్ మంజూరు చేయించడం జరిగిందని, అలాగే రోడ్డు మంజూరు చేయించామని తెలిపారు. జిల్లాలో కాలువలు ,రిజర్వాయర్లు పూర్తయితే చుట్టుపక్కల బోర్లు రీఛార్జ్ అవుతాయని అన్నారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి జిల్లా, రాష్ట్ర ప్రజలకు ముందస్తుగా దీపావళి శు భాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్సీ శంకర్ నాయక్, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ,మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి ,జిల్లా మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు ఛాయాదేవి, తదితరులు హాజరయ్యారు. కాగా నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బి. హేమలత వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ గా వి .శ్రీనివాస్ గౌడ్ తో పాటు ,డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు ఛాయాదేవి వీరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

554 మండలాల్లో భూగర్భ జలాలు అడుగంటితే.. తెలంగాణ భవిష్యత్‌కు నీళ్లు ఎక్కడ

వర్షాభావం హెచ్చరికలు ముందే కనిపిస్తున్నా.. భూగర్భ జలాల సంరక్షణపై ప్రభుత్వం, ప్రజలు ఇంకా మేల్కొనాల్సిన సమయం ఇదే!

సంపాదకీయం । వనం రామకృష్ణ



తెలంగాణకు నీటి సమస్య కొత్తది కాదు. కానీ ఈసారి పరిస్థితి మరోసారి తీవ్రమైన హెచ్చరికను ముందుకు తెస్తోంది. రాష్ట్రంలోని 621 మండలాల్లో 554 మండలాల్లో భూగర్భ జలమట్టాలు పడిపోయినట్లు తాజా నివేదికలు వెల్లడిస్తున్నాయి. అక్టోబర్‌లో రాష్ట్ర సగటు భూగర్భ జలమట్టం గత ఏడాదితో పోలిస్తే దాదాపు రెండు మీటర్ల మేర తగ్గిందన్న సమాచారం ఆందోళన కలిగిస్తోంది. ఈ ఏడాది జూన్ నుంచి అక్టోబర్ వరకు వర్షపాతం సాధారణం కంటే 24 శాతం తక్కువగా నమోదవడం పరిస్థితికి మరింత తీవ్రతను జోడిస్తోంది. ఇది కేవలం బోర్లు ఎండిపోవడం గురించి కాదు. రాబోయే వేసవిలో తాగునీరు, సాగునీరు, పశువుల నీరు, పట్టణాల నీటి అవసరాలు ఎలా తీరుతాయి? అనే ప్రశ్న. తెలంగాణ ఏర్పడిన తర్వాత సాగునీటి రంగంలో భారీ ప్రాజెక్టులు నిర్మించాం. చెరువుల పునరుద్ధరణ, మిషన్ కాకతీయ వంటి కార్యక్రమాల ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే ప్రయత్నాలు జరిగాయి. అయినప్పటికీ భూగర్భ జలాలపై ఆధారపడటం మాత్రం తగ్గలేదు. వర్షం పడితే నీటిని నిల్వ చేసుకోవడం కంటే.. వర్షం రాకపోతే బోరు వేయడం అనే విధానం ఇంకా కొనసాగుతోంది.

అసలు సమస్య ఇక్కడే ఉంది.

భూగర్భ జలాలు కనిపించవు. అందుకే వాటి ప్రమాదం ప్రజలకు వెంటనే కనిపించదు. చెరువు ఎండిపోతే కనిపిస్తుంది. నది ప్రవాహం తగ్గితే కనిపిస్తుంది. కానీ భూమి లోపల నీటి మట్టం మీటర్ల కొద్దీ పడిపోతే దాని ప్రభావం బోరు పనిచేయనప్పుడు మాత్రమే తెలుస్తుంది. అప్పటికే ఆలస్యం అయిపోతుంది. ఒకప్పుడు కొద్ది వందల అడుగుల లోతులో నీరు లభించిన ప్రాంతాల్లో ఇప్పుడు మరింత లోతుకు బోర్లు వేయాల్సి వస్తోంది. ప్రతి కొత్త బోరు కొంతకాలం ఉపశమనం కలిగించవచ్చు. కానీ అదే ప్రాంతంలో వరుసగా బోర్లు పెరిగితే భూగర్భ జలాలపై ఒత్తిడి మరింత పెరుగుతుంది. నీరు తీసుకునే వేగం కంటే భూమిలోకి నీరు చేరే వేగం తక్కువైతే ఏ వ్యవస్థ అయినా చివరికి కుప్పకూ లుతుంది.

అందుకే నీటి సమస్యకు పరిష్కారం మరిన్ని బోర్లు కాదు. నీటిని భూమిలోకి తిరిగి పంపించే వ్యవస్థ.

పట్టణీకరణ కూడా భూగర్భ జలాల క్షీణతకు ఒక కారణంగా మారుతోంది. హైదరాబాద్ సహా పట్టణ ప్రాంతాల్లో భారీగా కాంక్రీట్ నిర్మాణాలు పెరుగుతున్నాయి. వర్షం పడినప్పుడు నీరు నేలలోకి ఇంకే అవకాశం తగ్గుతోంది. రోడ్లు, పార్కింగ్ ప్రాంతాలు, భవనాలు వర్షపు నీటిని వేగంగా డ్రైనేజీల్లోకి పంపిస్తున్నాయి. చివరకు భారీ వర్షం వచ్చినా నీటి కొరత తీరడం లేదు.

ఇది ఎంత విరుద్ధమైన పరిస్థితి? వర్షం వచ్చినప్పుడు వరద.. వర్షం లేనప్పుడు కరువు. ఈ చక్రాన్ని మార్చకుండా తెలంగాణ నీటి భద్రత సాధ్యం కాదు. ప్రతి ఇంటి వద్ద వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థ ఉండాలి. అపార్ట్‌మెంట్లు, వాణిజ్య భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, పరిశ్రమలు తప్పనిసరిగా రైన్‌వాటర్ హార్వెస్టింగ్‌ను అమలు చేయాలి. కానీ నిబంధన పెట్టడం మాత్రమే సరిపోదు. అది పనిచేస్తుందా లేదా అన్నదానిపై నిరంతర తనిఖీలు ఉండాలి. చెరువుల విషయంలో కూడా ఇదే కఠిన వైఖరి అవసరం. చెరువు పరిధిని ఆక్రమిస్తే కేవలం నోటీసులు ఇవ్వడం కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. చెరువుల ఫీడర్ కాలువలు, వాగులు, సహజ నీటి ప్రవాహ మార్గాలను రక్షించాలి. లేకపోతే చెరు వు ఉన్నా నీరు చేరని పరిస్థితి వస్తుంది. వ్యవసాయ రంగంలో కూడా నీటి వినియోగాన్ని పునఃపరిశీలించాల్సిన అవసరం ఉంది. నీటి లభ్యతను బట్టి పంటల ఎంపిక ఉండాలి. తక్కువ నీటితో పండే పంటలను ప్రోత్సహించాలి. సూక్ష్మ సేద్యం, డ్రిప్, స్ప్రింక్లర్ వంటి పద్ధతులను విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావాలి. ప్రభుత్వం ప్రతి మండలానికి భూగర్భ జలాల వార్షిక బడ్జెట్ రూపొందించాలి. ఎంత నీరు భూమిలోకి చేరుతోంది? ఎంత నీటిని బోర్ల ద్వారా వెలికితీస్తున్నారు? ఏ ప్రాంతాల్లో నీటి మట్టం వేగంగా పడిపోతోంది? ఎక్కడ కొత్త బోర్లపై నియంత్రణ అవసరం? ఈ వివరాలన్నీ ప్రజలకు అందుబాటులో ఉండాలి. హైదరాబాద్ వంటి నగరాల్లో నీటి భవిష్యత్తు మరింత సున్నితమైనది. నగరం విస్తరిస్తోంది. జనాభా పెరుగుతోంది. పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు పెరుగుతున్నాయి. నీటి డిమాండ్ కూడా పెరుగుతోంది. ఈ పరిస్థితిలో భూగర్భ జలాలను విచ్చలవిడిగా వినియోగిస్తే భవిష్యత్ తరాలకు మనం ఏం మిగులుస్తాం? నీరు కేవలం ప్రకృతి వనరు కాదు.. అది ఆర్థిక వ్యవస్థకు, వ్యవసాయానికి, ఆరోగ్యానికి, జీవనానికి ఆధారం. అందుకే 554 మండలాల్లో భూగర్భ జలాలు పడిపోతున్నాయన్న నివేదికను మరో సాధారణ వార్తగా తీసుకోవద్దు. ఇది తెలంగాణకు వచ్చిన నీటి భవిష్యత్ హెచ్చరిక.ఇప్పటికైనా ప్రభుత్వం మండలాల వారీగా అత్యవసర కార్యాచరణ ప్రకటించాలి. వర్షపు నీటి సంరక్షణ, చెరువుల పరిరక్షణ, భూగర్భ జలాల పర్యవేక్షణ, బోర్ల నియంత్రణ, నీటి పొదుపు వ్యవసాయం---ఈ ఐదు అంశాలను సమగ్ర విధానంగా అమలు చేయాలి.

ఎందుకంటే రేపటి నీటి సంక్షోభాన్ని రేపు పరిష్కరించలేం.

ఈరోజు నేలలోకి ఇంకే ప్రతి వర్షపు చుక్కే.. రేపటి తెలంగాణకు జీవనాధారం.

బోర్లు మరింత లోతుగా తవ్వడం కాదు.. నీటి భద్రత కోసం మన ఆలోచనలే మరింత లోతుగా మారాలి.

వనం రామకృష్ణ,9440724576మేడ్చల్ జిల్లా లోకల్ గైడ్ ప్రతినిధి.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చంద్రకుమార్ రెడ్డి

హైదర్‌నగర్ డివిజన్‌లో బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్న అవుకు దామోదర్ రెడ్డి

-కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు



సైబరాబాద్, నవంబర్ 05 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైదర్‌నగర్ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్), ఎమ్మెల్సీ, రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు శంభీపూర్ రాజు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద గౌడ్ నాయకత్వంపై నమ్మకంతో పలువురు పార్టీ శ్రేణులు, అనుచరులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా హైదర్‌నగర్ 123వ డివిజన్‌కు చెందిన అవుకు దామోదర్ రెడ్డి పార్టీ అగ్రనేతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన రాజకీయ ప్రస్థానంలో ప్రోత్సాహం అందిస్తున్న నాయకులు కేటీఆర్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, కె.పి.వివేకానంద గౌడ్‌లకు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు భారీ సంఖ్యలో తరలివచ్చిన తన ఆత్మీయులు, శ్రేయోభిలాషులు, అనుచరులు, బంధుమిత్రులు, మహిళా నాయకురాళ్లు, యువ నాయకులు, పార్టీ కార్యకర్తలకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరూ చూపించిన ఆదరాభిమానాలు, సహకారం తనకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చాయని అవుకు దామోదర్ రెడ్డి పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు, పార్టీకి అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటానని తెలిపారు. ప్రజల ఆదరణతో హైదర్‌నగర్ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని వెల్లడించారు.

మోరా చంద్రయ్య దశదిన కర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : నల్లగొండ పట్టణంలోని బోయవాడలో ఉన్న ఎన్‌బీఆర్ గార్డెన్స్‌లో మోరా నవీన్, ప్రదీప్ కుమార్‌ల తండ్రి మోరా చంద్రయ్య దశదిన కర్మ కార్యక్రమం గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి హాజరై మోరా చంద్రయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగం రామ్మోహన్, బీఆర్ఎస్ నల్లగొండ పట్టణ యువజన అధ్యక్షుడు అనిల్ నాయక్, బీఆర్ఎస్వీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు అంబటి ప్రణీత్, బీఆర్ఎస్ నాయకులు అంబటి నాగరాజు తదితరులు పాల్గొని మోరా చంద్రయ్యకు నివాళులర్పించారు.

బార్య పురిటి నొప్పులతో సర్కారు వైద్యమందక మరణిస్తే ..

పాత కేసుల నేపధ్యంలో భర్తను జైలుకి పంపిన పోలీసులు

ఇద్దరూ చిన్నారి ఆడపిల్ల లు అనాథలుగా మిగిలిన దీన స్థితి

ఘటనపై తీవ్రంగా మండిపడ్డ అఖిల పక్షం నేతలు...



లోకల్ గైడ్ న్యూస్ 05 కొండుర్గ్ : చెరుకుపల్లి గ్రామమల్లగని రమేష్ ను జైలుకు పంపడానికి నిరసిస్తూ నేడు కొండుర్గ్ మండల కేంద్రంలోనీ జిఎం పటేల్ మినీ సెలబ్రేషన్ హాల్లో అఖిలపక్షం ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు,ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చెరుకుపల్లి గ్రామానికి చెందిన మల్గని రాధా తల్లి బిడ్డలు పడుతున్న బాధను నిరసిస్తూ. రాధ భర్త అయిన మల్గని రమేష్ అక్రమ పైన కేసు నమోదు చేసి జైలు పంపటం చాలా బాధాకరమైన విషయం అని.షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు సిబ్బంది, స పోలీసులు, స్థానిక ప్రజా ప్రతినిధులు. రమేష్ పైన చేసిన కుట్రను చాలా ఘాటుగా ఖండించారు రమేష్ కుటుంబాన్ని చిన్న బిన్నం చేస్తూ భార్య మరణానికి కారణం అవుతూ ఇద్దరూ చిన్నారి ఆడపిల్లను మనో వేదనకు గురి చేస్తూ చాలా కర్కశ్యంగా జాలి దయ లేకుండా మానవత్వాన్ని మరిచి రమేష్ ను జైలుకు పంపించే కుట్రలో భాగమైన పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు.రమేష్ పైన కుట్ర చేసిన పాలక ప్రజా ప్రతినిధులపై వెంటనే కేసులు నమోదు చేస్తూ జైలుకు పంపాలని తెలిపారు. మల్లని రమేష్ కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆసుపత్రి ప్రభుత్వ వైద్యులను సస్పెండ్ చేసి ,పేదలకు నాణ్యమైన వైద్యం ప్రభుత్వం అందించేందుకు కృషి చేయాలన్నారు..ఈ సమావేశంలోబిఆర్ఎస్ మాజీ జెడ్పిటిసి తనయుడు రామకృష్ణ బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డిగటీఆర్పీమీది కేరి రాధాకృష్ణ ఉపాధ్యక్షులు షాద్ నగర్ నియోజకవర్గం.బీఎస్పీఉమ్మడి మండలాల ఇన్చార్జి జీ బాలయ్య టి ఆర్పీ కొందుర్గ్ మండల అధ్యక్షులు దర్గా వెంకటయ్య బీజేపీ మండల సీనియర్ నాయకులు శ్రీశైలం నాయకులు చెరుకుపల్లి మాజీ సర్పంచ్ ప్రేమ్ కుమార్ నాయకులు ఆగిర్యాల మాజీ సర్పంచ్ భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లులో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు వేగంగా పనులు

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారం.. మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్, కమిషనర్ రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భవన మరమ్మతులు ప్రారంభం

ట్రాఫిక్ సీఐ శంకరయ్య పర్యవేక్షణలో శుభ్రత పనులు.. త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానున్న నూతన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవనం



లోకల్ గైడ్ ఆమనగల్లు, నవంబర్ 5 : ఆమనగల్లు పట్టణంలో ట్రాఫిక్ సమస్యల నియంత్రణకు, వాహనదారులకు మెరుగైన సేవలు అందించేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ స్థానిక పోలీస్ స్టేషన్ పాత సీఐ భవనంలో తాత్కాలికంగా కొనసాగుతుంది. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో విద్యుత్ కార్యాలయం పక్కన ఉన్న నీటిపారుదల శాఖకు సంబంధించిన స్థలాన్ని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు కేటాయించగా, ప్రస్తుతం అక్కడ భవన మరమ్మతులు, పరిసరాల శుభ్రత పనులు ప్రారంభమయ్యాయి. మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్, మున్సిపల్ కమిషనర్ ఎస్. రాఘవేందర్ రెడ్డి సహకారంతో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సీఐ శంకరయ్య, సిబ్బంది ఆధ్వర్యంలో పనులు చేపట్టారు. నిరుపయోగంగా ఉన్న పాత భవనాన్ని వినియోగంలోకి తీసుకురావడానికి అవసరమైన తాత్కాలిక మరమ్మతులు చేపడుతున్నారు. జేసీబీ సహాయంతో భవనం చుట్టూ పేరుకుపోయిన చెత్తాచెదారం, పిచ్చిమొక్కలను తొలగిస్తూ మున్సిపల్ సిబ్బంది శుభ్రత పనుల్లో పాల్గొంటున్నారు. పట్టణ ట్రాఫిక్ నియంత్రణకు కొత్త వేదిక రోజురోజుకూ విస్తరిస్తున్న ఆమనగల్లు పట్టణంలో వాహనాల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో ప్రత్యేక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రధాన రహదారులు, కూడళ్లు, మార్కెట్ ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ, రహదారి భద్రత, వాహనదారులకు అవగాహన కల్పించడం వంటి సేవలకు ఈ స్టేషన్ కేంద్రంగా నిలవనుంది. ప్రారంభానికి సన్నాహాలు భవనం మరమ్మతులు, పరిసరాల శుభ్రత పనులు పూర్తయిన అనంతరం పోలీస్ స్టేషన్ ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. మున్సిపాలిటీ సహకారంతో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పనులను ముందుకు తీసుకెళ్తున్నారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ త్వరగా ప్రారంభమై ప్రజలకు అందుబాటులోకి రావాలని పట్టణ ప్రజలు, వాహనదారులు ఆకాంక్షిస్తున్నారు.

ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి

జయప్రదం చేయండి

లోకల్ గైడ్ ఆమనగల్లు, నవంబర్ 5 : కరువు పరిస్థితుల నేపథ్యంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించాలని, వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 6న హైదరాబాద్ కమిషనరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి. అంజయ్య, కార్యదర్శి కందుకూరి జగన్ పిలుపునిచ్చారు. ఆమనగల్లు మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కరువు తీవ్రతను దృష్టిలో ఉంచుకొని మున్సిపాలిటీల్లోనూ ఉపాధి హామీ పనులు ప్రారంభించాలని, ఏడాదికి 200 రోజుల పని కల్పించి, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజువారీ కూలీని రూ.800కు పెంచాలని వారు డిమాండ్ చేశారు. కూలీలకు గడ్డపార, తట్ట, పార వంటి పనిముట్లు అందించాలని, పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు. సీనియర్ మేట్లు, మేట్ల సేవలను గుర్తించి కనీస వేతనాలు నిర్ణయించాలని, ఫీల్డ్ అసిస్టెంట్ల వేతనాలు పెంచాలని, ఖాళీగా ఉన్న సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. కూలీలను ఇబ్బందులకు గురిచేస్తున్న నిబంధనలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మున్సిపాలిటీల్లో ఉపాధి కల్పించి, ఏడాదికి 150 రోజుల పని, రోజుకు రూ.400 కూలీ ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని నాయకులు గుర్తు చేశారు. రెండేళ్లు కావస్తున్నా ఆ హామీల అమలుపై ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. కొత్త జాబ్ కార్డులు ఇవ్వడం లేదని, ఉన్న కార్డుల్లో కొత్త పేర్లను చేర్చడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ హాజరు విధానంలో ఉదయం, సాయంత్రం ఫొటోలు తీస్తూ కూలీలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. నెట్‌వర్క్ సమస్యల కారణంగా పని చేసినప్పటికీ హాజరు నమోదు కాక వేతనాలు అందుతాయో లేదోననే ఆందోళన నెలకొందన్నారు. పని ప్రదేశాల్లో



తాగునీరు, వైద్య పెట్టె, వేసవి అలవెన్సు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఆన్‌లైన్ చెల్లింపుల పేరుతో వేతనాలు వారానికొకసారి అందడం లేదని, కూలీలకు గ్రామంలోని తపాలా కార్యాలయాల ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఖాళీలను భర్తీ చేసి కనీస వేతనాలు చెల్లించాలి ఉపాధి పనులపై కూలీలకు అవగాహన కల్పిస్తూ పనులను నిర్వహిస్తున్న సీనియర్ మేట్లు, మేట్ల సేవలను ప్రభుత్వం గుర్తించడం లేదని నాయకులు పేర్కొన్నారు. వారికి కనీస వేతనాలు నిర్ణయించి చెల్లించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా ఫీల్డ్ అసిస్టెంట్ల వేతనాలు పెంచాలని కోరారు. ఖాళీగా ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్, సాంకేతిక సహాయకుల పోస్టులను అర్హులైన మేట్లతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నవంబర్ 6న హైదరాబాద్ కమిషనరేట్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాలో ఉపాధి హామీ కూలీలు, సిబ్బంది ె ఎద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పి. అంజయ్య, కందుకూరి జగన్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆమనగల్లు మండల కార్యదర్శి పి. లాలు, మండల నాయకులు ఎం. అశోక్, ఎన్. రమేష్ పాల్గొన్నారు.

ప్రజా అభిప్రాయానికి వ్యతిరేకముగా నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణం

ఆగిర్యాల గ్రామంలో మహనీయుల విగ్రహాలకు అడ్డుగా నూతన భవనం... బఫర్ జోన్లో ,తూము పాటు కాలువ,బస్టాండ్ చౌరస్తా ఆక్రమణ అని ప్రధాన ఆరోపణలు...



లోకల్ గైడ్ న్యూస్ 05 కొండుర్గ్ : కొండుర్గ్ మండల కేంద్రంలో ఆగిర్యాల డా బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం ,దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నేడు రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు ఆగిర్యాల గ్రామ పంచాయతీలో ,గ్రామ సర్పంచ్,,నిషేధిత స్థలంలో , మహనీయుల విగ్రహాలకు అడ్డుగా నూతన పంచాయతీ భవనం నిర్మించటాన్ని వెంటనే ఆపాలని ,ఆ ప్రదేశ్యములో దేశ అత్యున్నత మహనీయుల కోసం ఏర్పాటు కేటాయించిన ప్రదేశ్యమం ఆది అక్కడ ప్రతి ఏట ఉస్తవాలు మహనీయుల జయంతి వేడుకలు నిర్వహించ దానికి ఇబ్బందికరంగామారుతుందని ,మరి అక్కడ వారాంతపు సంత ఏర్పాటుకు ఇబ్బందికరంగ గుంటుదని,చెరువుకు సంబంధించి తూము పాటు కాలువలు ఆక్రమించి నూతన పంచాయతీ భవనం నిర్మిస్తున్నారని ప్రధాన ఆరోపణలు చేస్తున్నారు,రాస్తారోకో అనంతరం వారు కొండుర్గ్ యం పి డి ఓ, కార్యాలయం ముందు బైటాయించి నిరసన తెలుపుతూ అనంతరం స్థానిక పోలీసు స్టేషన్లో నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణము ఆపాలని పోలీస్ అదికారులకు దరఖాస్తు పత్రం సమర్పించారు,,ఈకార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యంఆర్పిఎస్ నాయకులు,బీఎస్పీ నాయకులు,డీఎస్పీ ,నాయకులు, టీఆర్పీ ,నాయకులు అందగా నిలిచి పోరాటం కొనసాగించారు..

గ్రామ సర్పంచ్ ను వివరణ కోరగా....

ఆగిర్యాల గ్రామ సర్పంచ్ ఏ శేకర్. రెడ్డినీ మీడియా వివరణ కోరగా గత కొంత కాలం నుండి పంచాయతీ భవనము స్థలం పరిశీలన చేశాం కానీ ఎక్కడ కూడా సరిపడ స్థలము దొరక నందున అక్కడే నూతన పంచాయతీ నీ గ్రామ పంచాయతీ సభ్యుల తీర్మానం మేరకు అన్నిశాఖల అధికారుల అనుమతితో నూతన పంచాయతీ భవనం నిర్మిస్తున్నామని అభివృద్ధిని చూసి గిట్టని వాళ్లు కొందరు ఆడుతున్న నాటకం అని ఆయన మీడియాతో తెలిపారు..

వికారాబాద్‌లో ముందే వేడెక్కిన 'పటాకుల' వేలం!





చిగురుపల్లి గ్రౌండ్‌లో షాపుల స్థలాల కోసం తీవ్ర పోటీ!జోరు

(లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా ప్రతినిధి) : పండుగకి ఇంకా కొద్ది రోజులు ఉందనగానే వికారాబాద్ జిల్లా కేంద్రంలో దీపావళి బాణాసంచా (క్రాకర్స్) మార్కెట్ అప్పుడే తీవ్ర కోలాహలంగా మారింది. స్థానిక చిగురుపల్లి గ్రౌండ్‌లో తాత్కాలిక బాణాసంచా షాపుల ఏర్పాటుకు వ్యాపారులు జోరుగా సన్నాహాలు చేస్తున్నారు. ఈ ఏడాది వ్యాపారం ఆశించిన స్థాయిలో ఉంటుందనే ధీమాతో, గ్రౌండ్‌లోని అనుకూలమైన స్థలాలను దక్కించుకోవడానికి వ్యాపారులు ఒకరితో ఒకరు పోటీకి సిద్ధమయ్యారు.

"అనుకూల స్థలాల కోసం తీవ్ర పోటీ"

ప్రతి ఏటా చిగురుపల్లి గ్రౌండ్‌లోనే అధికారుల అనుమతులతో తాత్కాలిక క్రాకర్ షాపులను ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది. అయితే, ఈసారి ప్రధాన రహదారికి సమీపంలో ఉండే స్థలాలు, కస్టమర్ల రద్దీ ఎక్కువగా ఉండే అనుకూల ప్రదేశాల కోసం వ్యాపారుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. షాపుల కేటాయింపు ప్రక్రియ పూర్తికాకముందే, తమకు నచ్చిన స్థలాలను దక్కించుకోవడానికి కొందరు ముందే ప్రయత్నాలు ప్రారంభించడంతో మార్కెట్ వాతావరణం వేడెక్కింది.

"రద్దీకి తగ్గట్టు వ్యాపారుల సన్నాహాలు"

గతంలో కంటే ఈసారి వ్యాపారం బాగా పుంజుకుంటుందని ఆశిస్తున్న వ్యాపారులు, భారీ స్థాయిలో సరుకును దిగుమతి చేసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. స్థలాల కేటాయింపులో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా స్థలాలను కేటాయించాలని పలువురు కోరుతున్నారు.

"భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటించాలి"

గ్రౌండ్‌లో షాపుల ఏర్పాటుకు పోటీ పెరిగిన నేపథ్యంలో, అధికారులు ఫైర్ సేఫ్టీ (అగ్నిమాపక భద్రత) నిబంధనలను కచ్చితంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు భావిస్తున్నారు. ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా పండుగ వ్యాపారం సాగాలని స్థానికులు కోరుకుంటున్నారు.

అతివేగం ప్రాణాలకు ముప్పు.. యముడిని త్వరగా చేరుకోవడం తప్ప సాధించేదేమీ లేదు!

-యమధర్మరాజు, స్ట్రెచర్‌తో సైబరాబాద్ పోలీసుల వినూత్న అవగాహన వీడియో..

-ట్రాఫిక్ పోలీసుల వీడియో వైరల్.. నెటిజన్లను ఆకట్టుకుంటున్న అవగాహన ప్రచారం



సైబరాబాద్, నవంబర్ 05 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అతివేగం ప్రాణాంతకం.. క్షణికావేశం జీవితాంతం విషాదాన్ని మిగులుస్తుంది. రోడ్డుపై అతివేగంతో వాహనాలు నడుపుతూ విన్యాసాలు చేసే యువతకు కనువిప్పు కలిగించేలా సైబరాబాద్ పోలీసులు రూపొందించిన వినూత్న అవగాహన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఒకవైపు యమధర్మరాజు, మరోవైపు స్ట్రెచర్, వెనుకనే అంత్యక్రియలకు ఉపయోగించే పాడెను చూపిస్తూ రూపొందించిన ఈ వీడియో ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తోంది. రోడ్డుపై అతివేగంతో బైక్ నడుపుతూ విన్యాసాలు చేసే బైకర్‌కు ఎదురుగా యమధర్మరాజు కనిపించడం, ప్రమాదం జరిగితే ఆసుపత్రికి తరలించేందుకు స్ట్రెచర్ సిద్ధంగా ఉండటం వంటి దృశ్యాల ద్వారా వేగం వల్ల కలిగే ప్రమాదాలను పోలీసులు కళ్లకు కట్టినట్లు చూపించారు. ఎంత వేగంగా వెళ్లినా చివరకు ప్రమాదాన్ని కొనితెచ్చుకోవడం, ప్రాణాలు కోల్పోవడం తప్ప సాధించేదేమీ లేదనే సందేశాన్ని అందించారు. నగరంలో కొందరు యువకులు అతివేగంగా వాహనాలు నడపడం, ఇతర వాహనాలను ప్రమాదకరంగా ఓవర్‌టేక్ చేయడం, రాంగ్ రూట్‌లో ప్రయాణించడం, వాహనాల మధ్య నుంచి దూసుకెళ్లడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. ఇలాంటి నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల తమ ప్రాణాలతో పాటు ఎదుటివారి ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేస్తున్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పోలీసులు నిరంతరం శ్రమిస్తున్న తరుణంలో అతివేగ వాహనదారుల వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయి. యువత రహదారి భద్రతా నియమాలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని, వేగం కంటే ప్రాణం ముఖ్యమనే విషయాన్ని గుర్తించాలని సైబరాబాద్ పోలీసులు ఈ వీడియో ద్వారా సందేశం ఇస్తున్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకమల్ల రెండెడ్డి

ఫాక్స్ సాగర్ బ్రిడ్జి పనులు ఫిబ్రవరి 2027 నాటికి పూర్తి చేయాలి

హెచ్-సిటీ పనులను వేగవంతం చేయాలి- క్షేత్రస్థాయిలో పరిశీలించిన సీఎంసీ కమిషనర్



సైబరాబాద్, నవంబర్ 05 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (హెచ్ -సిటీ) కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న కీలక మౌలిక సదుపాయాల పనులను సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రతిపాదిత ఫాక్స్ సాగర్ బ్రిడ్జి నిర్మాణ స్థలంతో పాటు కూకట్‌పల్లి వై-జంక్షన్, ఐడీఎల్ జంక్షన్‌లలో పనుల పురోగతిని సమీక్షించారు. ఈ తనిఖీలో కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ జోన్ల జోనల్ కమిషనర్లు, చీఫ్ ఇంజనీర్, చీఫ్ సిటీ ప్లానర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఫాక్స్ సాగర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి భూసేకరణ ప్రక్రియను నవంబర్ 15, 2026 నాటికి పూర్తి చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. కూకట్‌పల్లి వై-జంక్షన్, ఐడీఎల్ జంక్షన్‌లలో పనులకు అవసరమైన భూములను ఎలాంటి న్యాయపరమైన చిక్కులు, ఇతర భారాలు లేకుండా అప్పగించేలా వక్ఫ్ బోర్డు, ఆస్తుల యజమానులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఫాక్స్ సాగర్ వద్ద ప్రధాన ఫ్లైఓవర్ నిర్మాణాన్ని ప్రణాళికాబద్ధంగా చేపట్టి 2027 ఫిబ్రవరి నెలాఖరులోగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. కూకట్‌పల్లి వై-జంక్షన్, ఐడీఎల్ జంక్షన్‌లలో కొనసాగుతున్న పనులను కూడా వేగవంతం చేసి నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. భూసేకరణ సమస్యల పరిష్కారం, శాఖల మధ్య సమన్వయం, పనుల నాణ్యతతో పాటు సకాలంలో పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు కమిషనర్ సూచించారు.

రూ.3.10 కోట్లతో నూతన స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణం

వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం

కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



సైబరాబాద్, నవంబర్ 05 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి డివిజన్‌లో వరద నీటి ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే లక్ష్యంతో తారానగర్ ముస్లిం గ్రేవ్ యార్డ్ నుంచి లింగంపల్లి విలేజ్ మెయిన్ రోడ్డులోని సెవెన్ హిల్స్ బిల్డింగ్ వరకు సుమారు రూ.3.10 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న నూతన స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సీఎంసీ ఇంజినీరింగ్ విభాగం డీఈ ఆనంద్, ఏఈ భాస్కర్‌లతో కలిసి డ్రైన్ నిర్మాణ మార్గం, నాణ్యతా ప్రమాణాలు, పనుల పురోగతిపై చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. వర్షాకాలంలో స్థానికులు ఎదుర్కొంటున్న వరద ముంపు సమస్యకు ఈ డ్రైన్ నిర్మాణం శాశ్వత పరిష్కారం చూపుతుందని తెలిపారు. పనులను నాణ్యతతో, నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం లింగంపల్లి విలేజ్, వెంకట్ రెడ్డి కాలనీలో స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలపై ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. డివిజన్ అభివృద్ధితో పాటు ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, జయంత్ కుమార్, ఎస్ ఎల్ విడిసి ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, జ్ఞానేశ్వర్, శ్రీనివాస్, అజీమ్, కృష్ణ, సురేష్ రాథోడ్, అందెల కిరణ్, రఘు యాదవ్, భరత్ గౌడ్, రేవంత్, ఈశ్వర్, స్థానిక వాసులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా అభిప్రాయానికి వ్యతిరేకముగా నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణం

ఆగిర్యాల గ్రామంలో మహనీయుల విగ్రహాలకు అడ్డుగా నూతన భవనం...

బఫర్ జోన్లో ,తూము పాటు కాలువ,బస్టాండ్ చౌరస్తా ఆక్రమణ అని ప్రధాన ఆరోపణలు...




లోకల్ గైడ్ న్యూస్ 05 కొండుర్గ్ : కొండుర్గ్ మండల కేంద్రంలో ఆగిర్యాల డా బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం ,దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నేడు రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు ఆగిర్యాల గ్రామ పంచాయతీలో ,గ్రామ సర్పంచ్,,నిషేధిత స్థలంలో , మహనీయుల విగ్రహాలకు అడ్డుగా నూతన పంచాయతీ భవనం నిర్మించటాన్ని వెంటనే ఆపాలని ,ఆ ప్రదేశ్యమలో దేశ అత్యున్నత మహనీయుల కోసం ఏర్పాటు కేటాయించిన ప్రదేశ్యమం ఆది అక్కడ ప్రతి ఏట ఉస్తవాలు మహనీయుల జయంతి వేడుకలు నిర్వహించ దానికి ఇబ్బందికరంగామారుతుందని ,మరి అక్కడ వారాంతపు సంత ఏర్పాటుకు ఇబ్బందికరంగ గుంటుదని,చెరువుకు సంబంధించి తూము పాటు కాలువలు ఆక్రమించి నూతన పంచాయతీ భవనం నిర్మిస్తున్నారని ప్రధాన ఆరోపణలు చేస్తున్నారు,రాస్తారోకో అనంతరం వారు కొండుర్గ్ యం పి డి ఓ, కార్యాలయం ముందు బైటాయించి నిరసన తెలుపుతూ అనంతరం స్థానిక పోలీసు స్టేషన్లో నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణము ఆపాలని పోలీస్ ఆదికారులకు దరఖాస్తు పత్రం సమర్పించారు,,ఈకార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యంఆర్పిఎస్ నాయకులు,బీఎస్పీ నాయకులు,డీఎస్పీ ,నాయకులు, టీఆర్పీ ,నాయకులు అందగా నిలిచి పోరాటం కొనసాగించారు..


గ్రామ సర్పంచ్ ను వివరణ కోరగా....

ఆగిర్యాల గ్రామ సర్పంచ్ ఏ శేకర్. రెడ్డినీ మీడియా వివరణ కోరగా గత కొంత కాలం నుండి పంచాయతీ భవనము స్థలం పరిశీలన చేశాం కానీ ఎక్కడ కూడా సరిపడ స్థలము దొరక నందున అక్కడే నూతన పంచాయతీ నీ గ్రామ పంచాయతీ సభ్యుల తీర్మానం మేరకు అన్నిశాఖల అధికారుల అనుమతితో నూతన పంచాయతీ భవనం నిర్మిస్తున్నామని అభివృద్ధిని చూసి గిట్టని వాళ్లు కొందరు చేస్తున్నారని అని ఆయన మీడియాతో తెలిపారు..

నిషేధిత ప్లాస్టిక్ వినియోగంపై జరిమానాలు

దీప్తిశ్రీనగర్ రోడ్డులో పారిశుద్ధ్య తనిఖీలు నిర్వహించిన అధికారులు





సైబరాబాద్, నవంబర్ 05 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని మియాపూర్ సర్కిల్-48, దీప్తిశ్రీనగర్ వార్డులో గురువారం పారిశుద్ధ్య తనిఖీలు నిర్వహించారు. దీప్తిశ్రీనగర్ రోడ్డులో చేపట్టిన ఈ తనిఖీల సందర్భంగా నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వినియోగిస్తున్న వ్యాపారులను గుర్తించి జరిమానాలు విధించారు. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతలో భాగంగా నిషేధిత ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టేందుకు అధికారులు తనిఖీలు చేపట్టారు. వ్యాపారులు నిషేధిత ప్లాస్టిక్‌ను వినియోగించకుండా నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ తనిఖీలు మియాపూర్ సర్కిల్-48 డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

పోరాటాల పురిటిగడ్డ నల్గొండలో జరిగే ఏఐకేఎస్ 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి.

15న భారీ ప్రదర్శన, అనంతరం బహిరంగ సభ.

ఆహ్వాన సంఘం అధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ : పోరాటాల పురిటిగడ్డ నల్గొండ జిల్లా కేంద్రంలో నవంబర్ 15 నుంచి 18 వరకు నిర్వహించనున్న అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) 36వ జాతీయ మహాసభల. సందర్భంగా 15న లక్షమంది రైతుల తో యస్ జి కాలేజి గ్రౌండ్ లో జరుగు బహిరంగ సభ ను జయప్రదం చేయాలని రైతు సంఘం జాతీయ నాయకులు ఆహ్వాన సంఘం అధ్యక్షుడు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు.గురువారం దొడ్డి కొమురయ్య భవన్లో జరిగిన మహాసభల సన్నాహక సమావేశం జరిగింది ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 1.58 కోట్లకు పైగా సభ్యత్వంతో అఖిల భారత కిసాన్ సభ ప్రపంచంలోనే అతిపెద్ద రైతాంగ ఉద్యమ సంస్థగా కొనసాగుతోందన్నారు. సామ్రాజ్యవాదం, భూస్వామ్యానికి వ్యతిరేకంగా సాగిన చారిత్రాత్మక పోరాటాల వారసత్వాన్ని కొనసాగిస్తూ రైతాంగ హక్కుల కోసం నిరంతరం పోరాడుతోందని తెలిపారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, తెభాగా, వర్లీ ఆదివాసీ, పున్నప్ర-వయలార్, సుర్మా లోయ రైతాంగ పోరాటాల స్ఫూర్తితో నయా ఉదారవాద ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలను నిర్మిస్తోందన్నారు. ఆ చారిత్రాత్మక పోరాటాల స్ఫూర్తితో దేశవ్యాప్తంగా రైతులను సంఘటితం చేసి వారి సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత కిసాన్ సభ నిరంతరం కృషి చేస్తోందని వివరించారు.దేశానికి అన్నం పెట్టే రైతాంగం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే శ్రమజీవులు నేడు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా అమలవుతున్న ఆర్థిక విధానాలు, అసమాన మార్కెట్ వ్యవస్థ, బలహీనమైన సామాజిక భద్రత, ప్రకృతి వైపరీత్యాలు వ్యవసాయ సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేస్తున్నాయని విమర్శించారు. 2014లో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని



ఇచ్చిన హామీని నెరవేర్చలేదని, వ్యవసాయ సంక్షోభానికి శాశ్వత పరిష్కారం చూపడంలో విఫలమైందని పేర్కొన్నారు. పెట్టుబడి ఖర్చులు రోజురోజుకూ పెరుగుతున్నా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించడం లేదని, దీంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు సమగ్ర విధానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు, కౌలురైతులు, వ్యవసాయ కార్మికులు, గిరిజనులు, మహిళా రైతులు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.మతం, కులం పేరుతో ప్రజలను విభజించే శక్తులకు బదులుగా జీవనోపాధి, భూమి, ఉపాధి, ఆహార భద్రత వంటి మౌలిక సమస్యలపై ప్రజలు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. రైతులకు గిట్టుబాటు ధర, వ్యవసాయ కార్మికులకు కనీస వేతనం, గ్రామీణ పేదలకు ఉపాధి, భూమిలేని నిరుపేదలకు భూమి, సామాజిక భద్రత కల్పించడం ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యత అని స్పష్టం చేశారు.నవంబర్ 15 నుంచి 18 వరకు జరిగే 36వ అఖిల భారత జాతీయ మహాసభలకు దేశం నలుమూలల నుంచి 950 మందికి పైగా ప్రతినిధులు, పరిశీలకులు, నాయకులు హాజరుకానున్నారని తెలిపారు. నవంబర్ 15న నల్గొండలో లక్ష మంది రైతులతో భారీ ప్రదర్శన నిర్వహించి, అనంతరం ఎన్జీ కాలేజీ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభ జరగనుందని పేర్కొన్నారు. నవంబర్ 14న నిర్వహించే రైతు ఎగ్జిబిషన్‌లో వ్యవసాయ రంగానికి సంబంధించిన చారిత్రక పోరాటాలు, రైతాంగ ఉద్యమాలు, వ్యవసాయ పరిస్థితులను ప్రతిబింబించే అంశాలను ప్రదర్శించనున్నట్లు తెలిపారు.ఈ మహాసభలు రైతాంగ సమస్యలు, వ్యవసాయ రంగ భవిష్యత్తు, రైతుల హక్కుల పరిరక్షణకు సంబంధించిన అంశాలపై దేశవ్యాప్త చర్చకు కీలక వేదికగా నిలవనున్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి కార్యదర్శి వీరపల్లి వెంకటేశ్వర్లు మహిళా కన్వీనర్ కందాల ప్రమీల వివిధ ప్రజాసంఘాల నాయకులు నారి ఐలయ్య దబ్బి కార్ మల్లేష్ సయ్యద్ హశం, పాలడుగు ప్రభావతి, ఎండి సలీం,దండెంపల్లి సత్తయ్య కంబాలపల్లి ఆనంద్, అవిశెట్టి శంకరయ్య బొజ్జ చిన్న వెంకులు చింతపల్లి బయన్న రాసకొండ వెంకట్ గౌడ్, కొండ అనురాధ రవి నాయక్, మల్లయ్య రెమిడాల పరుశరాములు ఉడుగుండ్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

డిసెంబరు 15 నుంచి సమ్మెకు ఆశ వర్కర్ల సమ్మె.

కలెక్టర్ డిఎండహెచ్వో లకు సమ్మె నోటీస్.

సిఐటియు బిఆర్టియు సంఘాల పిలుపు.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : ఆశా కార్యకర్తలకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరుతూ డిసెంబర్ 15 నుండి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం.డి. సలీమ్. బీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు శిలువేరు ప్రభాకర్ లు తెలిపారు.గురువారం సిఐటియు బిఆర్టియు సంఘాల ఆశా వర్కర్స్ యూనియన్ల ఆధ్వర్యంలో డిసెంబర్ 15 నుండి నిరవధిక సమ్మె చేస్తున్నామని జిల్లా జాయింట్ కలెక్టర్ కు మరియు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ అధికారులకు సమ్మె నోటీసులు అందజేశారు.ఈ సందర్భంగా సలీం, ప్రభాకర్ లో మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నిరంతరం కష్టపడుతున్నారని వారు అన్నారు. తక్కువ పారితోషికంతో అనేక రకాల పనులు చేయిస్తూ ఆశా కార్యకర్తల శ్రమను ప్రభుత్వం గుర్తించడం లేదని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరిస్తామని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు



చేస్తామని ప్రకటించిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి ఇంతకాలమైనా హామీలను అమలు చేయకుండా కాలయాపన చేయడం సరైంది కాదన్నారు.ఆశా కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు.ఆశా కార్యకర్తలకు నెలకు రూ.18,000 ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించి, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని. రూ.50 లక్షల ఇన్సూరెన్స్, రూ.50,000 మట్టి ఖర్చులు ప్రసూతి భత్యం అందించాలి. రిటైర్మెంట్ బెనిఫిట్ కింద రూ.5 లక్షలు చెల్లించాలి. పదవీ విరమణ అనంతరం ఐదు లక్షలు బెనిఫిట్ పెన్షన్ సౌకర్యం కల్పిం చాలి.ప్రతి ఆదివారం, పండుగలకు సెలవులు, సంవత్సరానికి 20 రోజుల క్యాజువల్ సెలవులు, ఆరు నెలల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో-ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ (సీఐటీయూ) లకపాక , సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దండంపల్లి సత్యయ్య,సహాయ కార్యదర్శులు అవుట రవీందర్, పెంజర్ల సైదులు. -- ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఉమామహేశ్వరి ,కార్యదర్శి టి. -వెంకటమ్మ -- బి ఆర్ టి యు ఉపాధ్యక్షురాలు సింగం రేణుక, సిఐటియు నాయకులు,అద్దంకి నరసింహ, నీలం జ్యోతి సైదమ్మ వీరభద్రమ్మ ప్రేమలత అనురాధ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

భూ రీసర్వేతో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం

అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి

రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్): భూ సరిహద్దు వివాదాలను పరిష్కరించడం, భూ యజమానుల హక్కులను స్పష్టంగా నిర్ధారించడం భూ సర్వే ప్రధాన లక్ష్యమని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కే. చంద్రా రెడ్డి అన్నారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా మంచాల్ మండలం మనోరాబాద్ గ్రామంలో గురువారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి అధ్యక్షతన భూ రీసర్వే గ్రామసభ, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూ రికార్డులను ఆధునికీకరించడం, భూముల కొలతల్లో ఖచ్చితత్వాన్ని పెంపొందించడం, భూ సరిహద్దు వివాదాలను పరిష్కరించడం, భూ యజమానుల హక్కులను స్పష్టంగా నిర్ధారించడం భూ రీసర్వే ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఆధునిక డి జీ పి ఎస్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి భూములను అత్యంత ఖచ్చితత్వంతో సర్వే చేసి, డిజిటల్ భూ రికార్డులను రూపొందించడం జరుగుతుందని వివరించారు. రీసర్వే ద్వారా భూముల సరిహద్దులను స్పష్టంగా గుర్తించడం వల్ల రైతుల మధ్య భూ వివాదాలు తగ్గుతాయని, భూముల విస్తీర్ణాన్ని కచ్చితంగా నిర్ధారించడంతో పాటు పాత భూ రికార్డులను డిజిటలైజ్ చేసి ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావచ్చని పేర్కొన్నారు.అలాగే భూ యాజమాన్య హక్కుల స్పష్టత, ప్రభుత్వ మరియు ప్రైవేటు భూముల ఆక్రమణల గుర్తింపు, భూముల సబ్‌డివిజన్ వివరాల నమోదు వంటి ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. ఖచ్చితమైన భూ రికార్డులు అందుబాటులో ఉండటం వల్ల రైతులు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందడంతో పాటు బ్యాంకు రుణాలు పొందేందుకు సైతం సౌలభ్యం కలుగుతుందని వివరించారు.






రీసర్వే పూర్తయిన అనంతరం నిబంధనల ప్రకారం కొత్త భూ రికార్డులు, పట్టా వివరాలను డిజిటల్ విధానంలో పొందుపరచడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా అధికారులు మనోరాబాద్ గ్రామ భూ వివరాలను గ్రామసభలో వెల్లడించారు. గ్రామ మొత్తం భౌగోళిక విస్తీర్ణం 288 ఎకరాల 07 గుంటలు కాగా, మొత్తం 48 సర్వే నంబర్లు ఉన్నాయి. ఇందులో పట్టా భూమి 267 ఎకరాల 16 గుంటలు, ప్రభుత్వ భూమి 18 ఎకరాల 35 గుంటలుగా వివరించారు. ప్రభుత్వ భూముల్లో ఎండోమెంట్ భూమి 3 ఎకరాలు, ప్రభుత్వ భూమి 10 ఎకరాల 05 గుంటలు, లావణ్య పట్టా భూమి 5 ఎకరాల 30 గుంటలుగా గుర్తించినట్లు తెలిపారు. అదేవిధంగా రీసర్వే చేయవలసిన సబ్‌డివిజన్ నంబర్లు 388 ఉన్నట్లు వెల్లడించారు.భూ రీసర్వే ప్రక్రియలో రైతులందరూ చురుకుగా భాగస్వాములై అధికారులకు సహకరించాలని అదనపు కలెక్టర్ సూచించారు. రైతులు తమ భూములకు సంబంధించిన పాత రికార్డులు, పట్టాదారు పాస్‌బుక్‌లు, ఇతర సంబంధిత పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని, సర్వే సమయంలో తమ భూముల సరిహద్దులు, విస్తీర్ణం, ఇతర వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించుకోవాలని కోరారు. పారదర్శకమైన, ఖచ్చితమైన డిజిటల్ భూ రికార్డుల వ్యవస్థ ఏర్పాటుకు భూ రీసర్వే ఎంతో దోహదపడుతుందని, దీనివల్ల భూ యజమానులకు దీర్ఘకాలిక ప్రయోజనాలు కలుగుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏడి ఎస్ ఎల్ అతీ ఎం. రాంరెడ్డి , ఇబ్రహీంపట్నం ఆర్ డి ఓ శ్రీనివాస్ రెడ్డి, మంచాల్ తహసీల్దార్ వి .ప్రసాద్ రావు, ఇబ్రహీంపట్నం డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే డి.శ్రీనివాస్, మండల సర్వేయర్ ఎస్ వి . ధనశ్రీ, మంచాల్ మండల లైసెన్స్ సర్వేయర్లు, గ్రామ పాలన అధికారి ఎఅ . జంగయ్య, సర్పంచ్ ఏ . సంజీవ రెడ్డి, మంచాల్ మండల సిబ్బంది, గ్రామ రైతులు హాజరయ్యారు.

క్యూర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ తొలి సమావేశం.. అభివృద్ధిపై కీలక చర్చలు

ప్రభుత్వ శాఖలు, సంస్థల మధ్య సమన్వయంతో క్యూర్ ప్రాంత అభివృద్ధికి కార్యాచరణ




సైబరాబాద్, నవంబర్ 05 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (హెచ్ జిసిఎల్) కార్యాలయంలో క్యూర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ తొలి సమావేశం నిర్వహించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ (ఎంఏ అండ్ యుడి) స్పెషల్ చీఫ్ సెక్రటరీ సర్ఫరాజ్ అహ్మద్, అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్ హాజరయ్యారు. ఈ సమావేశంలో క్యూర్ చట్టం (క్యూర్ యాక్ట్) అమలు, క్యూర్ పరిధిలోని ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థలు, ఏజెన్సీల మధ్య సమన్వయం తదితర కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. క్యూర్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి వివిధ శాఖల మధ్య పరస్పర సహకారం అవసరమని సమావేశంలో ప్రాధాన్యత ఇచ్చారు. అలాగే ఆయా ప్రభుత్వ శాఖల పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, వాటి అమలులో ఎదురయ్యే సమస్యలు, పరిపాలనాపరమైన అంశాలపై కూడా చర్చించినట్లు తెలిపారు. ప్రాంతీయ అభివృద్ధికి సంబంధించి వివిధ శాఖలు, ప్రభుత్వ సంస్థలు, సంబంధిత ఏజెన్సీల ప్రతినిధులు తమ అభిప్రాయాలను సమావేశంలో వెల్లడించారు. క్యూర్ చట్టం అమలులో భాగంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయడం, అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళిక, అమలుపై దృష్టి సారించడం వంటి అంశాలు ఈ సమావేశంలో ప్రధానంగా చర్చకు వచ్చాయి. క్యూర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ తొలి సమావేశం ద్వారా భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి సమన్వయ దిశగా కీలక అడుగు పడింది.


స్మృతులకు నివాళి..

బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ నేతల పరామర్శ

బోడ మోహన్ కృష్ణ వర్ధంతి కార్యక్రమం..

మండేపూడి రాణి కుటుంబానికి నాయకుల సానుభూతి





సింగరేణి, నవంబర్ 5 (లోకల్ గైడ్ న్యూస్): సింగరేణి మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ స్వర్గీయ బోడ మోహన్ కృష్ణ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం ఆయన కుమార్తె బోడ కృష్ణవేణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. గ్రామ సర్పంచ్‌గా ఆయన అందించిన సేవలను, ప్రజలతో ఆయనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అదేవిధంగా కామేపల్లి మండలం ఉట్కూరు గ్రామంలో సింగరేణి మాజీ సర్పంచ్ మండేపూడి రాణి మాతృమూర్తి దశదిన కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు హాజరయ్యారు. ఆమె చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కష్టసుఖాల్లో కుటుంబాలకు అండగా ఉంటామని నాయకులు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ ఉన్నం వీరేందర్, మాజీ ఎంపీటీసీ రావూరి శ్రీనివాసరావు, పార్టీ సీనియర్ నాయకులు డొంకెన రవీందర్, గడ్డం వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ జడల వసంత కుమారుడు జడల కళ్యాణ్ యాదవ్, గంగారబోయిన మురళి తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకపుల్ల రెండ్డి

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు వెంటనే చేసుకోవాలి

-దీ నేషనల్ అంబేద్కర్ సేన రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఇంచార్జి పంబాల రాజు.



రాజేంద్రనగర్, (లోకల్ గైడ్): రంగారెడ్డి -- హైదరాబాద్ -- మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు గడువు ముగియనున్న నేపథ్యంలో ప్రతి ఒక్క పట్టభద్రుడు వెంటనే మీ అమూల్యమైన ఓటును నమోదు చేసుకోవాలని ది నేషనల్ అంబేద్కర్ సేన రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి ఇన్చార్జి పంంబాల కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు మన హక్కు... మన గొంతుక... మన భవిష్యత్తుకు పునాది అని అన్నారు. అందుకోసం ప్రతి ఒక్క పట్టభద్రుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఓటరు నమోదులో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మీ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, తోటి పట్టభద్రులకు కూడా ఈ విషయాన్ని తెలియలని కోరారు.

కాంగ్రెస్‌కు షాక్.. బీఆర్ఎస్‌లో చేరిన మియాపూర్ నాయకుడు దామోదర్ రెడ్డి

కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్న దామోదర్ రెడ్డి

కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, రవి యాదవ్





హైదరాబాద్, నవంబర్ 05 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మియాపూర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ బలమైన నాయకుడు దామోదర్ రెడ్డి బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో ఆయన పార్టీ కండువా కప్పుకొని గులాబీ గూటికి చేరారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచన మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పాల్గొని దామోదర్ రెడ్డికి స్వాగతం పలికారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మరబోయిన రవి యాదవ్, శ్రీకాంత్ యాదవ్, సీనియర్ నాయకుడు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీలో కీలకంగా వ్యవహరించిన దామోదర్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడం శేరిలింగంపల్లి నియోజకవర్గ రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. మియాపూర్ ప్రాంతంలో మంచి పరిచయాలు, అనుచరగణం ఉన్న నాయకుడు బీఆర్ఎస్‌లో చేరడంతో పార్టీకి మరింత బలం చేకూరుతుందని స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రాబోయే రోజుల్లో మియాపూర్‌తో పాటు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేస్తామని నాయకులు పేర్కొన్నారు. ఈ చేరికతో స్థానిక రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు అవకాశం ఏర్పడిందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

ఘనంగా బీఎస్‌డీ డీఏవీ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

రవీంద్రభారతిలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు.. అలరించిన చిన్నారుల ప్రతిభ

ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు అవార్డుల ప్రదానం



కుత్బుల్లాపూర్ నవంబర్ 05 (లోకల్ గైడ్ ప్రతినిధి) : బంజారాహిల్స్‌లోని బీఎస్‌డీ డీఏవీ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు రవీంద్రభారతిలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సంగీత, కళా ప్రదర్శనలు సభికులను ఆనందపరిచాయి. తమ ప్రతిభాపాటవాలతో విద్యార్థులు అందరినీ అలరించారు. ఈ వేడుకలకు పద్మశ్రీ అవార్డు గ్రహీత, డీఏవీ కాలేజ్ మేనేజింగ్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ పూనమ్ సూరి ముఖ్య ప్రముఖ అతిథిగా హాజరయ్యారు. డీఏవీ సిఎంసీ డైరెక్టర్ శ్రీ వి.కె. చోప్రా, డీఏవీ సిఎంసీ ఉపాధ్యక్షుడు, పాఠశాల చైర్మన్, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి శ్రీ అనిల్ కుమార్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ ఏడాది వార్షికోత్సవాన్ని 'సామరస్యం -- మన స్థలం యొక్క లయ' అనే ఇతివృత్తంతో నిర్వహించారు. విద్యార్థుల్లో ఐక్యత, సృజనాత్మకత, కళాత్మక నైపుణ్యాలు, సామాజిక సామరస్య భావనలను పెంపొందించేలా కార్యక్రమాలను రూపొందించారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను ఈ సందర్భంగా గుర్తించి అతిథుల చేతుల మీదుగా అవార్డులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. విద్యార్థుల ప్రతిభను అభినందించిన అతిథులు విద్యతో పాటు కళలు, సంస్కృతి, క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వేడుకలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమక్షంలో ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి.

సంగారెడ్డి పట్టణం లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన నిర్మలా జగ్గారెడ్డి

13వ వార్డులో రూ.10 లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

34వ వార్డులో మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులతో సీసీ డ్రైన్ పనులకు శ్రీకారం




లోకల్ గైడ్/ సంగారెడ్డి : సంగారెడ్డి పట్టణంలోని 13, 34వ వార్డుల్లో చేపట్టనున్న డ్రైనేజీ అభివృద్ధి పనులను టీజీఐఐసీ మాజీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ప్రారంభించారు. పట్టణంలోని 13వ వార్డులో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆమె శ్రీకారం చుట్టారు. అదేవిధంగా 34వ వార్డులో మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులతో చేపట్టనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత సంతోష్, వైస్ చైర్మన్ షఫీ, కౌన్సిలర్లు వీణా కిరణ్, అన్వర్, మహేష్, శ్రీకాంత్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు మహేందర్ రెడ్డి, శ్రీధర్, రాజశేఖర్ రెడ్డి, అడ్డూ, మున్నా, రాజు తదితరులు పాల్గొన్నారు.

రైతు పక్షాన పోరాటమే లక్ష్యం..

సింగరేణి కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా అజ్మీర బిచ్చ నాయక్!

రైతుల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలి



సింగరేణి, నవంబర్ 5 (లోకల్ గైడ్ న్యూస్): సింగరేణి మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా అజ్మీర బిచ్చ నాయక్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మేకల మల్లేష్ యాదవ్ చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా కిసాన్ మోర్చా పనిచేయాలని నాయకులు సూచించారు. రైతులకు ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వ రైతు సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో రైతులకు చేరవేయడంలో మరుకైన పాత్ర పోషించాలని పేర్కొన్నారు. రైతులకు ఏ కష్టం వచ్చినా అండగా నిలుస్తూ, వారి అభ్యున్నతికి సేవాభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు నరుకూరి వెంకటేశ్వర్లు, మండల నాయకులు నారాయణ, జిల్లా నాయకురాలు సుజాత తదితరులు పాల్గొని నూతన అధ్యక్షుడు అజ్మీర బిచ్చ నాయక్‌కు అభినందనలు తెలిపారు.

నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్

ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి.

జిల్లా కలెక్టర్ ప్రియాంక.



నారాయణపేట నవంబర్ 5: నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు వద్ద నిర్మిస్తున్న నూతన సమీకృ త జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ప్రియాంక గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సంద ర్భంగా కలెక్టరేట్ భవన సముదాయంలోని వివిధ విభాగాలు, ఛాంబర్లు, సమావేశ మందిరాలు, ఇతర మౌలిక సదుపాయా ల పనులను నిశితంగా తనిఖీ చేసి, నిర్మాణ పనుల ప్రస్తుత పురోగతిపై సంబం ధిత అధికారులను వివరా లు అడిగి తెలుసుకున్నా రు.నూతన కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్, వీడియో కాన్ఫరెన్స్ హాల్, సమావేశ మందిరం తది తర విభాగాల్లో కొనసాగు తున్న ఫర్నిచర్ ఏర్పాటు పనులను కలెక్టర్ ప్రత్యేకం గా పరిశీలించారు. ఆయా గదుల్లో ఏర్పాటు చేస్తున్న ఫర్నిచర్ నాణ్యత, అమరి క, ఇంటీరియర్ డిజైన్ పనులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకు న్నారు. ఛాంబర్లు ఆహ్లాదక రంగా, ఆకర్షణీయంగా ఉండేలా అవసరమైన మార్పులు, చేర్పులు చేప ట్టాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఫర్నిచర్ పనులను ఎట్టి పరిస్థితుల్లో నూ జాప్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయా లని ఆర్‌అండ్‌బీ అధికారు లను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేస్తున్న సౌండ్ సిస్టమ్, ఫర్నిచర్ పనులను పరిశీలిస్తూ, సమావేశాలు, ఉన్నతాధికారులతో నిర్వ హించే వీడియో కాన్ఫరెన్స్ లకు ఎలాంటి అంతరాయం కలగకుండా సౌండ్ సిస్టమ్ స్పష్టమైన శబ్ద నాణ్యతతో పనిచేసేలా చూడాలని సూచించారు. ఆధునిక సాంకేతిక సదుపాయాలు సమర్థవంతంగా వినియో గించుకునే విధంగా అన్ని ఏర్పాట్లు ఉండాలని స్పష్టం చేశారు.అనంతరం కలెక్టరే ట్ ఆవరణలో ఏర్పాటు చేస్తున్న వాహనాల పార్కిం గ్ స్థలాన్ని పరిశీలించారు. కార్యాలయానికి వచ్చే అధికారులు, ఉద్యోగులు, వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని సూచించారు. పార్కింగ్ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయా లని ఆర్‌అండ్‌బీ ఎస్ఈ వెంకట రమణయ్యను ఆదేశించారు.కలెక్టరేట్ భవన సముదాయంలో మిగిలి ఉన్న చిన్నచిన్న పనులను సైతం నిర్లక్ష్యం చేయకుండా గుర్తించి పూర్తి చేయాలని, అన్ని విభాగా ల్లో విద్యుత్, ఫర్నిచర్, ఇతర మౌలిక సదుపాయా లను సిద్ధం చేయాలని కలె క్టర్ సూచించారు. సంబం ధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ పనుల పురోగ తిని నిరంతరం పర్యవేక్షిం చాలని ఆదేశించారు. పది రోజుల్లోగా చివరి దశ పనులన్నింటినీ పూర్తి చేసి నూతన కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభోత్సవానికి పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పనుల నాణ్యత విషయం లో ఎలాంటి రాజీ ఉండకూ డదని, నిర్దేశించిన గడువు లోగా పనులన్నీ పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు వచ్చేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవ హరించాలని ఆమె పేర్కొ న్నారు.ఈ పరిశీలనలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డీఆర్డీఓ వెంకట్ రాములు, కలెక్టరేట్ ఏవో అనిల్ కుమార్, సీపీఓ ఖాజా వాహన్, ఆర్‌అండ్‌బీ డీఈఈ రాములు, తహసీ ల్దార్ అమరేంద్ర కృష్ణ, ఏఈ లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలు లో కాంగ్రెస్ విఫలం

తెలంగాణ రక్షణ సేన




నారాయణపేట నవంబర్ 5: ఇచ్చిన హామీల అమలు లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందనీ నారాయణపేట జిల్లా టి అర్ ఎస్ జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్, మక్తల్ నియోజకవర్గ ఇంచార్జి సి ఎచ్ డి కే. వెంకటన్న విమర్శించారు.గురువారం నారాయణపేట పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్నా ఎన్నికల సమయంలో ప్రజ లకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తి గా విఫలమైందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించి న ఆరు గ్యారంటీలను నేటి కీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు.కళ్యాణలక్ష్మి పథ కం ద్వారా తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి అమ లు చేయడం లేదని, అత్తా కోడళ్లకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, సామాజిక భద్రత పెన్షన్ల పెంపు, 24 గంటల నాణ్యమైన విద్యు త్ సరఫరా, నిరుద్యోగ భృతి,విద్యార్థినులకు స్కూటీలు, అంబేద్కర్ దళిత బంధు వంటి హామీ లను ఇప్పటికీ నెరవేర్చలే దని విమర్శించారు. అదేవిధంగాపాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందిస్తామని చెప్పి నేటికీ రైతులకు నీరు అందించలేక పోయారని అన్నారు. జిల్లా కేంద్రంలో పూర్తిస్థాయి ప్రభు త్వ ఆసుపత్రి లేదని, ప్రజల కు అవసరమైన వైద్య సదు పాయాలు అందుబాటులో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాలయం సహా అనేక ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాలు లేకపోవ డం దురదృష్టకరమని, పేరు కే జిల్లా కేంద్రంగా ఉందని, కానీ అందుకు తగిన మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని అన్నా రు.మక్తల్ నియోజకవర్గ ఇంచార్జి వెంకటన్న మాట్లా డుతూ మక్తల్ నియోజక వర్గంలో అనేక సమస్యలు పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉన్నాయని, ముఖ్యంగామక్తల్--నారాయణపేట రహదారి నిర్మా ణ పనులు మూడు సంవ త్సరాలుగా పూర్తికాకపో వడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. వెంటనే రహదారి పనులు పూర్తి చేసి ప్రజలకు మెరుగై న రవాణా సౌకర్యం కల్పిం చాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను తక్షణమే అమ లు చేయాలని, నారాయణ పేట జిల్లా అభివృద్ధికి అవ సరమైన నిధులు కేటాయిం చి పెండింగ్ సమస్య లను పరిష్కరించాలని ప్రభుత్వా న్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలోతెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులు వై. శ్రీనివాసులు,నారాయణ పేట్ మండల నాయకులు బండగొండ సందుల రాజు నర్సాపూర్, కె. అశోక్ కుమార్, టి. మహిపాల్, ఈ. కురుమయ్య గౌడ్, సి. చిన్న లాలప్ప, కె. నారాయ ణ, నర్సప్ప తదితరులు పాల్గొన్నారు.

అమ్మాయిలను వేధిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు: షీ టీమ్ పోలీసులు



నారాయణపేట నవంబర్ 5: అమ్మాయిలు,మహిళలను వేధిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా మని షీ టీం పోలీసులు తెలిపారు.జిల్లా ఎస్పీ డాక్టర్ జి. వినీత్ ఆదేశాల మేరకు గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని గర్ల్స్ హైస్కూల్‌లో జిల్లా షీ టీమ్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థినులకు వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్, బాల్యవి వాహాల వల్ల కలిగే అనర్థా లు, అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తత, సెల్‌ఫోన్ అధి క వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, రోడ్డు భద్రతా నియమాలు, సైబర్ నేరాలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భం గా షీ టీమ్ పోలీసులు కవిత, జ్యోతి లు మాట్లాడు తూ అమ్మాయిల పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవ ర్తించినా, అసభ్యకరంగా మాట్లాడినా, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్‌కు పాల్పడినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు.అలాగే అమ్మాయిల తో పరిచయం పెంచుకొని ఫొటోలు తీసి మోసం చేయ డం, గతంలో తీసుకున్న ఫొటోలను మార్ఫింగ్ చేసి ఇతరులకు పంపిస్తామని బెదిరించడం, సోషల్ మీడియాలో షేర్ చేస్తామని బ్లాక్‌మెయిల్ చేయడం, వెంటపడటం, వేధించడం వంటి చర్యలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరి స్తామని తెలిపారు. ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు గురిచేస్తే భయపడకుండా వెంటనే షీ టీమ్ హెల్ప్‌లైన్ నంబర్ 8712670298 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లు, వ్యక్తిగత వివరాలను పూర్తిగా గోప్యం గా ఉంచుతామని భరోసా ఇచ్చారు.అదేవిధంగా సైబ ర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ఆన్‌లైన్ మోసాలకు గురై దబ్బులు కోల్పోయినట్ల యితే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 కు కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరగాళ్ల మోసపూ రిత ఫోన్ కాల్స్, లింకులు, ఓటీపీలు, వ్యక్తిగత బ్యాం కింగ్ వివరాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, తమతో పాటు ఇరుగుపొ రుగు వారికి కూడా సైబర్ నేరాలపై అవగాహన కల్పిం చాలని కోరారు. విద్యార్థినులు తమకు ఎదురయ్యే సమస్యలను తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు లేదా పోలీసుల దృష్టికి ధైర్యంగా తీసుకురా వాలని, మహిళలు, బాలి కల భద్రతకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థి నులు, షీ టీమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మైనార్టీ గురుకుల పాఠశాల ను పరిశీలించిన ఏ బి వి పి నాయకులు



నారాయణపేట నవంబర్ 5: అఖిల భారతీయ విద్యా ర్థి పరిషత్ నారాయ ణపేట శాఖ ఆధ్వర్యంలో గురువా రం మైనార్టీ గురుకుల పాఠశాలను ఏబీవీపీ నారా యణపేట జిల్లా కన్వీనర్ సతీష్,నాయకులు పరిశీ లించారు. అక్కడ విద్యా ర్థులతోవారు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను తెలుసుకుంటూ విద్యార్థు లు ఏ విధంగా ఉపాధ్యా యులతో మెలగాలి, స్నేహితులతో ఎలా కలిసి మెలిసి ఉండాలి. కులమత వివేక్షిత లేకుండా అందరూ కూడా సోదర భావంతో మెలగాలి. దేశ అభివృద్ధి దిశ వైపు మనమందరం కూడా నడవాలి.. దేశ ఔన్నత్యాన్ని, దేశ ఐక్య తను, స్వదేశీ భావజాలం కలిగి ఉండాలని కోరారు. దేశ వ్యక్తిత్వం గురించి అలాగే ఏబీవీపీ విద్యార్థుల సమస్యలపై చేస్తున్న పోరా టాల గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. అలాగే అక్కడే మధ్యాహ్న భోజనంలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు నాణ్యతమైన భోజనం మెనూ ప్రకారం భోజనం అందించడం చాలా మంచి అనిపించిం దని ప్రిన్సిపల్ ని అలాగే ఉపాధ్యాయులను అభి నందించారు. ఇలాంటి భోజనాన్ని విద్యను ఆ విద్యార్థులకు అందించి ప్రయోజకులుగా ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాల ని వాళ్లని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివకుమార్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తరుణ్, భరత్, శివ మొదలగు కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు పాఠశాలనే భవిష్యత్తు

కృష్ణా మండల విద్యాధి కారి నిజాముద్దీన్



నారాయణపేట నవంబర్ 5: విద్యార్థుల భవిష్యత్తు పాఠశాలలోనే ముడిపడి ఉందని కృష్ణ మండల వైద్యాధికారి నిజామొద్దిన్ అన్నారు.తెలంగాణ విద్యాశాఖ ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ముడుమాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశ మును ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యా యులు కృష్ణ మండల విద్యాధికారి నిజాముద్దీన్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు ముడుమాల పాఠశాల భరోసని స్తుందని కావున తల్లిదండ్రులు ఇంకా పాఠశాల అభివృద్ధికి సల హాలు సూచనలు ఇవ్వాల ని సూచించారు. తల్లిదం డ్రులు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల పట్ల తీసుకుంటున్న చర్యలపట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ల్లోని విద్యార్థుల చేత వివిధ సబ్జెక్టులలో వారి నైపుణ్యా లను ప్రదర్శించారు. అదేవి ధంగా క్రమం తప్పకుండా పాఠశాలకు100 శాతం హాజరవుతున్న విద్యార్థుల కు సర్టిఫికెట్లను అందజేయ డమే కాకుండా వారి తల్లిదండ్రులను సన్మానిం చారు. అదేవిధంగా విద్యార్థులకు హోలిస్టిక్ కార్డులను అందజేశారు. పాఠశాలలో ఎల్ ని నో కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు అదేవిధంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి మొక్కలను మామిడి కొబ్బరి గంధము వంటి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఏ ఏ పి సి చైర్మన్ నింగమ్మ పాఠ శాల ఉపాధ్యాయ బృందం కుర్మయ్య,జనార్దన్ రెడ్డి శ్రీనివాస్, రమేష్, తిమ్మప్ప విద్యార్థుల తల్లిదండ్రులు బంగారు తిమ్మప్ప, రాజు కృష్ణయ్య, మారెప్ప, లక్ష్మి శ్రీనివాసులు, శ్రీనివాసులు వెంకటమ్మ, నరసమ్మ, ప్రశాంత్ వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో స్ఫూర్తి నింపిన సైకాలజిస్ట్ రాధాకృష్ణారావు



నారాయణపేట నవంబర్ 5: పీఎంశ్రీ జెడ్పీ హై స్కూల్ లో కున్సిలో నిర్వహించిన ఎక్స్‌ర్ట్ టాక్ కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రముఖ సైకాలజి స్ట్, బి.ఎడ్. కళాశాల రిటైర్డ్ లెక్చరర్ రాధాకృష్ణారావు విద్యార్థులకు విలువైన మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు చదువు ప్రాముఖ్యత, పరీక్షల సమయంలో ఒత్తిడిని అధిగమించే మార్గాలు, సమయపాలన, లక్ష్యసా ధన వంటి అంశాలపై చక్కని అవగాహన కల్పిం చారు.ప్రముఖ వ్యక్తుల జీవితాల్లోని ఆసక్తికర సంఘటనలను ఉదాహర ణలుగా వివరిస్తూ విద్యార్థు ల్లో ఆత్మవిశ్వాసాన్ని, పట్టుదలను, సానుకూల ఆలోచనా విధానాన్ని పెంపొందించారు."మన జీవితాలను మార్చే శక్తి చదువుకు మాత్రమే ఉంది. ప్రపంచంలో అత్యంత విలువైన సంపద సమ యం. ఒక్కసారి చేజారిన సమయం తిరిగి రాదు. కాబట్టి ప్రతి క్షణాన్ని సద్వినియోగం చేసుకుం టూ లక్ష్యం వైపు అడుగు లు వేయాలి" అని విద్యార్థులకు ఉద్బోధిం చారు.ఆయన ప్రసంగం విద్యార్థుల్లో కొత్త ఆలోచన లకు, కొత్త ఆశలకు, ఉన్నత లక్ష్యాల సాధనకు స్ఫూర్తిని చ్చింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు శ్రీమతి బి. సంతోషి , ఉపాధ్యాయ బృందం పి. నరేందర్, ఉష, ఖానీం అలీ, సౌమ్య, నర్సిములు, సత్యనారా యణ రెడ్డి, స్వాతి, గీత, ఆరిఫ్, రాధిక, స్మిత, నగేష్, కృష్ణవేణి, తాయప్ప తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాకటపల్లి రాంరెడ్డి

గుడి నిర్మాణ పనులను అడ్డుకోవడం సరికాదు..కాట శ్రీనివాస్ గౌడ్

అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణాన్ని వెంటనే కొనసాగించేలా చర్యలు తీసుకోవాలి



పఠాన్ చేరు, సెప్టెంబర్ 05 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని గడ్డపోతారం గ్రామంలో నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణ పనులను అధికారులు నిలిపివేయడంపై కాంగ్రెస్ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్ గౌడ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఆలయ నిర్మాణ పనులు నిలిచిపోయిన విషయం తెలుసుకున్న ఆయన సంఘటనా స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, స్థానికులు, ఆలయ నిర్వాహకులతో మాట్లాడి సమస్య వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..గ్రామ ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణం చేపడుతుంటే అధికారులు పనులను నిలిపివేయడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. గతంలో గ్రామ పంచాయతీ ఆమోదించిన తీర్మానాలు, ఆలయ నిర్మాణానికి సంబంధించిన అనుమతి పత్రాలు స్పష్టంగా ఉన్నప్పటికీ అధికారులు అనవసరంగా ఇబ్బందులకు గురిచేయడం సరికాదని పేర్కొన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడిన ఆయన ఆలయ నిర్మాణ పనులను నిలిపివేయడానికి గల కారణాలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. నిబంధనలకు అనుగుణంగా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయా లేదా పరిశీలించి, ఎలాంటి అభ్యంతరాలు లేకుంటే వెంటనే పనులను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దేవాలయ నిర్మాణం విషయంలో అధికారుల చర్యల వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతినకూడదని ఆయన అన్నారు. గ్రామ ప్రజల విశ్వాసాలు, అభిప్రాయాలను గౌరవించాలని, సమస్యను సామరస్యపూర్వకంగా పరిష్కరించి అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణం పూర్తయ్యేలా అధికారులు సహకరించాలని కాట శ్రీనివాస్ గౌడ్ కోరారు.

కేవలం 3 గంటల్లో తప్పిపోయిన బాలికను

సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించిన ఇచ్చోడ పోలీసులు

ఫిర్యాదు అందిన వెంటనే రంగంలోకి దిగిన రెండు ప్రత్యేక పోలీసు బృందాలు

ఇచ్చోడ--నిర్మల్ బైపాస్ వద్ద బాలికను గుర్తించి రక్షించిన పోలీసులు

పోలీస్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

ఇచ్చోడ ఎస్‌హెచ్‌ఓ ఇన్స్పెక్టర్ వి. ప్రవీణ్ కుమార్



అదిలాబాదు లోకల్ నవంబర్ 5 : ఇచ్చోడ మండలంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న ఓ బాలిక పలు కారణాలతో గురువారం ఉదయం 7 గంటల సమయంలో పాఠశాల నుంచి బయటకు వెళ్లిపోయింది. పాఠశాల సిబ్బంది బాలిక కోసం పాఠశాల పరిసర ప్రాంతాల్లో వెతికినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో ఉదయం 9:30 గంటలకు ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన ఇచ్చోడ ఎస్‌హెచ్‌ఓ వి. ప్రవీణ్ కుమార్ రెండు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి బాలిక ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసులు వేగంగా తనిఖీలు నిర్వహిస్తూ ఇచ్చోడ--నిర్మల్ బైపాస్ వద్ద ఉన్న ఓ గ్యారేజ్ సమీపంలో తన బంధువుల ఇంటికి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న బాలికను మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో గుర్తించి సురక్షితంగా రక్షించారు. విచారణలో బాలికకు చదువు మీద ఆసక్తి తక్కువగా ఉన్నట్లు అనిపించింది అని తెలిపారు. అనంతరం బాలికను పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. బాలికను కేవలం మూడు గంటల్లోనే సురక్షితంగా గుర్తించి అప్పగించిన పోలీసులకు ఆమె తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బాలికను సురక్షితంగా రక్షించడంలో చురుకుగా వ్యవహరించిన ఇచ్చోడ ఎస్‌హెచ్‌ఓ వి. ప్రవీణ్ కుమార్, ఎస్సై చిన్న గంగన్న, పోలీస్ సిబ్బంది సంజీవ్, గణేష్ తదితరులను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థుల ప్రవర్తనలో మార్పులు గమనించినప్పుడు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న

ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్



ములుగు జిల్లా గోవిందరావుపేట(లోకల్ గైడ్) : గోవిందరావుపేట మండలానికి చెందిన గ్రామాల వారికి ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కొత్త రేషన్ కార్డులను స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ పాల్గొని అర్హులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండే అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తూ రేషన్ కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారని అన్నారు రానున్న రోజుల్లో రేషన్ కార్డులు లేని అర్హులకు ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని అన్నారు ... ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జోగా నాయక్, పాక చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి,ఎమ్మార్వో,గోవిందరావుపేట మండల పార్టీ అధ్యక్షుడు పాలడుగుల వెంకటకృష్ణ,మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మద్దాల నాగమణి,వివిధ గ్రామాల సర్పంచులు,అధికారులు,సీనియర్ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు


దీపావళి సందర్భంగా పేకాటపై ప్రత్యేక నిఘా

పేకాట ఆడినా, ఆడించినా కఠిన చర్యలు తప్పవు

పేకాట స్థావరాలపై ప్రత్యేక బృందాలతో నిఘా

పేకాట నిర్వహణ, ప్రోత్సాహం, సహకారం అందించిన వారిపై చట్టపరమైన చర్యలు

సమాచారం అందించండి.. వివరాలు గోప్యంగా ఉంచుతాం -- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



అదిలాబాద్ లోకల్ గైడ్ నవంబర్ 5 : దీపావళి పండుగ సందర్భంగా జిల్లాలో ఎక్కడైనా పేకాట నిర్వహించినా, ఆడినా, ఆడించినా లేదా పేకాట స్థావరాలను ఏర్పాటు చేసి ఇతరులను ప్రోత్సహించినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ హెచ్చరించారు. పేకాట చట్టవిరుద్ధమైన కార్యకలాపమని, పేకాట నిర్వహణకు ఎలాంటి అవకాశం లేకుండా జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి పటిష్టమైన నిఘా కొనసాగిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు పేకాటపై ప్రత్యేక దృష్టి సారించి, ఎక్కడైనా పేకాట నిర్వహిస్తున్నట్లు సమాచారం అందితే వెంటనే దాడులు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో పేకాట ఆడుతున్నా, ఆడిస్తున్నా లేదా పేకాట స్థావరాలు నిర్వహిస్తున్నట్లు తెలిసినా వెంటనే జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో నిర్వహిస్తున్న మెసేజ్ యువర్ ఎస్పీ వాట్సాప్ నంబర్ 8712659973 కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించి పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ దీపావళి పండుగను ప్రశాంతంగా, సంతోషంగా జరుపుకోవాలని సూచించారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనం కేసులో ముగ్గురికి ఏడాది కఠిన కారాగార శిక్ష

రెండు ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి రాగి తీగలు చోరీ చేసిన నిందితులు

నేరం రుజువు కావడంతో శిక్ష విధించిన ఆదిలాబాద్ కోర్టు

కేసులో సమర్థవంతంగా దర్యాప్తు చేసి సాక్ష్యాధారాలు సమర్పించిన బేల పోలీసులకు ఎస్పీ అభినందనలు

అదిలాబాద్ లోకల్ గైడ్ నవంబర్ 5 : వ్యవసాయ భూములకు విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి, అందులోని విలువైన రాగి తీగలను దొంగిలించిన కేసులో ముగ్గురు నిందితులకు ఆదిలాబాద్ కోర్టు ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించింది.

వివరాలలో..

మహారాష్ట్ర రాష్ట్రం, యవత్మాల్ జిల్లా, వాణి గ్రామానికి చెందిన కినక శంకర్, చిందే స్వప్నిల్, హవల్దార్ ప్రకాష్ అనే ముగ్గురు నిందితులు 2019 ఆగస్టు 1వ తేదీ రాత్రి బేల మండలం పల్లాయి తండా గ్రామ శివారులో వ్యవసాయ భూములకు సంబంధించిన రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను కింద పడదోసి, వాటిలోని విలువైన రాగి తీగలను దొంగిలించారు. ఈ ఘటనపై బేల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పక్కా సాక్ష్యాధారాలను సేకరించి నిందితులపై నేరం రుజువు చేసే విధంగా కోర్టులో ఆధారాలు సమర్పించారు. విచారణలో నేరం రుజువు కావడంతో ఆదిలాబాద్ ×× అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కమ్ జుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ గౌరవనీయ న్యాయమూర్తి చింతల దివ్యవాణి ముగ్గురు నిందితులకు ఒక్కొక్కరికి ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు. ఈ కేసులో ప్రభుత్వం తరఫున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ షాహీన్ సుల్తానా వాదనలు వినిపించారు.

నిందితుల వివరాలు:

1. కినక శంకర్ (25), తండ్రి జోతి రామ్, వాణి గ్రామం, యవత్మాల్ జిల్లా, మహారాష్ట్ర.2. చిందే స్వప్నిల్ (22), తండ్రి విజయ్, వాణి గ్రామం, యవత్మాల్ జిల్లా, మహారాష్ట్ర. 3. హవల్దార్ ప్రకాష్ (20), తండ్రి రామా, వాణి గ్రామం, యవత్మాల్ జిల్లా, మహారాష్ట్ర.పోలీస్ సిబ్బందికి ఎస్పీ అభినందనలు: ఈ కేసులో నిందితులకు శిక్ష పడేలా సమర్థవంతంగా కృషి చేసి, కోర్టులో పక్కా సాక్ష్యాధారాలు సమర్పించిన ప్రస్తుత బేల ఎస్‌హెచ్‌ఓ వై. మధు కృష్ణ, కోర్టు కానిస్టేబుల్ ఎం. నరేష్ కుమార్‌లను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఖూా ప్రత్యేకంగా అభినందించారు. నేరస్థులకు శిక్ష పడేలా పోలీస్ అధికారులు, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు.

మాదకద్రవ్యాల నియంత్రణకు జిల్లావ్యాప్తంగా గంజాయి స్పెషల్ డ్రైవ్

తెల్లవారుజామున 5 గంటల నుండి 90 మంది అనుమానితుల ఇళ్లలో తనిఖీలు

యూరిన్ డ్రగ్ టెస్టుల ద్వారా 57 మంది గంజాయి సేవించినట్లు నిర్ధారణ

గంజాయి, ఇతర మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యం

మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై నిరంతర నిఘా

-- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్





అదిలాబాద్ లోకల్ గైడ్ నవంబర్ 5 : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు బుధవారం తెల్లవారుజామున 5 గంటల నుండి జిల్లా వ్యాప్తంగా పోలీసులు ప్రత్యేక గంజాయి తనిఖీ డ్రైవ్ నిర్వహించారు. ఆదిలాబాద్, ఉట్నూర్ పోలీస్ సబ్ డివిజన్ల పరిధిలో గంజాయి సేవిస్తున్నట్లు అనుమానం ఉన్న వ్యక్తులు, గతంలో మాదకద్రవ్యాల వినియోగం, సరఫరా కార్యకలాపాల్లో పాల్గొన్న వ్యక్తుల ఇళ్లలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా జిల్లావ్యాప్తంగా మొత్తం 90 మందిని తనిఖీ చేయగా, ప్రత్యేక డ్రగ్ టెస్టింగ్ కిట్లు, యూరిన్ టెస్టుల ద్వారా 57 మంది గంజాయి సేవించినట్లు నిర్ధారణ అయింది. జిల్లాలో గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, నిల్వ, విక్రయాలు, వినియోగాన్ని అరికట్టడంతో పాటు మాదకద్రవ్యాల వినియోగదారులను గుర్తించే లక్ష్యంతో ఈ ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు జిల్లాలో గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రత్యేక నిఘా, ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగిస్తామని ఎస్పీ తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే 8712659973 నంబర్‌కు వాట్సాప్ ద్వారా తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. మాదకద్రవ్యాల రహిత జిల్లానే లక్ష్యం.. యువత భవిష్యత్తే మా బాధ్యత.

ఇంటి వెనుక బాత్రూం లో గంజాయి మొక్క పెంపకం

గంజాయి మొక్కను గుర్తించి స్వాధీనం చేసుకున్న బోధ్ పోలీసులు

నిందితుడిపై చీఖూా చట్టం ప్రకారం కేసు నమోదు

బోధ్ ఎస్ఐ వి పురుషోత్తం



అదిలాబాద్ లోకల్ గైడ్ నవంబర్ 5 : బోధ్ మండలం సోనాల గ్రామంలో ఒక వ్యక్తి తన ఇంటి వెనుక ఉన్న బహిరంగ బాత్రూమ్ ప్రదేశంలో గంజాయి మొక్కను పెంచుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు బోధ్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో సోనాల గ్రామానికి చెందిన వ్యక్తి ఇంటి వెనుక పెరట్లో ఒక గంజాయి మొక్కను గుర్తించారు. పరిశీలించి అది గంజాయి మొక్కగా నిర్ధారించారు. మొక్కను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి నిందితుని అరెస్టు చేయడం జరిగింది. నిందితుడు గతంలో గంజాయి సేవించే అలవాటు ఉండటంతో గంజాయి విత్తనాలను సేకరించి, డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో రహస్యంగా మొక్కను పెంచుతున్నట్లు విచారణలో వెల్లడించాడు. ఈ ఘటనపై నిందితుడిపై చీఖూా చట్టం ప్రకారం కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టారు.

నిందితుడి వివరాలు:

చౌహాన్ జైపాల్ సింగ్ (44), ం/శీ నారాయణ్ సింగ్, సోనాల గ్రామం, బోధ్ మండలం.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు 'ఉన్నతి విద్య' దోహదం

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం: కలెక్టర్ రాజర్షి షా



అదిలాబాద్ లోకల్ గైడ్ నవంబర్ 5 : విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి, వారిలో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడంతో పాటు సర్వతోముఖాభివృద్ధికి 'ఉన్నతి విద్య' కార్యక్రమం దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మసూద్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలక్‌మందిర్) పీఎం శ్రీ పాఠశాలలో 'ఉన్నతి విద్య' కార్యక్రమాన్ని కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ఉన్నతికి బాట.. విద్యతో ప్రయాణం -- అభ్యసనం, అభివృద్ధి, విజయం' అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించడం అభినందనీయమన్నారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు పటిష్టమైన విద్యా పునాది కల్పిస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకుని నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం కలెక్టర్ పాఠశాల తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. పాఠ్యాంశాలపై వారి అవగాహనను పరీక్షించడంతో పాటు బోధనా విధానాలు, పాఠశాలలో అందుబాటులో ఉన్న వసతుల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సందేహాలకు సమాధానాలిస్తూ వారిలో ఆత్మవిశ్వాసం నింపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి మాధవి, సెక్టోరల్ అధికారులు లక్ష్మణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, లక్ష్యసాధనకు వ్యక్తిత్వ వికాస శిక్షణ దోహదం

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అదిలాబాద్ లోకల్ గైడ్ నవంబర్ 5 : విద్యార్థులు చిన్నతనం నుంచే స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని, క్రమశిక్షణతో చదువుతూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. పట్టుదల, సానుకూల దృక్పథం అలవర్చుకుంటే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. గురువారం మావల మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో 'ఇన్‌స్పైర్ అండ్ ఇగ్నైట్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థినులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు పడుతున్న కష్టాలు, చేస్తున్న త్యాగాలను ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని, వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. మనసులోని భయాలను వీడి ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తే ఏ రంగంలోనైనా విజయాలు సాధించవచ్చని తెలిపారు. జీవితంలో లక్ష్య నిర్దేశం, మానవతా విలువలు, వేదికపై మాట్లాడే భయాన్ని అధిగమించడం, సానుకూల ఆలోచనా విధానం, జ్ఞాపకశక్తిని పెంపొందించే మెమరీ టెక్నిక్స్ తదితర అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఇలాంటి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకుని తమలోని ప్రతిభను వెలికితీసుకోవాలని సూచించారు. అనంతరం ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా విద్యార్థినుల ఆరోగ్య వివరాలతో రూపొందించిన హెల్త్ ప్రొఫైల్ పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి మాధవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి సాధన, కేజీబీవీ ప్రత్యేకాధికారి సువర్ణ, సెక్టోరల్ అధికారి సరిత, ఇన్‌స్పైర్ అండ్ ఇగ్నైట్ ఫౌండేషన్ డైరెక్టర్లు రంజిత్, రాము, సుధాకర్, వైద్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆపద సమయంలో కాంగ్రెస్ పార్టీ అండ

ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అయ్యోరి యానయ్య



ములుగు జిల్లా మంగపేట (లోకల్ గైడ్) : మంగపేట మండలంలోని లక్ష్మీ నరసాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుర్సం వెంకట్ నర్సయ్య ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అయ్యోరి యానయ్య పార్టీ నాయకులతో కలిసి ఆయన నివాసానికి వెళ్లి దశదినకర్మలకు హాజరై,మృతుని చిత్రపటానికి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు.మృతుని మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ,వారి కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ములుగు మార్కెట్ కమిటీ సభ్యులు కొమురం బాలన్న,నాయకులు కురుసం విష్ణుమూర్తి,కొమరం సారయ్య,కొమరం లక్ష్మీపతి,కారం రాజేష్,చౌవళం అనిల్ కుమార్,ఎడం సంజీవులు,కురుసం శ్రీను,సత్యనారాయణ,మడకం రాజేష్,వీర్ల సత్యనారాయణ,ఆగబోయిన సమ్మయ్య మరియు తదితరులు పాల్గొన్నారు

బాపన్‌పల్లిలో ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



నారాయణపేట నవంబర్ 5: దామరిగిద్ద మండలం : బాపన్‌పల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం గ్రామ సర్పంచ్ గవినోళ్ల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రభుత్వం రైతుల సౌకర్యా ర్థం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ను రైతులు సద్వినియోగం చేసుకోవాలనిసూచించారు. రైతులు దళారులను ఆశ్ర యించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో రైతు లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత సిబ్బంది సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అంజి, మాజీ పీఏసీఎస్ ఉపాధ్య క్షులు బొడ్డు జల్లప్ప, జనార్దన్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆనంద్, ఖాజా మియా, నాగప్ప, శివకు మార్, ఐకేపీ సిబ్బంది నర్సింహ, సీసీ కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

డి ఎల్ ఎస్ ఏ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు శిక్షణ



నారాయణపేట నవంబర్ 5: నారాయణపేటలో ఉపా ధ్యాయులకు సురక్షిత్ బచ్‌పన్ అభియాన్ పై సెన్సిటైజేషన్ శిక్షణ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం "సురక్షిత్ బచ్‌పన్ అభియాన్" - పోక్సో చట్టం, 2012 పై పాన్-ఇండియా పాఠశాల అవగాహన కార్యక్రమంలో భాగంగా, గురువారం జిల్లా కోర్టు కాంప్లెక్స్ లో ఉపాధ్యాయులకు ఒక రోజు సెన్సిటైజేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ సీనియర్ సివిల్ జడ్జి ఎఫ్ ఏ సిసెక్రటరీ వింధ్య నాయక్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల నుండి నామి నేట్ అయిన 198 మంది టీచర్స్-ఇన్-చార్జ్ లు పాల్గొన్నారు.నవంబర్ 9న లీగల్ సర్వీసెస్ డే సంద ర్భంగా సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ మాట్లాడుతూ, లీగల్ సర్వీసెస్ డే యొక్క ప్రాముఖ్యతను, ప్రతి పౌరుడికి ఉచిత న్యాయ సహాయం పొందే హక్కు ఉందని, ప్రజలకు ఉచిత న్యాయ సహాయం ఎవరికి లభిస్తుందన్నారు,డి ఎల్ ఎస్ ఏ లో ఎలా దరఖాస్తు చేసుకోవాలనీ, ఫ్రంట్ ఆఫీస్, లీగల్ ఎయిడ్ క్లినిక్ ల ద్వారా ఎలా సహాయం పొందాలి, లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారం గురించి వివరంగా తెలియ జేశారు. పిల్లల హక్కులు, పిల్లల రక్షణలో ఉపాధ్యా యుల పాత్ర, పోక్సో చట్టం గురించి వివరించారు. అదే విధంగా పిల్లలపై జరిగే లైంగిక వేధింపులను ఎలా గుర్తించాలి, వెంటనే ఎవరికి తెలియజేయాలి, పిల్లలను ఎలా కాపాడాలి అనే నియ మాలపై కూడా న్యాయవా దులు ఉపాధ్యాయులకు క్షుణ్ణంగా శిక్షణ ఇచ్చారు. హైకోర్టు, నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయ మూర్తి బోయ శ్రీనివాసులు ఆదేశాల మేరకు సురక్షిత్ బచ్‌పన్ అభియాన్ - పోక్సో చట్టం 2012 పై పాన్-ఇండియా భాగంగా 16.11.2026 నుండి 31.11.2027 వరకు జిల్లాలోని పాఠశాల అవగాహన కార్యక్రమలు ట్రేనింగ్ చేయబడిన, నామినేట్ అయిన 198 మంది టీచర్స్-ఇన్-చార్జి టీచర్స్ , ప్యానెల్ అడ్వొకేట్స్, పారాలీగల్ వాలంటీర్స్ అవగాహన కార్యక్రమలు నిర్వహిం చాలని ఆదేశించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక అవగాహన పోస్టర్ల ను విడుదలచేశారు. ఈ కార్యక్రమంలో కె. లక్ష్మీపతి గౌడ్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్, గోవింద రాజు, జిల్లా విద్యా శాఖ అధికారి,అశోక్ శ్యామల, చైర్‌పర్సన్, బాలల సంక్షేమ కమిటీ కరిష్మా, జిల్లా బాలల పరిరక్షణ అధికారి నరసింహ, ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్, చైల్డ్ లైన్, ప్రమీల , భరోసా సెంటర్, ఎన్. కవిత, సైకో సోషల్ కౌన్సిలర్, సఖి సెంటర్, రమేష్ సైబర్ క్రైమ్స్ డిపార్ట్మెంట్నా, ప్యానెల్ అడ్వొకేట్స్, పారాలీగల్ వాలంటీర్స్కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల నుండి 198 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకపుల్ల రెండ్డి

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటుతో మార్పుకు నాంది పలకాలి -శీలం తిరుపతి రెడ్డి.




రాజేంద్రనగర్, (లోకల్ గైడ్): పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటుతో మెరుగైన సమాజం నిర్మాణానికి నాంది పలకాలని బి ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం సీనియర్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి కోరారు. గురువారం నియోజకవర్గంలోని గగన్ పహాడ్ లో కార్యకర్తలతో ఇంటింటా తిరుగుతూ ఎమ్మెల్సీ ఓటు నమోదు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మేధావుల మౌనం సమాజానికి నష్టం చేస్తుందన్నారు. రానున్న రంగారెడ్డి -- హైదరాబాద్ -- మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ విలువైన ఓటును అర్హుడైన, సమర్థత గల అభ్యర్థికి తన ఓటును వేసి గెలిపించాలని కోరాడు. పట్టభద్రుల ఓటరు నమోదు గడువు ముగియనున్న నేపథ్యంలో ప్రతి ఒక్క పట్టభద్రుడు వెంటనే మీ అమూల్యమైన ఓటును నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు మన హక్కు ఎంతో విలువైనదన్నారు. మన ఓటు హక్కు మన భవిష్యత్తుకు పునాది అని అన్నారు. అందుకోసం ప్రతి ఒక్క పట్టభద్రుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఓటరు నమోదులో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు ఎర్రోళ్ల యాదయ్య, సతీష్ యాదవ్, విజయ్, ఏ. రవి, రాజు రెడ్డి, హన్మంత్, సాయి కుమార్ లు పాల్గొన్నారు..

పల్లె వెలుగు బస్సు రాదు.ఎక్స్ ప్రెస్ బస్సు ఆపరు



లోకల్ గైడ్ 5నవంబర్ కామారెడ్డి టౌన్ : కామారెడ్డి జిల్లా సదశివ నగర్ మండలం మార్కల్ గ్రామం స్టేజికి దూరంగా ఆర్టీసీ బస్సులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పల్లెటూరు ప్రయాణికులు. ఆర్టీసీ డ్రైవర్లు పల్లె వెలుగు బస్సును గ్రామ స్టేజి దాటి 100 మీటర్ల దూరంలో ఆపుతున్నారు వివిధ గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు కామారెడ్డి జిల్లా సదాశివనగర్ గాంధారి బాన్సువాడ మండలాలలో రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం అమలు చేయడంతో ఆర్టీసీ బస్సులలో మహిళ ప్రయాణికుల సంఖ్య విపరీతంగా పెరిగిన విషయం తెలిసిందే. ఇంతవరకు బాగానే ఉన్నా విద్యార్థులకు మాత్రం కష్టాలు తీవ్రమయ్యాయి. పలు గ్రామాల్లో పల్లె వెలుగు బస్సులు సరైన సమయానికి రాకపోవడంతో పాటు గ్రామాల మీదుగా వెళ్లే ఎక్స్ ప్రెస్ బస్సులను ఆపడం లేదు. ప్రధానంగా విద్యార్థులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కామారెడ్డి నుండి బాన్సువాడ వరకు సుమారు 22 బస్సు స్టేజీలు ఉన్నాయి. భూంపల్లి లింగంపల్లి. మల్లుపేట్. గుడిమెట్ మాధవపల్లి. గండివేట్ రాంపూర్ గడ్డ. గౌరారం. తిమ్మాపూర్. సర్వాపూర్ చిన్న పోతంగల్. పెద్ద పోతంగల్ . మేడిపల్లి. కృష్ణనగర్. జక్కలదని తాండ. ముందేల్లి ఎక్స్ రోడ్డు. పల్లె వెలుగు బస్సు రాదు ఎక్స్ ప్రెస్ బస్సు ఆపరు. గాంధారి మండలంలోని ముందేల్లి ఎక్స్ రోడ్డు సర్వాపూర్ పెద్ద పోతంగల్. మాత్రమే ఎక్స్ ప్రెస్ బస్సులు ఆపుతున్నారు దీనికి తోడు కామారెడ్డి బాన్సువాడ డిపోల నుంచి పల్లె వెలుగు బస్సులను కుదించి ఎక్స్ ప్రెస్ పెంచడంతో గ్రామాల నుంచి పట్టణానికి కళాశాలకు పాఠశాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉన్న పల్లె వెలుగు బస్సులు సైతం సరైన సమయానికి రాకపోవడంతో వివిధ పనుల కోసం వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనికి తోడు బస్సులలో ప్రయాణికులు అధికంగా ఉండడంతో ఆర్టీసీ డ్రైవర్లు కొన్ని స్టేజీల వద్ద బస్సులు ఆపకుండా వెళ్ళిపోతున్నారు. అసలు ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులు గంటకొకటి వస్తుండడం వచ్చిన బస్సులు ఆపకుండా వెళ్లిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. కొందరు ఆర్టీసీ డ్రైవర్లు బస్సును గ్రామ స్టేజి దాటి 100 మీటర్ల దూరంలో ఆపుతున్నారు చిన్నారులు వృద్ధులు ఇబ్బంది పడుతున్నారు కామారెడ్డి నుంచి బాన్సువాడ వరకు పల్లె వెలుగు బస్సులను పెంచాలని విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తూ బస్సులు ఆపకుండా వెళుతున్న డ్రైవర్లు కండక్టర్లపై చర్యలు తీసుకోవాలని వివిధ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఆదర్శ విద్యార్థులు



లోకల్ గైడ్ కాటారం : ఎస్‌జీఎఫ్‌ఐ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు శ్రావణ్ కుమార్, అవినాష్ లు ఎంపికైనట్లు విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ కార్తీక్ రావులు గురువారం తెలిపారు. ఇటీవల హనుమకొండలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి ఎస్ జిఎఫ్ఐ క్రీడల్లో అత్యంత ప్రతిభ చాటి అండర్ 14 విభాగంలో శ్రావణ్ , అండర్ 17 విభాగంలో అవినాష్ లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వారు వెల్లడించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులతో పాటు వారికి శిక్షణ ఇచ్చిన పీఈటీలు కార్తీక్, వెంకట్, లక్ష్మణ్ లను ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ కరుణాకర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించి ఈ ప్రాంతానికే గర్వకారణంగా నిలవాలని అన్నారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల, జట్టుగా పనిచేసే మనస్తత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యతనిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, పీఈటీలు వెంకటేష్, లక్ష్మణ్, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

ఘనపూర్ బ్రిడ్జి నిర్మాణంలో ప్రజాధనం వృథా కాకూడదు

ఘనపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎండి. రహీమ్



లోకల్ గైడ్ (మర్పల్లి) వికారాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి : మర్పల్లి మండల పరిధిలోని ఘనపూర్ గ్రామంలో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో మంజూరైన బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ప్రజాధనం వృథా కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామాధ్యక్షుడు ఎండి. రహీమ్ విజ్ఞప్తి చేశారు. గత కొన్నేళ్లుగా నిలిచిపోయిన ఈ బ్రిడ్జి నిర్మాణంపై ఇటీవల ఆయన ఒక ప్రకటన విడుదల చేసిన సంగతి తెలిసిందే. దీనిపై స్థానిక సర్పంచ్ స్పందిస్తూ, నిర్మాణ ప్రాంతం వద్ద తీసిన వీడియో ద్వారా మాట్లాడారు. “శ్రీ గడ్డం ప్రసాద్ గారి సహకారంతో రాబోయే 6 నెలల్లో ఈ బ్రిడ్జి పనులను పూర్తి చేయిస్తామని, బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడి చేతుల మీదుగానే దీనిని ప్రారంభింపజేస్తామని” సర్పంచ్ హామీ ఇచ్చారు. సర్పంచ్ స్పందనపై ఎండి. రహీమ్ హర్షం వ్యక్తం చేస్తూ, గ్రామాభివృద్ధి మరియు ప్రజా సంక్షేమం కోసం బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తయి అందుబాటులోకి వస్తే ప్రజల పక్షాన తాను ఎంతో సంతోషిస్తానని తెలిపారు. ఇంకుడు గుంతపై రోడ్డు నిర్మిస్తే ప్రమాదకరం: ఇదే సమయంలో బ్రిడ్జి నిర్మాణంలో ఉన్న ఒక ప్రధాన లోపాన్ని ఆయన అధికారులు, ప్రజల దృష్టికి తీసుకొచ్చారు. ప్రస్తుతం బ్రిడ్జి కింది భాగంలో ఉన్న ఇంకుడు గుంతను పూడ్చుతున్నప్పటికీ, అది లోపలికి కుంగిపోతోందని తెలిపారు. కొట్టిచ్చిన ఇంకుడు గుంత అలా లోపలికి వెళ్తుంటే, అలాంటి బలహీనమైన పునాదులపై రోడ్డు నిర్మించడం వల్ల భవిష్యత్తులో పెద్ద ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పరిస్థితి ఇలా ఉన్నప్పుడు అధికారులు ప్రజాధనాన్ని ఎలా వృథా చేస్తారని ఆయన ప్రశ్నించారు. కాబట్టి సంబంధిత పంచాయతీ రాజ్ అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలతో ఇంకుడు గుంత సమస్యను సరిచేసి సురక్షితంగా రోడ్డు పనులు పూర్తి చేయాలని కోరారు.

18 లక్షల విలువచేసే 100 మొబైల్ ఫోన్లు బాధితులకు తిరిగి అందజేత.

జిల్లాలో బాధితులు పోగొట్టుకున్న, చోరికి గురైన మొబైల్ ఫోన్లు.

మొబైల్ ఫోన్ పోయిందా.. సీఈఐఆర్ లో ఫిర్యాదు చేయాలి.

ప్రత్యేక బృందంతో పోయిన సెల్ఫోన్ లు తిరిగి రాబట్టే ప్రక్రియ.

పట్టణంలో బస్టాండ్, రైల్వే స్టేషన్, మార్కెట్,

రిమ్స్ ప్రదేశాలలో ప్రత్యేక చర్యలు.

ఇప్పటివరకు 1800 మొబైల్ ఫోన్స్ తిరిగి అందజేత.

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.



అదిలాబాద్ లోకల్ నవంబర్ 5 : మొబైల్ ఫోన్ లేనిదే ఎలాంటి పని జరగని ప్రస్తుత సమాజంలో మనకు అత్యంత విలువైనది, తక్కువ సమయంలో ఎక్కువ పని చేసే సాంకేతిక పరికరం మొబైల్ ఫోన్. మొబైల్ ఫోన్లో అన్ని వివరాలు, అన్ని జ్ఞాపకాలు, అన్ని లావాదేవీలకు సంబంధించిన అప్లికేషన్లు ఉంటాయి, సాధారణంగా ప్రజలు మొబైల్ ఫోన్లు పోగొట్టుకోవడం, దొంగలించబడటం జరుగుతుంది. పోగొట్టుకున్న వాటిని పొందాలంటే, బాధితులు వెంటనే ప్లేజూం://ఎఽఽ.ఎవఅతీ.స్రశీజ.అఅ అనే వెబ్సైట్ లో లేదా దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. ఆదిలాబాద్ జిల్లా నందు ఇలా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి రాబట్టడం కోసం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ప్రత్యేకంగా రికవరీ బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇలా వీరు వివిధ రాష్ట్రాల నుండి, జిల్లాల నుండి బాధితులు పోగొట్టుకున్నటువంటి, దొంగలించబడినటువంటి నెలరోజుల వ్యవధిలో 100 మొబైల్ ఫోన్ లను తిరిగి రాబట్టడం జరిగింది. గత 18 నెలల్లో ఈ బృందం దాదాపు 1800 మొబైల్ ఫోన్స్ లను తిరిగి బాధితులకు అందజేసింది. మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు దాదాపు మధ్యతరగతి కుటుంబీకులు, బీదవారు వారు ఎంతగానో కష్టపడి కొనుక్కున్న మొబైల్ ఫోన్ను తిరిగి వారికి అందజేయాలని సదుద్దేశంతో జిల్లా ఎస్పీ ఈ బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా మొబైల్ ఫోన్ దొంగతనాలు జరిగే ప్రాంతాలు రైతు బజార్, రిమ్స్, రైల్వే స్టేషన్, బస్టాండ్, ఇళ్లలో దొంగతనాలు, బంధువులకు ఫోన్ చేస్తానంటూ ఫోన్ తస్కరించడం లాంటివి జరుగుతున్నాయని, వాటి వల్ల అప్రమత్తంగా ఉండాలని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మొబైల్ ఫోన్లను తిరిగి ఇచ్చే క్రమంలో గురువారం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో ఆదిలాబాద్ జిల్లాలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న, చోరీకి గురైనటువంటి బాధితులకు 100 మొబైల్ ఫోన్లు (దాదాపు 18 లక్షల విలువ చేసే) వివిధ ప్రాంతాల నుండి తెప్పించి బాధితులకు తిరిగి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి అందుకున్న బాధితులు సంతోషం వ్యక్తం చేస్తూ, జిల్లా ఎస్పీకి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ప్రతి నెల రోజుల లో పోగొట్టుకున్నటువంటి మొబైల్ ఫోన్లను తిరిగి రాబట్టి బాధితులకు అందజేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఒకవేళ ఎప్పుడైనా ప్రజలు, బాధితులు మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న ఎడల వెంటనే దగ్గర్లో ఉన్న సంబంధిత పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని తెలిపారు. మొబైల్ దొంగతనాలు జరిగే క్రమంలో వారిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. మొబైల్ ఫోన్ దుకాణాల యజమానులు, రిపేరింగ్ దుకాణాల యజమానులు, మొబైల్ ఫోను కొనే ముందు మొబైల్ ఫోన్ యజమాని అనుమతి సరైన పత్రాలు తీసుకోవాలి, దొంగ మొబైల్ ఫోన్లు కొన్న ఎడల వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అదిలాబాద్ డి.ఎస్.పి ఎల్ జీవన్ రెడ్డి, ప్రత్యేక బృందం సభ్యులు ఆర్ఎస్ఐ లు మహేష్, పి గోపి కృష్ణ, రియాజ్, మజీద్, అన్వేష్, నవనీత్, జుబేర్ మరియు ఇజాజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొంగరకలాన్ డంపింగ్ యార్డును వెంటనే తరలించాలి

కలెక్టరేట్ వెనుక చెత్త పోయడంతో కాలుష్యం కోరల్లో 15 వేల మంది ప్రజలు ‘చింతకుంట’ కలుషితమై తాగునీటి ముప్పు అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత



ఇబ్రహీంపట్నం,నవంబర్ 05 (లోకల్ గైడ్) : రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వెనుక భాగంలోని కొంగరకలాన్ గ్రామ పరిధి సర్వే నెంబర్ 300లో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డు వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలతో అల్లాడిపోతున్నారని, ఆ యార్డును వెంటనే అక్కడి నుంచి ఇతర ప్రాంతానికి తరలించాలని స్థానిక నాయకులు, ప్రజలు డిమాండ్ చేశారు. కొంగరకలాన్ 54వ డివిజన్ అధ్యక్షులు గజ్జల నరసింహ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో గురువారం రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్‌ను కలిసి సమస్య తీవ్రతను వివరిస్తూ వినతిపత్రం అందజేశారు....ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర నాయకులు కొత్త అశోక్ గౌడ్ మాట్లాడుతూ... వివిధ మున్సిపల్ సర్కిళ్ల నుంచి రోజువారీ చెత్త, హానికర వ్యర్థాలను తీసుకొచ్చి సర్వే నెంబర్ 300లో వేస్తుండటంతో పరిసర ప్రాంతాలు నరకప్రాయంగా మారాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డుకు అతి సమీపంలోనే ఉన్న ఎస్టీ తండా, కొంగరకలాన్ గ్రామాల్లో సుమారు 15,000 మందికి పైగా నివసిస్తున్నారని తెలిపారు. చెత్త గుట్టల నుంచి వెలువడే తీవ్ర దుర్వాసన, పొగ, దోమలు, విష రసాయనాల కారణంగా వాతావరణం పూర్తిగా కలుషితమైందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల చిన్నపిల్లలు, వృద్ధులు విషజ్వరాలు, వాంతులు, విరేచనాలు, తీవ్ర శ్వాసకోశ వ్యాధులకు గురై నిత్యం ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సి వస్తోందన్నారు. ఒకవైపు జిల్లా కలెక్టరేట్ సమీపంలో, ఫాక్స్‌కాన్ వంటి అంతర్జాతీయ కంపెనీల రాకతో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతంలో డంపింగ్ యార్డు కొనసాగించడం దారుణమని పేర్కొన్నారు. ఈ యార్డుకు కూతవేటు దూరంలోనే కొంగరకలాన్ గ్రామానికి ప్రధాన తాగునీటి ఆధారమైన ‘చింతకుంట’ చెరువు ఉందని, వ్యర్థాల వల్ల భూగర్భ జలాలు పూర్తిగా కలుషితమై భవిష్యత్తులో తీవ్ర తాగునీటి ఎద్దడి, ఆరోగ్య విపత్తు సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కాలుష్యం కారణంగా స్థానికులు ఇళ్లు, భూములు వదిలి వలస వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని, అధికారులు తక్షణమే స్పందించి డంపింగ్ యార్డును జనావాసాలకు దూరంగా తరలించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహ రెడ్డి, పోరెడ్డి నరసింహారెడ్డి, బోసు పల్లి ప్రతాప్,జిల్లా జనరల్ సెక్రెటరీ ఎలకపల్లి నారాయణ యాదవ్, సొసైటీ బ్యాంక్ వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, జిల్లా నాయకులు జక్కా రామ్ రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా శ్రీదేవి, తుల నరసింహ గౌడ్,రాఘవేందర్, ఏ నరసింహారెడ్డి బొచ్చు గల రమేష్,పురుషోత్తం , రమణారెడ్డి,వీరస్వామి గౌడ్, లక్ష్మీపతి గౌడ్, , బిజెపి నాయకులు కొత్త అజయ్ గౌడ్, బి. శ్రీధర్, పెళ్లి శ్రీనివాస్, కట్టాసాయి, లక్ష్మీపతి గౌడ,వీరస్వామి, నరసింహ, నరసింహారెడ్డి , హరి శంకర్ భాస్కర్ నాయక్, రమేష్,కిషన్, శ్రీనివాస్, రాజు, యాదయ్య, మహిళలు, యువకులు, స్థానిక బాధితులు పాల్గొన్నారు.

బి ఆర్ ఎస్ నాయకుడు కనుగొని శ్రీకాంత్ గౌడ్ పరామర్శించిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.





మహేశ్వరం: (లోకల్ గైడ్ న్యూస్) : కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స అనంతరం కోలుకుంటున్న బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త అనేగోని శ్రీకాంత్ గౌడ్‌ను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి పరామర్శించారు. మహేశ్వరం నియోజకవర్గ కేంద్రానికి చెందిన మహేశ్వరం గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యుడు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త అనేగోని శ్రీకాంత్ గౌడ్ కి ఇటీవల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స జరిగింది. ఈ విషయాన్ని పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పి. సబితా ఇంద్రారెడ్డి గురువారం వారి నివాసానికి వెళ్లి శ్రీకాంత్ గౌడ్ పరామర్శించారు. శ్రీకాంత్ గౌడ్ తండ్రి అనేగోని అంజయ్య గౌడ్ కిడ్నీ దానం చేయడం ద్వారా కుటుంబ సభ్యుల మధ్య ఉన్న ఆప్యాయత, అనురాగం, త్యాగానికి నిదర్శనంగా నిలిచారని కొనియాడారు. అంజయ్య గౌడ్ ని కూడా ప్రత్యేకంగా పలకరించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సూచించిన విధంగా మందులు వాడుతూ ఆరోగ్య నియమాలు పాటిస్తూ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, ఈ క్లిష్ట సమయంలో మనోధైర్యంతో ఉండాలని సూచించారు.అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు కుటుంబ సభ్యులు, ఆత్మీయులు అందించే ధైర్యం, సహకారం ఎంతో విలువైనవని ఈ సందర్భంగా చెప్పారు. ముఖ్యంగా తండ్రి తనయుడికి కిడ్నీ దానం చేయడం ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు. శ్రీకాంత్ గౌడ్ త్వరగా కోలుకొని మళ్లీ సాధారణ జీవితాన్ని కొనసాగించాలని, పార్టీ కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొనే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్ , పోతర్ల అంబయ్య యాదవ్ , మంత్రి రాజేష్ , పిఏసిఎస్ డైరెక్టర్లు కాడమోని ప్రభాకర్ , పోల్కం బాలయ్య , గ్రామ శాఖ అధ్యక్షులు కటికల మహేందర్ , శ్రీకర్ , శ్రీశైలం , జెల్ల రాఘవేందర్ , శంకర్ , దయానంద్ గౌడ్ , కర్రోళ్ల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక గుస్సాడి దండారి వేడుకలు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అదిలాబాద్ లోకల్ గైడ్ నవంబర్ ఐదు 5 : ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు గుస్సాడి దండారి ఉత్సవాలు ప్రతీకగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గిరిజనుల ప్రత్యేక సంస్కృతిని భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గురువారం సిరికొండ మండలం రిమ్మ గ్రామంలో నిర్వహించిన గుస్సాడి దండారి ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీవో మంద మకరంద్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గ్రామస్థులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉత్సవాల్లో సందడి చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజనుల విశిష్టమైన సంప్రదాయంలో భాగమైన గుస్సాడి దండారి వేడుకల్లో ప్రజాప్రతినిధులు, గ్రామస్థులతో కలిసి పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఏడాది ఈ వేడుకల్లో భాగస్వామ్యం కావడం సంతోషాన్నిస్తోందని పేర్కొన్నారు. తమ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ వాటిని భావితరాలకు అందిస్తున్న గిరిజనులను అభినందించారు. ఐటీడీఏ పీవో మంద మకరంద్ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల అభివృద్ధితో పాటు వారి సాంస్కృతిక వేడుకలకు ఐటీడీఏ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. గుస్సాడి దండారి నృత్య సంప్రదాయం ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిందని, ఈ వారసత్వాన్ని భావితరాలకు అందించడం అందరి బాధ్యతని తెలిపారు. గిరిజన సంక్షేమం, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోందని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, గుస్సాడి దండారి వేడుకలు ఐక్యత, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. ఒక గ్రామానికి చెందిన దండారి బృందాలు మరో గ్రామానికి వెళ్లి వేడుకల్లో పాల్గొనడం గిరిజనుల మధ్య ఉన్న ఐక్యతకు నిదర్శనమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ శాంతిభద్రతలను పాటిస్తూ పండుగలను సంప్రదాయబద్ధంగా, ఉత్సాహంగా జరుపుకోవాలని సూచించారు. రిమ్మ గ్రామం ఇప్పటికే అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలుస్తోందని, గ్రామస్థులంతా ఐక్యంగా గుస్సాడి దండారి ఉత్సవాల్లో పాల్గొనడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రుత్విక్, ఎంపీడీవో సంతోష్, గ్రామ పటేల్ శంకర్, విద్యార్థి సంఘం ఉపాధ్యక్షుడు మహేందర్, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

కొందుర్గు మండలం ను కరువు మండలంగా ప్రకటించాలి..

అరవై ఐదు వేల పెట్టుబడి పశువులకు మేతగా వరి పంట... ..

అన్న దాతకు చేయూత నిచ్చి ఆదుకోవాలి ప్రభుత్వం..

టీఆర్వీ నాయకులు ఎమ్మే సంతోష్,, రాధాకృష్ణ,, దర్గా వెంకటేష్..



లోకల్ గైడ్ న్యూస్ 05 కొందుర్గ్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 365 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించిన ప్రజా ప్రభుత్వం పూర్తిగా వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన కొందుర్గ్ ను మాత్రం కరువు మండలంగా. ప్రకటించలేదు సమీప మండలాల్లై నా చౌదరిగూడెం ,ను అటు కొత్తూరు ను ప్రకటించి నందిగామ మండలాన్ని సైతం కరువు జాబితాలో చోటుకల్పించలేది, అయితే కొందుర్గ్ మండలం ను కరువు మండలాల్లో జాబితాలో వెంటనే చోటు కల్పించాలని ,వివిధ రాజకీయ పార్టీల నేతలు అధికారులకు వినతులు అందిస్తున్నారు,నేడు తెలంగాణ రాజ్యాధికార పార్టీ నియోజక వర్గం నేతలు,, రైతులు పెట్టిన పంటలు ఏవిధంగా ఉన్నాయో శ్మేత స్థాయిలోపరిశీలన చేస్తూ రైతు బాధలను కళ్లకు అదం పట్టినట్లు, చూపించారు..అయితే కొందుర్గ్ మండల కేంద్రంలోని దేవునిపల్లి మల్లేష్, పర్వతపూర్ గ్రామ రైతు ఒక ఎకరం నరలో పోలములో లో 65000 రూపాయల పెట్టుబడి ఖర్చుతో పంట సాగుచేస్తే తీవ్ర వర్షాధార. పరిస్థితుల కరెంట్ వల్ల సరిగ్గా నీరు అందక పంట ఎండిపోయి ,తన పశువులకు మేతగా వేస్తుననని కన్నీరు మున్నీరు చెందుతున్నాడు, మండలంలో చాలా మట్టుకు కరెంట్ కోతల వల్ల వర్షాభావ పరిస్థితుల వల్ల నష్ట పోయిన పంటలను ప్రభుత్వం వెంటనే గుర్తించి ఆదుకోవాలన్నారు.ఈప్రాంతాన్ని కరువు మండలంగా ప్రకటించి ప్రజలను కాపాడాలన్నారు.. ఈ కార్యక్రమంలో టీఆర్వీ షాద్నగర్ నియోజకవర్గం అధ్యక్షులు ఎమ్మె సంతోష్ ఉపాధ్యక్షులు రాధాకృష్ణ, కొందుర్గు మండల అధ్యక్షులు దర్గ వెంకటయ్య ఫరుక్ నగర్ మండల అధ్యక్షులు ఆవ జగన్, కాశ యాదయ్య, జిల్లెళ్ళ శ్రీకాంత్ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చలకపల్లి రెండెన్న

చందానగర్ లైట్‌హౌస్ నాలుగో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో లైట్‌హౌస్ కీలక పాత్ర

డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్



సైబరాబాద్, నవంబర్ 05 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) సహకారంతో నిర్వహిస్తున్న చందానగర్ లైట్‌హౌస్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నాలుగో వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రం సాధించిన ప్రగతిని, యువతకు అందిస్తున్న నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలను వివరించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, లైట్‌హౌస్ జాతీయ విస్తరణ విభాగం అధిపతి అతుల్, తెలంగాణ విస్తరణ విభాగం అధిపతి ఆకుల శ్రీనివాస్, చందానగర్ లైట్‌హౌస్ బృంద సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగ అవకాశాలు పొందేందుకు నైపుణ్యాభివృద్ధి ఎంతో అవసరమని పేర్కొన్నారు. లైట్‌హౌస్ కేంద్రం అందిస్తున్న వివిధ నైపుణ్య శిక్షణా కోర్సులు యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు మెరుగైన ఉపాధి అవకాశాలు పొందేందుకు దోహదపడుతున్నాయని తెలిపారు. శిక్షణ అందించడమే కాకుండా, వివిధ సంస్థలతో అనుసంధానం చేసి ఇప్పటివరకు 1,500 మందికి పైగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం అభినందనీయమని అన్నారు. యువత భవిష్యత్తుకు బాటలు వేస్తూ, వారిని ఆర్థికంగా స్వావలంబులుగా తీర్చిదిద్దడంలో లైట్‌హౌస్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా యువత సాధికారత, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న లైట్‌హౌస్ బృంద సభ్యులను డిప్యూటీ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు. రానున్న రోజుల్లో మరింత మంది యువతకు శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆకాంక్షించారు.

ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక చేయూత -- మానవత్వానికి నిదర్శనం



ఏటూరునాగారం ములుగు జిల్లా(లోకల్ గైడ్) : ఏటూరునాగారంలో నిరుపేద కుటుంబానికి చెందిన బిడ్డ వివాహం సందర్భంగా రూ.30,000 ఆర్థిక సహాయం అందించి, ఆ కుటుంబానికి అండగా నిలిచిన తెలంగాణ రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క కి హృదయపూర్వక ధన్యవాదాలు. ఆడబిడ్డ వివాహం ప్రతి తల్లిదండ్రికి ఒక ముఖ్యమైన బాధ్యత. అలాంటి సమయంలో ఆర్థిక ఇబ్బందులను గుర్తించి, ముందుకు వచ్చి సహాయం అందించడం ఎంతో అభినందనీయం. అధికారం అనేది పదవికే పరిమితం కాకుండా, ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలిచినప్పుడే దానికి నిజమైన సార్థకత చేకూరుతుంది. పేద ప్రజల కష్టాలను అర్థం చేసుకుంటూ, వారి కుటుంబాల్లో సంతోషానికి తోడ్పడుతున్న సీతక్క సేవాభావం అభినందనీయం.

సేవే లక్ష్యం... ప్రజల సంక్షేమమే మార్గం...

పారిశుద్ధ్య నిర్వహణపై సమీక్ష సమావేశం


-పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో

-నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి..అధికారులు



సైబరాబాద్, నవంబర్ 05 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని మియాపూర్ సర్కిల్-48లో పారిశుద్ధ్య నిర్వహణపై గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో డీఈఈ (ఎస్‌డబ్ల్యూఎం), ఏఈఈ (ఎస్‌డబ్ల్యూఎం), ఎస్ఆర్‌పీలు, ఎస్ఎఫ్ఏలు, రాంకీ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు పలు కీలక అంశాలపై చర్చించారు. ఇంటింటి చెత్త సేకరణలో క్యూఆర్ కోడ్ స్కానింగ్, ధ్రువీకరణను పక్కాగా అమలు చేయాలని సూచించారు. చెత్త పేరుకుపోయే ప్రాంతాలను (జీవీపీ) పూర్తిగా తొలగించడం, భారీ మొత్తంలో చెత్త ఉత్పత్తి చేసే సంస్థల (బల్క్ గార్బేజ్ జనరేటర్స్) నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అలాగే పోస్టర్ రహిత ప్రచారాన్ని చేపట్టడం, నో బిన్-నో ట్రేడ్ విధానాన్ని అమలు చేయడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టడం, కొబ్బరి బోండాల విక్రయదారుల నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. పారిశుద్ధ్య సమస్యలను గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో పిన్‌పాయింట్ పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. పారిశుద్ధ్య కార్మిక బృందాల పనితీరు, రోజువారీ పారిశుద్ధ్య కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా వ్యాపార సంస్థలు ట్రేడ్ లైసెన్స్ నిబంధనలను తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సంబంధిత అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, అన్ని అంశాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టి నిర్దేశించిన లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయాలని డిప్యూటీ కమిషనర్ స్పష్టం చేశారు.

మోటకొండూరు పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మోట కొండూరు నవంబర్ 5 (లోకల్ గైడ్): యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపిఎఎస్ మోటకొండూరు పోలీస్ స్టేషన్‌ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లోని వివిధ రికార్డులు, రిజిస్టర్లు, కేసుల వివరాలు పోలీస్ శాఖలోని వివిధ విభాగాల (వర్టికల్స్) పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతి, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది విధుల నిర్వహణపై సమీక్షించారు.అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి విధులు, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడంతో పాటు, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ నేరాల నియంత్రణకు సమర్థవంతంగా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎస్పీ సిబ్బందికి ఆదేశించారు. ఈ తనిఖీలో మోటకొండూర్ ఎస్ఎచ్ఓ బి. కుమారస్వామి, ఏఎస్ఐ ప్రకాష్ ఇతర పోలీస్ సిబ్బంది హాజరయ్యారు.

లంచాల ఊబిలో ప్రభుత్వ వ్యవస్థలు: సస్పెండ్ అయినా భయం లేదు... లంచాలకు అడ్డూ లేదు!

అన్ని శాఖల్లోనూ నిలువెల్లా కుళ్ళిపోయిన అవినీతి

ఒకవైపు వీధుల్లో నిరుద్యోగ యువత... మరోవైపు అధికారుల బరితెగింపు

'సస్పెండ్ అయితే ఏంటి? మళ్ళీ వస్తాంలే!' అనే ధీమాతో లంచాల పర్వం



లోకల్ గైడ్ వికారాబాద్, జిల్లా బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా ప్రజలకు సేవలు అందాల్సి ఉండగా, కొన్ని చోట్ల అవినీతి తిమింగలాలు పెచ్చరిల్లిపోతున్నాయి. రెవెన్యూ, మున్సిపల్, పోలీస్, రిజిస్ట్రేషన్, పంచాయతీ రాజ్, విద్యుత్, వైద్యారోగ్య శాఖలతో సహా పలు కీలక విభాగాల్లో కొందరు ఉన్నతాధికారులు లంచాలకు అలవాటుపడి ప్రజలను, నిరుద్యోగులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. సామాన్యుడి ధ్రువీకరణ పత్రాల నుంచి మొదలుకొని పరిశ్రమల్ను, లైసెన్సులు, బిల్లుల మంజూరు, ప్రమోషన్ల వరకు ప్రతి పనికీ రేటు కట్టి లంచాలు గుంజుతున్నారు. ఇటీవల ఏసీబీ దాడుల్లో వరుసగా పలు శాఖల అధికారులు, సిబ్బంది దొరుకుతున్నా లంచాల పర్వానికి మాత్రం అడ్డుకట్ట పడటం లేదు. "సస్పెండ్ అయితే ఏంటి? మళ్ళీ వస్తాంలే!" ప్రస్తుతం కొందరు లంచగొండి అధికారుల్లో వ్యవస్థ పట్ల, చట్టాల పట్ల ఏమాత్రం భయం లేకుండా పోయింది. లంచం తీసుకుంటూ పట్టుబడితే ఏమవుతుంది? మహా అయితే కొద్దిరోజులు సస్పెండ్ చేస్తారు, ఆ తర్వాత పొలిటికల్ ఒత్తిళ్లు లేదా కోర్టుల ద్వారా లూప్‌హోల్స్ వెతుక్కుని మళ్ళీ పోస్టింగ్ తెచ్చుకోవచ్చు అనే ధీమా వారిలో స్పష్టంగా కనిపిస్తోంది. ఈ "మళ్ళీ వస్తాంలే" అనే నిర్లక్ష్య వైఖరి వల్లే అధికారుల బరితెగింపు పరాకాష్ఠకు చేరింది. రోడ్లపై నిరుద్యోగ యువత... లోపల అక్రమార్కుల రాజ్యమేలడం ఒకవైపు విశ్వవిద్యాలయాల్లో డిగ్రీలు, పీజీలు పూర్తి చేసి, సరైన ఉద్యోగాలు లేక వేలాది మంది విద్యార్థులు, యువకులు రోడ్లపై తిరుగుతున్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీల కోసం, పోటీ పరీక్షల నోటిఫికేషన్ల కోసం ఏళ్లకు ఏళ్లుగా ఎదురుచూస్తూ తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. కానీ ప్రభుత్వ వ్యవస్థల్లోని కొందరు అధికారులు మాత్రం ప్రజా ధనాన్ని, లంచాల రూపంలో లక్షలకు లక్షలు మింగుతూ హాయిగా దర్జాగా బతుకుతున్నారు. ప్రజలకు సేవ చేయాల్సిన స్థానాల్లో ఇలాంటి 'తిమింగలాలు' తిష్ట వేయడం వల్ల నిరుద్యోగుల భవిష్యత్తు చీకటిమయమవుతోందని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల కోరిక ఒకటే: "పూర్తిగా తొలగించండి!" కేవలం సస్పెన్షన్లకే పరిమితం కాకుండా, లంచాలు తీసుకుంటూ దొరికిన ఏ శాఖ అధికారినైనా విధి నిర్వహణ నుంచి శాశ్వతంగా తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.కఠిన చర్యలు: లంచగొండి అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, అక్రమంగా లంచాలు తీసుకున్న అధికారులను.శాశ్వత తొలగించాలి సస్పెన్షన్ కాల పరిమితి ముగిశాక మళ్ళీ ఉద్యోగాల్లో చేరడానికి వీలు లేకుండా కఠినమైన చట్ట సవరణలు అమలు చేయాలి. పారదర్శకత: ప్రభుత్వ శాఖల్లో ప్రతి సేవ మరియు ప్రక్రియ ప్రజలకు నేరుగా, పారదర్శకంగా అందుబాటులో ఉండేలా డిజిటల్ విధానాలను బలోపేతం చేయాలి. రోడ్లపై తిరుగుతున్న ప్రతి నిరుద్యోగి కన్నీటికి, కార్యాలయాల చుట్టూ తిరిగే ప్రతి సామాన్యుడి ఆవేదనకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ప్రభుత్వ వ్యవస్థలను పట్టి పీడిస్తున్న ఈ 'అవినీతి తిమింగలాలను' ఉపేక్షించకుండా కఠినంగా వ్యవహరిస్తేనే ప్రజాస్వామ్యానికి, పాలనకు గౌరవం దక్కుతుంది.



గుడుంబా స్థావరాలపై పోలీసుల మెరుపు దాడి

పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ -- 30 లీటర్ల గుడుంబా స్వాధీనం, 500 లీటర్ల జాగరీ వాష్ ధ్వంసం.



ములుగు జిల్లా వెంకటాపురం (లోకల్ గైడ్) : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని బెస్తగూడెం గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీల్లో భాగంగా అక్రమంగా తయారు చేస్తున్న 30 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకోవడంతో పాటు, గుడుంబా తయారీకి సిద్ధంగా ఉంచిన సుమారు 500 లీటర్ల జాగరీ వాష్‌ను ధ్వంసం చేశాము. గుడుంబా తయారీకి పాల్పడిన ముగ్గురు నిందితులపై కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, అక్రమంగా గుడుంబా తయారు చేసినా, విక్రయించినా లేదా సరఫరా చేసినా ఉపేక్షించేది లేదని, అటువంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. అదేవిధంగా, సరైన ధ్రువపత్రాలు లేని 15 మోటార్ సైకిళ్లను అదుపులోకి తీసుకొని, వాటికి జరిమానాలు విధించి మరియు కౌన్సెలింగ్ నిర్వహించి అనంతరం తిరిగి అప్పగించాము. గ్రామాల్లో అక్రమ కార్యకలాపాల నివారణ, శాంతిభద్రతల పరిరక్షణ మరియు ప్రజల భద్రతే లక్ష్యంగా ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలియజేయడం జరిగింది. ఈ తనిఖీల్లో ఎస్ఐ తిరుపతి రెడ్డి,పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు సిఆర్పిఎఫ్ బలగాలు పాల్గొనడం జరిగింది.

ప్రజల సహకారంతోనే ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య





పెద్దపల్లి జిల్లా నవంబర్ 05 (లోకల్ గైడ్) : పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక ప్రాథమిక పాఠశాలలో గురువారం పేరెంట్స్ టీచర్స్ సమావేశాన్ని(పీటీఎం) ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య ఆధ్వర్యంలో జరిగిన. ఈ సమావేశంలో పిల్లల అభ్యసన సామర్థ్యాలు, ప్రగతిపై సమీక్ష జరిగింది. తల్లిదండ్రుల సమక్షంలో పిల్లలకు ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు. తమ పిల్లలకు వచ్చిన మార్కులను చెక్ చేసి, వాటిపై తల్లిదండ్రులు సంతకాలు చేశారు. పిల్లల ప్రగతిని పరిశీలించిన తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందాలంటే ప్రజాప్రతినిధులు, ప్రజలు, పిల్లల తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమన్నారు. నిషితంగా పరిశీలించినట్లయితే ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన పిల్లలే అన్ని రంగాల్లో ముందంజలో ఉంటున్నారని, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో వారిదే పైచేయిగా ఉందని ఆయన అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఉచిత నాణ్యమైన విద్యను పొందాలని ఆయన సూచించారు.తరువాత పాఠశాల విద్యార్థి గొడుగు రాహుల్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు రాహుల్ కుమారును నిండు నూరేళ్లు వర్ధిల్లాలని దీవించి, ఆశీర్వదించారు. పిల్లలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయినులు శ్రీవాణి, స్రవంతి, సరిత, పిల్లలు వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

మర్కల్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు కామారెడ్డి లో నిర్వహించిన డిస్ట్రిక్ట్ లెవెల్ యూత్ ఫెస్టివల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు ప్రిన్సిపల్ డాక్టర్ సి శోభారాణి అభినందించారు



లోకల్ గైడ్(5నవంబర్ కామారెడ్డి టౌన్) : కామారెడ్డి జిల్లా మర్కల్ గ్రామం నందు ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి కి చెందిన విద్యార్థులు, కామారెడ్డి నందు నిర్వహించిన డిస్ట్రిక్ట్ లెవెల్ యూత్ ఫెస్టివల్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, బహుమతులు గెలుపొందారు. నాటక ప్రదర్శన లో ప్రథమ బహుమతి,జానపద నృత్య ప్రదర్శన లో ప్రథమ బహుమతి, జానపద గాన పోటీలో ద్వితీయ బహుమతి సాధించారు. గెలుపొందిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్. కృష్ణవేణి, కల్చరల్ కమిటీ కో ఆర్డినేటర్ డాక్టర్.కే.వనజ, సభ్యులు నవనీత, ప్రియాంక తో పాటు అధ్యాపక బృందం అభినందించారు.

కారేపల్లి శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి కాసుల వర్షం..

పశువుల సంత వేలంలో భారీ ఆదాయం!

రూ.8.06 లక్షలకు వేలం హక్కులు దక్కించుకున్న నల్గొండ జిల్లా వాసి దూదిపాల వెంకటేశ్వర్లు.. గతేడాదితో పోలిస్తే రూ.1.43 లక్షల అదనపు ఆదాయం





కారేపల్లి, నవంబర్ 5 (లోకల్ గైడ్ న్యూస్): కారేపల్లి శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానానికి పశువుల సంత వేలం ద్వారా ఈ ఏడాది భారీ ఆదాయం సమకూరింది. ప్రతి ఆదివారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించే పశువుల సంత లైసెన్స్ హక్కుల కోసం గురువారం నిర్వహించిన సీల్డ్ టెండర్ కమ్ బహిరంగ వేలంలో దేవస్థానానికి గతేడాదితో పోలిస్తే గణనీయంగా అదనపు ఆదాయం లభించింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి పెదగోపాలాచార్యులు, మండల అధికారుల సమక్షంలో నిర్వహించిన వేలం పాటలో నల్గొండ జిల్లా నార్కెట్‌పల్లికి చెందిన దూదిపాల వెంకటేశ్వర్లు రూ.8,06,000లకు వేలం హక్కులను దక్కించుకున్నారు. దీంతో రానున్న ఏడాది పాటు పశువుల సంత నిర్వహణ బాధ్యతలను ఆయన చేపట్టనున్నారు. గత ఏడాది రూ.6,63,000లకు వేలం జరగగా, ఈ ఏడాది రూ.8,06,000లకు చేరడంతో దేవస్థానానికి అదనంగా రూ.1,43,000 ఆదాయం సమకూరింది. గతేడాదితో పోలిస్తే ఈసారి వేలం ఆదాయం పెరగడం విశేషంగా నిలిచింది. ప్రతి ఆదివారం జరిగే పశువుల సంతకు పరిసర గ్రామాల నుంచి రైతులు, పశువుల కొనుగోలుదారులు పెద్ద సంఖ్యలో తరలివస్తుండటంతో ఈ సంతకు ప్రత్యేక గుర్తింపు ఉంది. వేలం ద్వారా సమకూరిన అదనపు ఆదాయం దేవస్థాన అభివృద్ధికి, నిర్వహణకు దోహదపడనుంది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ మేదరి వీరప్రతాప్ (టోనీ), పంచాయతీ కార్యదర్శి నెహ్రూ, ఆలయ సిబ్బంది, అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వార్డు మెంబర్ల ఐక్యతే ప్రజా సమస్యలకు పరిష్కారం

మండల వార్డు సభ్యుల ఫోరం కమిటీ అధ్యక్షురాలు కుమ్మెర పవిత్ర జయేందర్ రెడ్డి

కొత్తూరు మండల వార్డు సభ్యుల ఫోరం కమిటీ అధ్యక్షురాలుగా మల్లాపూర్ కుమ్మెర పవిత్ర జయేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక

నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు






కొత్తూరు నవంబర్ 05 (లోకల్ గైడ్) : తెలంగాణ రాష్ట్ర వార్డు మెంబర్ల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు నాగబెల్లి జ్యోతి మహేష్ ఆదేశాల మేరకు కొత్తూరు మండల నూతన కమిటీని నియమించారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండలంలోని ఓ మినీ ఫంక్షన్ లో ఏర్పాటు చేసిన వార్డు సభ్యుల మండల కమిటీ రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ గ్యార సురేష్, రంగారెడ్డి జిల్లా కో ఇంచార్జ్ మల్లేష్,షాద్ నగర్ తాలూకా అధ్యక్షుడు మామిడిపల్లి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ నియామకాలు చేపట్టారు. కొత్తూరు మండలం నూతన వార్డ్ సభ్యుల ఫోరం అధ్యక్షురాలుగా కుమ్మెర పవిత్ర జయేందర్ రెడ్డి,షాద్ నగర్ నియోజకవర్గ గౌరవ అధ్యక్షురాలుగా చిర్ర సంతోష మధుసూదన్ రావు, ఉపాధ్యక్షులుగా రాందాస్ నాయక్,వేదాంత చారి, రాములు నాయక్,శ్రీనివాస్ నాయక్,వర్కింగ్ ప్రెసిడెంట్ గా స్వప్న సదా నంద్,ప్రధాన కార్యదర్శిగా బిక్ష్య నాయక్,కుమార్,కార్యదర్శిలు స్రవంతి మైపాల్, మండల కార్యదర్శి పబ్బే స్వర్ణలత జనార్ధన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఫోరం బలోపేతం,వార్డు మెంబర్ల సమస్యల పరిష్కారం, గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం తదితర అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా పవిత్ర జయేందర్ రెడ్డి మాట్లాడుతూ..వార్డు మెంబర్లంతా ఐక్యంగా పనిచేస్తే ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేయాలని పవిత్ర జయేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫరూక్ నగర్ మండల కమిటీ అధ్యక్షుడు సువర్ణ మురళి నాయక్, నందిగామ మండల కమిటీ అధ్యక్షుడు సురేష్, కొత్తూరు మండలంలోని వివిధ గ్రామాల వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ సింగిల్ విండో ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు సెంటర్లు ప్రారంభం

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజ్ఞన్న



పెద్దపల్లి జిల్లా నవంబర్ 05 (లోకల్ గైడ్) : సుల్తానాబాద్ మండలం నారాయణరావుపల్లి,గొల్లపల్లి,సాంబయ్యపల్లి,దుబ్బపల్లి, ఐతరాజుపల్లి గ్రామాల్లో ఐకేపీ సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు పలు గ్రామాల సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చుంచుపల్లి రెండెళ్లి

వరంగల్ , ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించిన ఓటరు నమోదుకై వచ్చిన

పారం -18 దరఖాస్తులను క్షుణంగా పరిశీలించి పరిష్కరిస్తున్న . జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించిన ఓటరు నమోదు కై వచ్చిన ఫారం-18 దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తున్నట్లు నల్గొండ జిల్లా కలెక్టర్ మరియు వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి బి. చంద్రశేఖర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు.గురువారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి హైదరాబాద్ నుండి పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు జాబితా పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు .వరంగల్- ఖమ్మం- నల్గొండ గ్రాడ్యుయేట్ నియోజకవర్గానికి ఇప్పటివరకు 6 లక్షల 9357 ఫారం -18 దరఖాస్తులు వచ్చాయని, గత ఎన్నికల సందర్భంగా 5 లక్షల 60 వేల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. 609357 ఫారం- 18 దరఖాస్తులలో ఇప్పటి వరకు 2 లక్షల 26 వేల 380 దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందని, డేటా కరెక్షన్, డూప్లికేట్ కరెక్షన్ వంటివి జాగ్రత్తగా నిర్వహిస్తున్నామని, గడచిన 24 గంటల్లో నియోజకవర్గం మొత్తానికి 61,850 ఫారం -18 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించిన ప్రకారం గ్రాడ్యుయేట్ నియోజకవర్గంలో ఓటరు నమోదు కై ఫారం -18 ల స్వీకరణ, పరిశీలన పూర్తి జాగ్రత్తగా చేయాలని, తిరస్కరించిన దరఖాస్తులకు స్పీకింగ్ ఆర్డర్ తో సహా ఇవ్వాలని ,నిర్దేశించిన సమయం నవంబర్ 25న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించాలని, ఎవరైనా పెద్ద మొత్తంలో ఫారం -18 లు సమర్పిస్తే తిరస్కరించాలని ,,ఫారం- 18 లలో డూప్లికేషన్ లేకుండా చూసుకోవాలని, ముసాయిదా ఓటరు జాబితాను జిల్లా కలెక్టర్ కార్యాలయం తో పాటు, ఈఆర్వోలు, ఏఈఆర్ఓలు, నిర్దేశించిన అన్ని కార్యాలయాల నోటీసు బోర్డులలో ప్రచురించాలని ,డేటా కరెక్షన్లు, డీఎస్సీ కరెక్షన్లు జాగ్రత్తగా పరిశీలించి డిస్పోజ్ చేయాలని ఆదేశించారు.పాఠశాలలు,కళాశాలల్లో ఎలక్టోరల్ క్లబ్ ల ఏర్పాటు, ఓటు ప్రాముఖ్యత,ఓటు హక్కు తదితర అంశాలపై విద్యార్థులకు వివిధ పోటీల నిర్వహణ, తదితర అంశాలపై ఆయన సూచనలు చేశారు.రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ఉన్నారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన గోదాం వద్ద భద్రతను పటిష్టం చేయాలి .

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈ వి ఎం) భద్రపరిచిన గోదాం వద్ద భద్రతను పటిష్టం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు.గురువారం ఆయన కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన గోదామును తనిఖీ చేశారు . గోదాం వద్ద అప్రమత్తంగా కాపలా ఉండాలని, కలెక్టర్ కార్యాలయం ప్రధాన గేటు నుండి గోదాం వరకు గార్డు ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్ కార్యాలయంలో కి రాత్రి సమయంలో ఎవరు ప్రవేశించకుండా ప్రధాన ద్వారాన్ని,గేటును మూషించాలని,అలాగే గోడౌన్ గేటును తాళం వేసి ఉంచాలని చెప్పారు. గోడౌన్ లోని సిసి టీవీని కలెక్టర్ తనిఖీ చేసి సి సి కెమరాలన్ని నిరంతరం పనిచేసే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని గార్డును ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు రిజిస్టర్ ను తనిఖీ చేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణమూర్తి, తదితరులు ఉన్నారు .

భూంపల్లి గ్రామ శివారులో పేకాట స్థావరం పై పోలీసుల దాడి

-- 8 మంది అరెస్ట్. పేకాటరాయులపై సదాశివనగర్ పోలీసులకు ఉక్కు పాదం



లోకల్ గైడ్ (5నవంబర్ కామారెడ్డి టౌన్) : కామారెడ్డి జిల్లా, సదాశివనగర్ మండల్ భూంపల్లి గ్రామ శివారులో అక్రమంగా జూదం ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు ప్రత్యేకంగా దాడి నిర్వహించారు.ఈ దాడిలో 8 మంది వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో స్వాధీనం చేసుకున్న ఆస్తులు:1. నగదు -- రూ.13,390/- 2. సెల్‌ఫోన్లు -- 8 3. ద్విచక్ర వాహనాలు --6 అక్రమ జూదం, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.ప్రజలు ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, జూదానికి బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని కుటుంబాలను రోడ్డున పడనియొద్దని. జూదం జీవితాన్ని చిన్నాభిన్నం చేసే వ్యవస్థ యువత బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దుఅని సదాశివనగర్ ఎస్సై పుష్పరాజ్ సూచించారు. తమ పరిసరాల్లో ఇటువంటి కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సదాశివనగర్ ఎస్సై పుష్పరాజ్ తెలిపారు

ఆమనగల్లు పీఏసీఎస్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

చైర్మన్‌గా గూడూరు శ్రీనివాస్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

12 మంది డైరెక్టర్లతో నూతన కార్యవర్గం కొలువుదీరింది

రైతులకు మెరుగైన సేవలు అందిస్తాము



లోకల్ గైడ్ ఆమనగల్లు, నవంబర్ 5: స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సిఫారసు మేరకు ప్రభుత్వం చైర్మన్‌తో పాట12 మంది డైరెక్టర్లతో నూతన కార్యవర్గం కొలువుదీరింది ఆమనగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. సంఘం నూతన చైర్మన్‌గా కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సిఫారసు మేరకు ప్రభుత్వం చైర్మన్‌తో పాటు 12 మంది డైరెక్టర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నూతన చైర్మన్‌తో పాటు పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. చైర్మన్‌గా గూడూరు శ్రీనివాస్ రెడ్డితో పాటు డైరెక్టర్లుగా కాలే మల్లయ్య, పాత్లావత్ ఆనంద్ కుమార్, గౌని యాదమ్మ, వగ్గ వెంకటమ్మ, నిట్టా నారాయణ, తాళ్లోజు పెంటమ్మ, కర్నాటి భాగవాన్ రెడ్డి, నక్కపోతుల నరసింహ, ధ్యాసాని బాల్ రెడ్డి, నేనావత్ సీతారాం, నేనావత్ రాజు, కేతావత్ కిషన్ నియమితులయ్యారు. రైతుల సంక్షేమమే లక్ష్యం ఈ సందర్భంగా నూతన పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ ప్రస్తుత కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులకు అండగా నిలుస్తామని తెలిపారు. రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు వ్యవసాయ అవసరాలకు సకాలంలో సహకారం అందిస్తామని పేర్కొన్నారు. సహకార సంఘం ద్వారా రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు సమష్టిగా కృషి చేస్తామని స్పష్టం చేశారు. నూతన పాలకవర్గం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలని స్థానిక నాయకులు, రైతులు ఆకాంక్షించారు.

ముందస్తు గర్భిణీని ల కు వైద్య సేవలు అందించాలి..





లోకల్ గైడ్ (5నవంబర్ కామారెడ్డి టౌన్) : మాతృ మరణాల నివారణకు హైరిస్క్ గర్భిణులను ముందస్తుగా గుర్తించి, తగిన వైద్య సేవలు అందించాలి ప్రతి గర్భిణీని 12 వారాల్లోపు నమోదు చేయాలి -- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సుధీర జిల్లాలో మాతృ మరణాలను పూర్తిస్థాయిలో నివారించేందుకు హైరిస్క్ గర్భిణులను ముందుగానే గుర్తించి, వారికి అవసరమైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ (ఎంసీహెచ్) డాక్టర్ సుధీర సూచించారు. గురువారం కామారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో హైరిస్క్ గర్భిణుల గుర్తింపు, నమోదు, సురక్షిత ప్రసవాలపై అవగాహన కల్పిస్తూ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటి ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, పర్యవేక్షక సిబ్బంది, ఎంపీహెచ్ఏ (మహిళా) సిబ్బందికి ఈ శిక్షణ అందించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సుధీర ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధీర మాట్లాడుతూ వైద్యాధికారుల నుంచి పర్యవేక్షక సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తల వరకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలో మాతృ మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గర్భిణీ గర్భధారణ జరిగిన 12 వారాల్లోపు 100 శాతం నమోదు చేయాలని, ప్రతి గర్భిణీకి ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు అందించడంతో పాటు కనీసం తొమ్మిది వైద్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. రక్తహీనత, గతంలో పలుమార్లు గర్భం దాల్చడం, గుండె సంబంధిత వ్యాధులు, అధిక రక్తపోటు, సికిల్ సెల్ రక్తహీనత తదితర సమస్యలు ఉన్న గర్భిణులను హైరిస్క్ గర్భిణులుగా గుర్తించి, వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రసవానికి ముందుగానే తగిన ప్రణాళిక రూపొందించి, అవసరమైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటి మాట్లాడుతూ జిల్లాలో ఒక్క మాతృ మరణం కూడా సంభవించకుండా వైద్యాధికారులు, పర్యవేక్షక సిబ్బంది, ఎంపీహెచ్ఏ (మహిళా) సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. హైరిస్క్ గర్భిణులను నిరంతరం పర్యవేక్షిస్తూ, సురక్షిత ప్రసవాలు జరిగేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మాతృ మరణాలు లేని జిల్లాగా కామారెడ్డిని తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో శిశు వైద్య నిపుణులు డాక్టర్ శిరీష, స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ సురేఖ, ఆర్మన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు డాక్టర్ సంతోషి, డాక్టర్ శర్వాణి పాల్గొని పలు వైద్యపరమైన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, పర్యవేక్షక సిబ్బంది, ఎంపీహెచ్ఏ (మహిళా) సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సారపాక తాళ్లగొమ్ములో నవంబర్ 21న టీజేఎంయూ ద్వితీయ మహాసభ

రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు ముఖ్య అతిథులుగా హాజరు

ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ప్రతినిధులు అధిక సంఖ్యలో

తరలిరావాలి : టీజేఎంయూ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు సామల ప్రవీణ్



పినపాక / భద్రాచలం : లోకల్ గైడ్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం కలం పట్టి పోరాడే జర్నలిస్టులు నేడు తమ హక్కులు, వృత్తి భద్రత, సంక్షేమం కోసం పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ (టీజేఎంయూ) భద్రాద్రి జిల్లా అధ్యక్షులు సామల ప్రవీణ్ ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా నవంబర్ 21న ఉదయం 10 గంటలకు బూర్గంపాడు మండలం సారపాక, తాళ్లగొమ్ముర ఫంక్షన్ హాల్‌లో పినపాక, భద్రాచలం నియోజకవర్గాల టీజేఎంయూ ద్వితీయ మహాసభను ఘనంగా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ మహాసభకు టీజేఎంయూ వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు ఇనపనూరి ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. సురేష్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు ఐ. ప్రభాకర్ ఆదేశాల మేరకు సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సమాజ రక్షణ కోసం అహర్నిశలు శ్రమించే జర్నలిస్టులకు నేడు వృత్తిపరమైన భద్రత, ఆరోగ్య రక్షణ, సంక్షేమ అవకాశాలు కరువయ్యాయని ప్రవీణ్ అన్నారు. సొంత ఇళ్లు లేక ఎంతోమంది పాత్రికేయులు అద్దె గృహాల్లోనే జీవితాలు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వార్తా సేకరణలో ప్రాణాలకు తెగించి పనిచేసే విలేకరులపై బెదిరింపులు, అక్రమ కేసులు ఎదురవడం ఆందోళనకరమన్నారు. జర్నలిస్టులకు చట్టపరమైన రక్షణ, సంక్షేమ పథకాలు, వృత్తి భద్రత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజకీయ, వ్యక్తిగత భేదాలను పక్కనపెట్టి వర్కింగ్ జర్నలిస్టులంతా తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు రావాలని సామల ప్రవీణ్ పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వాలు, పాలకుల దృష్టికి తీసుకెళ్లేందుకు ఐక్య పోరాటమే మార్గమని పేర్కొన్నారు. నవంబర్ 21న నిర్వహించే ద్వితీయ మహాసభ జర్నలిస్టుల హక్కుల సాధనకు వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. పినపాక, భద్రాచలం నియోజకవర్గాల పరిధిలోని అన్ని మండలాలకు చెందిన జర్నలిస్టులు ఈ మహాసభకు ఆహ్వానితులేనని తెలిపారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజేఎంయూ జిల్లా కమిటీ ముఖ్య నాయకులు సందీప్, అశ్వారావుపేట నియోజకవర్గ అధ్యక్షులు నూనె హనుమంతరావు, పినపాక నియోజకవర్గ అధ్యక్షులు కే. రవి, ఆర్గనైజింగ్ నాయకులు కేశవరాజు, భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు జీ. రామలక్ష్మణ్, భద్రాచలం మండల అధ్యక్షులు శ్రీమన్నారాయణ, ఎం. రాజేష్, టీ.ఎస్.ఎస్. సుబ్రహ్మణ్యం, టీ. రమణ, మాజీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు రామలింగేశ్వరరావు, కే. దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల రుణాల రీషెడ్యూలింగ్ ప్రక్రియను బ్యాంకులు వెంటనే చేపట్టాలి...

అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

ఎల్‌నినో ప్రభావం మరికొంత కాలం కొనసాగనున్న నేపథ్యంలో రెండో పంట సాగుకు అవకాశం లేదు

తీవ్ర కరువు ప్రభావిత 10 మండలాల్లో 60 నెలల రుణ చెల్లింపు పొడిగింపు, 12 నెలల మారటోరియం

మోస్తరు కరువు ప్రభావిత 7 మండలాల్లో 36 నెలల రుణ చెల్లింపు పొడిగింపు, 12 నెలల మారటోరియం

కరువు నేపథ్యంలో బ్యాంకర్లు, సంబంధిత అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్






ఖమ్మం, నవంబర్- 5: లోకల్ గైడ్: కరువు పరిస్థితుల నేపథ్యంలో అర్హులైన రైతుల రుణాలను రీషెడ్యూలింగ్ చేసేందుకు బ్యాంకులు తక్షణ చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో బ్యాంకర్లు, సంబంధిత శాఖల అధికారులతో కరువు పరిస్థితులు, రైతుల రుణాల పునర్వ్యవస్థీకరణపై అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం మరికొంత కాలం కొనసాగే అవకాశం ఉన్నందున జలాశయాలు, చెరువుల్లో అందుబాటులో ఉన్న నీటిని త్రాగునీటి అవసరాల కోసం మాత్రమే వినియోగించాలని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో రెండో పంట సాగుకు ఏమాత్రం అవకాశం లేదని స్పష్టం చేశారు. బోరు బావుల ద్వారా నీటిని వినియోగించి రెండో పంట సాగు చేసినప్పటికీ పంటలు పూర్తి స్థాయిలో ఎదిగి దిగుబడులు వచ్చే పరిస్థితులు ఉండకపోవచ్చని తెలిపారు. కరువు పరిస్థితులను నిర్ధారించేందుకు నిర్దేశించిన ప్రమాణాల ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా 365 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించగా, ఖమ్మం జిల్లాలోని 17 మండలాలు ఈ జాబితాలో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో 7 మండలాలు మోస్తరు కరువు ప్రభావిత ప్రాంతాలుగా, 10 మండలాలు తీవ్ర కరువు ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించినట్లు వివరించారు. కరువు ప్రభావిత ప్రాంతాల్లో రైతులకు ఆర్థికంగా ఉపశమనం కల్పించేందుకు వ్యవసాయ స్వల్పకాలిక రుణాలు, పంట రుణాలు, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలకు సంబంధించిన టర్మ్ రుణాలు, వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, పౌల్ట్రీ, వ్యవసాయంపై ఆధారపడిన ఇతర కార్యకలాపాలకు సంబంధించిన అర్హమైన రుణాల చెల్లింపును పునర్వ్యవస్థీ కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తీవ్ర కరువు ప్రభావిత 10 మండలాల్లో అర్హులైన రైతుల రుణాల చెల్లింపు వ్యవధిని 60 నెలల వరకు పొడిగించడంతో పాటు 12 నెలల మారటోరియం కల్పించాలని తెలిపారు. మోస్తరు కరువు ప్రభావిత 7 మండలాల్లో అర్హులైన రైతుల రుణాల చెల్లింపు వ్యవధిని 36 నెలల వరకు పొడిగించి, 12 నెలల మారటోరియం కల్పించేలా చర్యలు తీసుకోవాలని బ్యాంకర్లకు సూచించారు. రుణాల రీషెడ్యూలింగ్ అనేది రుణమాఫీ కాదని, రైతులు తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించేందుకు అదనపు సమయం కల్పించే ప్రక్రియ మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ విషయంపై రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించాలని తెలిపారు. రుణాల వ్యవసాయేతర పునర్వ్యవస్థీకరణ అనంతరం అవసరం, సాధ్యాసాధ్యాలు పరిశీలించి అర్హత కలిగిన రైతులకు అదనపు రుణాలు మంజూరు చేసే అంశాన్ని కూడా పరిశీలించాలని సూచించారు. రుణ గ్రహీతలు స్వయంగా బ్యాంకులను సంప్రదించే వరకు వేచి చూడకుండా బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రతి బ్యాంకు పరిధిలోని అర్హులైన రైతులను గుర్తించి, వారితో సంప్రదింపులు జరిపి రుణాల రీషెడ్యూలింగ్ ప్రక్రియను ప్రారంభించాలని తెలిపారు. ఏ ఒక్క అర్హుడైన రైతు కూడా ఈ ప్రయోజనం పొందకుండా మిగిలిపోకూడదని స్పష్టం చేశారు.రైతుల వివరాలు, రుణాల అర్హత, రీషెడ్యూలింగ్‌కు సంబంధించిన సమాచారాన్ని నిర్దేశిత నమూనాలో సేకరించి ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కరువు పరిస్థితుల్లో రైతులకు అవసరమైన ఆర్థిక వెసులుబాటు కల్పించేందుకు బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఎల్డిఎం రవిప్రసాద్, డిసిఓ గంగాధర్, వ్యవసాయ, బ్యాంక్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మేకలతండా నిందితుడికి ఐదేళ్ల నాటి కేసులో శిక్ష ఖరారు!

మహిళపై లైంగిక వేధింపులు, బెదిరింపుల కేసులో భూక్యా లచ్చిరాంకు మూడేళ్ల కఠిన కారాగారం.. రూ.10 వేల జరిమానా విధించిన ఖమ్మం కోర్టు



కారేపల్లి, నవంబర్ 5 (లోకల్ గైడ్ న్యూస్): మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడుతూ, బెదిరింపులకు గురిచేస్తే చట్టం నుంచి తప్పించుకోలేరని మరోసారి నిరూపితమైంది. మహిళపై లైంగిక వేధింపులు, బెదిరింపులకు పాల్పడిన కేసులో మేకలతండాకు చెందిన నిందితుడికి ఖమ్మం న్యాయస్థానం మూడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. వివరాల్లోకి వెళితే.. కారేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మేకలతండాకు చెందిన భూక్యా లచ్చిరాం (42)పై 2019లో మహిళపై లైంగిక వేధింపులకు పాల్పడటంతో పాటు బెదిరింపులకు గురిచేసినట్లు క్రైమ్ నంబర్ 48/2019 కింద ఐపీసీ సెక్షన్లు 354, 506 ప్రకారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో పోలీసులు సమగ్ర దర్యాప్తు చేపట్టి, న్యాయస్థానంలో అవసరమైన ఆధారాలు, సాక్ష్యాలను సమర్పించారు. కేసు విచారణలో నిందితుడిపై నేరారోపణలు రుజువు కావడంతో ఖమ్మం మూడవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి ఏ. ప్రవీణ్ కుమార్ నిందితుడు భూక్యా లచ్చిరాంకు మూడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధిస్తూ తీర్పు ప్రకటించారు. ఈ కేసులో మొదటి దర్యాప్తు అధికారిగా ఏఎస్ఐ బి. కృష్ణ ప్రసాద్, ప్రధాన దర్యాప్తు అధికారిగా పి. వెంకన్న సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించారు. కోర్టులో విచారణ సందర్భంగా పోలీసు అధికారులు సమన్వయంతో వ్యవహరించి నేర నిరూపణకు సహకరించారు. కేసు విచారణలో కీలకంగా సహకరించిన కోర్టు డ్యూటీ ఆఫీసర్ సీహెచ్. నాగేశ్వరరావు, ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ గాయత్రి, బ్రీఫింగ్ ఆఫీసర్ ఎస్ఐ పి. గోపి, లైజన్ అధికారి ఎస్ఐ కె. శ్రీకాంత్‌లను అడిషనల్ డీసీపీ రామానుజం అభినందించారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.local-guidenews.com,contact:8977761499\\\